27060

ముఖచిత్రం

9.4. 82 నాటి ఆంధ్రసచిత్ర వార పత్రికలో వెలువడిన ముఖ చిత్రం నటి "పూర్ణిమ" పున్నమినాటి చంద్రుని వలె ప్రకాశించుచూ అందముగాను, ఆకర్షణీయముగానూ ఉన్నది.

డి. పద్మ, విజయ, శేషు, శ్రీను
(జమీగొల్వేపల్లి)

*　*　*

దుందుభినామ సంవత్సరంలో మొట్ట మొదటి నూతన నటి "పూర్ణిమ" ముఖ చిత్రముతో వెలువడిన 9.4. 82 పత్రిక ముద్దులొలుకు మోముతో కనురెప్ప వాల్చకుండా చూడాలనిపించేటంత అందంగా ఉంది.

పుటుకూరి సరోజినీ కేశవరావు (కొత్తగూడెం)

*　*　*

ఈ వారం 'ఆంధ్ర సచిత్ర వార పత్రిక' ముఖ చిత్రం పూర్ణిమ పేరుకు తగ్గట్టుగా ఉండి వివిధ శీర్షికలనే తారలకు చంద్రునిలా ఎంతో వెలుగును ప్రకాశింప జేసింది.

కుమార్ గంటా ఉమాశంకర్ రెడ్డి,న్యాయపతి రమేష్‌బాబు, సరోజ,సబిత, శ్రీలేఖ (బరంపురం)

*　*　*

పూబోణి పూర్ణిమ ముఖ చిత్రంతో వెలువడిన ఆంధ్రపత్రిక అత్యంత మనోహరంగా వుంది.ఎంతకాలంనుంచో ఎదురుచూస్తున్న అందాల నటి పూర్ణిమ అందమైన ముఖచిత్రాన్ని అద్భుతంగా ప్రచురించిన ఆంధ్రపత్రికకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు!!

శ్యాంమోహన్,సురేష్‌బాబు, నార్మన్ (అమ్లాపురం)

*　*　*

'పూర్ణిమ' ముఖ చిత్రముతో వెలువడిన 9.4.82 ఆంధ్ర సచిత్రవారపత్రిక మాటలతో చెప్పలేనంత ఆకర్షణీయంగా ఉంది.

పి. వి. గోపాల్ రెడ్డి (చిత్తూరు)

సీరియల్స్

పూపిరాడక (సస్పెన్సుతో) ఉక్కిరి బిక్కిరి అవుతున్నాము. పూహలు తలక్రిందులై చిన్న



బోతున్నాము. అనుకోని సంఘటనలతో అదరిపోతున్నాము. "తార"లాంటి సీరియల్ హమేషా కావాలని అర్థిస్తున్నాము.

కుమారి కె. లక్ష్మి పార్వతి (వెస్ట్‌విప్పరు)

*　*　*

హజారాగారి "తార" సీరియల్ వెరైటీగా వుంది. అత్యంత ఆసక్తికరంగా, ఉత్సాహకరంగా సాగుతోంది. రచయిత్రిగారికి నా అభినందనలు.

పి. పాండురంగారెడ్డి (చిత్తూరు)

*　*

చూడగానే హాయి అనిపించే ఆంధ్రపత్రిక ముఖ చిత్రం పూర్ణిమ ముఖారవిందంతో బాగు బాగు అన్పించేలావుంది.వాసిరెడ్డి సీతాదేవి సీరియల్ మనసు కథ పాఠకులను వదలను వదలను అని అంటున్నది. మాంచి మాంచి సీరియల్స్ మాకందిస్తున్నందుకు ధన్యవాదాలు.

కందిగట్ల ప్రభాకర్ (జనగాం)

*　*　*

నటి పూర్ణిమ ముఖ చిత్రంతో వెలువడిన పత్రిక ఆకర్షణీయంగా ఉంది. వాసిరెడ్డి సీతాదేవి గారి సీరియల్ "మనసుకథ" చాలా బాగావుంది. చదివే కొద్ది ఆసక్తి కలుగుతోంది.

రాచూరి రామకృష్ణారావు (పాలమూరు)

*　*　*

9. 4. 82 నాటి పత్రికపై 'పూర్ణిమ' ముఖ చిత్రం ఎంతో ఆకర్షణీయగా వుంది. కుమారి వాసిరెడ్డి సీతాదేవి గారి 'మనసుకథ' సీరియల్ చాలా బాగుంది.

రాయవరపు సత్తిరాజు, చెక్కా సింహాచలం
(బెండపూడి)

తేది.9. 4. 82 ఆంధ్రసచిత్ర పత్రిక 'పూర్ణిమ' ముఖచిత్రం ఆకర్షణీయంగ అందంగా వుంది.

"మనసుకథ, "తార" సీరియల్స్ వ ఇంటిల్లి పాదిని ఆనందంతో చదివిస్తున్నాం, మధుర ఘట్టాలతో,ఉన్నత శైలితో ఎంతో బా న్నాయి.

పి. ఉమామోహన్, పి. పద్మావతి (కాకిబు

*　*　*

9. 4. 82 నాటి ఆంధ్ర సచిత్ర వా పత్రిక ముఖ చిత్రపు నటి పూర్ణిమ ముగ్ధస్ని సుందరంగా ముద్దమందారంలా ఆకర్షణ భరితవై వుంది. సీరియల్స్ తార ఎక్స్‌లెంట్‌గా ఆసక్తి వుంది. 'మనసు కథ' సీరియల్ అత్యంతసస్పెన్స్‌గ రసవత్తరంగా వుంది. "పూహలఉయ్యాల"రంగ బొమ్మల కథ వెరీ వెరీ డీసెంట్‌ఫుల్.

వై. హేమసుందర్‌రావు,హేమబిందు, ప్రి
(డోర్నకల్

కథలు

9. 4. 82 నాటి పత్రిక పూర్ణిమ ముఖ చిత్రంతో ఎంతో అందంగా ఉంది. ఆ వారం కథల్లో 'ఒకేజాతి పక్షులు' నాకు చాలా నచ్చింది, కథలో క్రొత్తదనం తొంగి చూసింది.

కడియాల చంద్రప్రసాదు (మహబూబ్‌నగర్)

*　*　*

నటి పూర్ణిమ ముఖ చిత్రంతో వె వడిన మీ(మా) ఆంధ్రసచిత్ర వార పత్రికల 'స్వార్ధమా కళ్ళు తెరిచి చూడు" కథ చదివినాం ఈ కథ వ్రాసిన తీరు చాలా బాగుంది. నేటి వాస విక జీవితాలకు ఒక చక్కనికనువిప్పు. రచయిత్రి శ్రీమతి మీనా జనార్ధన్‌గారు అందరి హృ యాలను ఆకట్టుకొన్నారు. వారికి మా అ వందనలు.

సి. హెచ్. పద్మావతి,లక్ష్మి, (ఇల్లెందు కాలరీ

*　*　*

9.4.82 పత్రిక ముఖ చిత్రం బాగుంది "ఒకేజాతి పక్షులు" కథమమ్మల్ని ఆకట్టుకుంది కథలో రియాలిటీ ఉంది. రచయిత్రికి మాధన్యవాదాలు".

మల్లెల ప్రభాకరరావు, దుర్గ (సిమెంట్‌నగర్

*　*　*

9.4.82 పత్రిక ముఖ చిత్రం బాగుం "స్వార్ధమా కళ్ళుతెరచి చూడు" "చీకటిలో దీపం"రెండు కథలు మాకెంతో నచ్చాయి.

జయప్రద, నాగమణి, శేషశయన (ఇందిరేశ్వ

ఊమెన్ కార్టూన్

9.4.82 సంచికపై అందమైన పూర్ణి ముఖ చిత్రం వేసినందుకు చాలా సంతోషవ పూమెన్ గారి లోకం పోకడ చదివి అర్థం చేసు గల్గితే, వేరేపత్రికలు రాజకీయాల గురించి వ్రాల్సిన అవసరంలేదు.నిజంగా చాలా అర్థవంతం ఉంటున్నాయి.

జి. రవీందర్ రెడ్డి (వడ్నూర్ బేగంపేట)

పై వారమే ప్రారంభం!

ఏడడుగులు


రచన:
'విశాఖ'

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]
శుక్రవారం : 7–5–'82
దుందుభినామ సం. వైశాఖ శు. పూర్ణిమ
సంపుటము 75 : సంచిక 35
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 67–60
ఆరు మాసాల చందా రు. 33–80
విడిప్రతి వెల రు. 1–25 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


విషయానుక్రమణిక

ముఖచిత్రం:
శ్రీమతి పూర్ణిమా జయరావ్
(ఫోటో: వి. సత్యమూర్తి)



గుర్తింపు

గుడిసేవ సుందరరామయ్య



"మమ్మీ!" అన్న పిలుపు వినగానే వ్రాస్తున్న కథను ఆపి తలెత్తి చూసేను.

ఎదురుగా బాబ్జీగాడు కన్పించాడు.

తల వంచుకొని వేల చూపులు చూస్తూ, చేతులు వెనక్కి కట్టుకొని నిలబడ్డాడు. వాడలా నిలబడ్డాడంటే ఏదో అడగటానికి వచ్చాడన్న విషయం నాకు తెల్సు!

"ఏం కావాలిరా?" అని అడిగాను పెన్‌కు క్యాప్ పెడుతూ.

"మరి...మరి...మమ్మీ! స్కూటర్ కావాలి!"

"ఎవరికి? నీకే?" అని అడిగాను నవ్వుతూ.

"కాదు మమ్మీ డాడీకి!"

"నువ్వు జాగ్రత్తగా చదువుకొని పెద్ద డాక్టర్ అయితే నేను స్కూటర్ తప్పకుండా కొనిపెడ్తారా?"

"అదేంకాదు! ఇప్పుడే కావాలి!" అన్నాడు మూంగమూతి పెట్టి. ఆ పోజులో వాడెంతో ముద్దొస్తాడు: దగ్గరకు తీసుకొని ఒడిలో కూర్చోబెట్టుకొన్నాను.

"ఏం మమ్మీ? స్కూటర్ కొందామా?" నా కళ్లల్లోకి చూస్తూ అభ్యర్థించాడు.

"స్కూటర్ కొనాలంటే వెంటనే జరిగే పని కాదురా! డబ్బు కావాలి ముందు!"

"అందుకు స్పెషల్‌గా నువ్వో అరడజను నవలలు రాసెయ్ మమ్మీ?"

"నీ తెలివి తేటలకు సంతోషించాను కాని డబ్బులుంటే సరిపోదురా మంచి స్కూటర్ కొనాలంటే కొన్ని సంవత్సరాలు ఆగాలి!"

"మరి మన ఎదురింటి బ్యాంకు ఆఫీసర్ గారు మొన్నేగా స్కూటర్ కొన్నారు!"

వాడు చెప్పింది నిజమే! ఆయన బ్లాక్‌లో కొన్నారు. ఆ విషయం వీడికి చెబితే మనం కూడా అలాగే కొందాం అంటాడు.

"అవునా! వారు ఎన్నో సంవత్సరాల క్రితం అర్జీ పెట్టారు, ఇప్పుడు వచ్చింది!"

"అయితే స్కూటర్ కొనవా?" అంటూ ఒళ్లోంచి దిగి గబ గబ మెట్ల దగ్గరకు పరిగెత్తాడు.

వాడు వెళ్లిన దిక్కే చూస్తూ ఉండిపోయాను.

కాలం నడుస్తున్న కొద్దీ, మనిషి కోరికలకు బానిస అవుతున్నాడనిపిస్తుంది. ఒక కోరిక తీరితే మరో కోరిక పుట్టుకొస్తుంది. ఆ కోరిక కూడా తీరితే ఇంకో కోరిక! దీనికి అంతం ఎక్కడ? జీవితాంతం మనిషి ఏదో ఓ కోరిక తీర్చుకోటం కోసం తపించాల్సిందేనా? కోరికలు కల్గకుండా మనసును అదుపులో పెట్టుకోటం మనిషికి సాధ్యం కాదా?

నా ఆలోచనలకు నేనే నవ్వుకొన్నాను. మనిషికి కల్గే కోరికలు గమ్మత్తుగా వుంటాయి. స్వతహాగా కల్గే కోరికలు కొన్ని వుంటే, ఇంకొకరి పరిస్థితిని చూశాక కల్గే కోరికలు మరికొన్ని! ఈ కోరికలు వయసును బట్టి మారుతూ వుంటాయి.

మా బాబ్జీగాడు సంవత్సరం క్రితం ఇలానే నా దగ్గరకు వచ్చి 'మమ్మీ! మనం ఎక్వేరియమ్ అర్జంటుగా కొనాలి!' అన్నాడు

'ఎందుకురా?' అని అడిగాను

'మన పక్కింటి వాసుగాడింట్లో వుందిగా! వాడెప్పుడూ రంగు రంగుల చేపల గురించి గర్వంగా చెబుతాడు. వాళ్ల ఏక్వేరియమ్‌లో వున్నన్ని చేపలు ఎక్కడా లేవంట! వాడలా మాట్లాడుతూ నా ముందు కాలరెత్తుకొని నిలబడితే నేను తల దించుకోవాల్సి వస్తోంది!'

అంతే! వెంటనే ఆ రోజు సాయంత్రం మా యింట్లో ఏక్వేరియమ్ చోటు చేసుకుంది.

ఆరునెలల క్రితం చిన్నమ్మ వచ్చి 'మమ్మీ నాకు వెంటనే సింగర్ మిషన్ కావాలి! మా స్కూల్లో చదువుతున్న ఆడపిల్లలందరి యిళ్లల్లో వున్నాయి. మనింట్లో లేదని చెప్పుకోవాలంటే సిగ్గుగా వుంది!' అంది.

శ్రీవారికి వచ్చిన బోనస్ డబ్బు పెట్టి చిన్నమ్మకు మిషన్ కొన్నాను. 'మన వీధిలో యింటి యింటికీ ఓ టేప్ రికార్డర్ వుందోయ్! మనింట్లో లేకపోవటం కొంచెం వెలితిగా వుంది ఓ నవల రాయకూడదూ స్పెషల్‌గా!' అన్నారాయన ఓ వెన్నెల రాత్రి డాబా మీద ఏకాంతంగా వున్నప్పుడు.

ఓ వారపత్రిక నిర్వహించిన నవలల పోటీలో నేను పాల్గొనటం, అందులో ప్రయిజ్ రావటం, శ్రీవారి కోరిక తీర్చటం గమ్మత్తుగా జరిగిపోయింది.

నిజం చెప్పాలంటే మా యింట్లో అడపా తడపా ప్రతి ఒక్కరు మనసులోని కోరికలు తీర్చుకొంటూనే వున్నారు. గమ్మత్తేమిటంటే వాళ్ళ కోరికలకు కామాలే కాని ఫుల్‌స్టాప్‌లు వుండటం లేదు. ఈ రోజు బాబ్జిగాడు స్కూటర్ కొందామన్నాడు. నిన్న చిన్నమ్మ రాళ్ల నెక్లెస్ కావాలంది. మొన్న శ్రీవారు టి. వి. కూడా కొంటే బాగుంటుందోయ్! అన్నారు.

మా ఇంట్లో ఏ కోరికా లేనిదాన్ని నే నొక్కదాన్నే!

"మమ్మీ! రాజేష్ అంకుల్ వచ్చాడు!" అంటూ చిన్నమ్మ పరిగెత్తుకు వచ్చింది.

నలుపు చేసిన తెల్లకాగితా లన్నింటినీ సరిచేసి, ఫైలులో బంధించి పేపర్ వెయిట్ పెట్టి లేచి నిలబడ్డాను.

"కిందికి తీసుకురానా?" అని అడిగింది చిన్నమ్మ.

"అక్కర్లేదులే! అలా వుండనివ్వు!" అనేసి మేడ దిగాను.

రాజేష్ మా యింటికి రావటం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. మా శ్రీవారు గబగబా గేటు తెరుచుకొని బయటకు వెళ్తున్నారు రాజేష్‌ను రిసీవ్ చేసుకోటానికి. నేను కూడా ఆయన వెనకే నడిచాను. రోడ్డుమీద బిస్కట్ కలర్లో వున్న కారు కన్పించింది. అప్పుడే షోకేసులోంచి బయటకు తీసినట్లుంది. రాజేష్ కార్లోంచి దిగి ఠీవిగా డోర్ పుచ్చుకొని నిలబడివున్నాడు. బ్లాక్ ప్యాంట్‌మీద ఎర్రటి గళ్ల షర్టు టక్ చేశాడు చేతిలో సిగరెట్ వెల్గుతూంది. ఆకాశంలోకి పొగను వదుల్తూ కళ్ళతోనే "హాయ్ ఆనంద్!" అని శ్రీవారిని పలకరించాడు. శ్రీవారు అతని దగ్గరకు వెళ్ళి నిలబడ్డారు.

"అక్కడే నిలబడిపోయారే ఇదరూ! లోపలికి రండి!" అన్నాను నేను.

వాళ్ళిద్దరూ లోపలికివచ్చి సోఫాలో కూర్చున్నారు. నేను లోపలికి వెళ్ళి ఫ్రిజ్ లోంచి కూల్‌డ్రింక్స్ తెచ్చి టీపాయ్ మీద పెట్టాను.

"కారు బాగుందా?" అని అడిగాడు రాజేష్ డ్రింకు తాగుతూ నా ముఖంలోకి చూస్తూ.

"వేలకువేలు ఖర్చుపెట్టి కొన్నప్పుడు ఎందుకు బాగుండదు!" అన్నాను నేను కారు వైపుకు చూస్తూ.

"ఆఫ్టరాల్ సెవన్టీ!"

ఎంత తేలికగా అనేశాడు?

నిజమే! అతనిలాంటి భాగ్యవంతులకు వేలు పైసల్లా కన్పిస్తాయి.

"కలర్ చాలా బాగుందండీ!" అంటున్నారు శ్రీవారు.

"థాంక్స్!" అన్నాడు రాజేష్ గర్వంగా నావైపు చూస్తూ.

"చెల్లెల్ని కూడా తీసుకు రావల్సింది" అన్నాను.

"సునీ ఎప్పుడూ బిజీగానే వుంటుంది. నువ్వేదో రచయిత్రివి కాబట్టి ఇంటిపట్టునే ఉండి కథలు రాసుకొంటూ కూర్చుంటావ్! ఆవిడగారేమో లేడీస్ క్లబ్ సెక్రటరీ కదా! అపాయింట్‌మెంట్ దొరకటమే కష్టం!"

"అవునవును!" అంటూ తలాడిస్తున్నారు శ్రీవారు. నాకైతే ఒళ్ళు మండిపోయింది.

ఎదుటివ్యక్తిని కించపరుస్తూ మాట్లాడే వాళ్ళంటే నా కసహ్యం! ఎవరి గొప్పవారిది! ఒక్కొక్కరికి ఒక్కో రంగంలో ప్రావీణ్యం వుంటుంది! ఆ సరస్వతీదేవి కటాక్షం వలన నేను ఈనాడు రచయిత్రి కాగల్గాను. అలానే లక్ష్మీదేవి కటాక్షం వలన సునీత సెక్రటరీ కాగలిగింది.

సాహిత్య రంగంలో నేను సంపాదించుకొన్న పేరు సునీత సంపాదించుకోగలదా?

అలానే ఆర్థిక పరంగా వాళ్ళ స్థాయికి నేను ఎదగకల్గుతానా? లేదు! అక్కర్లేదు! నాకా డబ్బు అక్కర్లేదు!

ఉన్నదాంతో సరిపెట్టుకొని నా కుటుంబమంతా హాయిగా జీవించకల్గితే చాలు!

నాకా విలాస జీవితం పట్ల ఆశలేమీలేవు. అలాంటి ఆశలే ఉన్నట్లయితే అతి సామాన్య కుటుంబంలో పుట్టి, ఆర్డనరీ ఉద్యోగం చేస్తున్న ఆనందరావ్‌నే ఎలా పెళ్ళాడి వుండేదాన్ని?

నాన్నగారి మాటలు నా చెవుల్లో ఇంకా మ్రోగుతున్నాయి. 'అమ్మా! నీ ఆశయాలు ఆదర్శాలు నాకే కాదు ఈ ప్రపంచంలో అందరికీ నచ్చుతాయమ్మా! ఆనందరావ్‌నే పెళ్ళి చేసుకోవాలని నీవు తీసుకొన్న నిర్ణయాన్ని మరోసారి ఆలోచించుకోమ్మా! నీవు చిన్నప్పట్నుంచీ కలవారి కుటుంబంలో పుట్టడంచేత ఎంతో గారాబంగా పెరిగావు. పెళ్ళయ్యాక ఆనందరావ్‌కు వచ్చే జీతంతో ఎడ్జస్ట్ కావాలంటే నీవు కొన్ని సుఖాలను, సౌకర్యాలను త్యాగం చేయాలమ్మా! రాజేష్ బావక్కూడా నీవంటే ఎంతో యిష్టం! నిన్ను ఎంతో అభిమానంతో చూసుకొంటాడు. ఆలోచించుకో!'

'డాడీ! మీరన్నట్టు, ఆనందరావ్ పేదవాడే! అతన్ని చేసుకొంటే నేను కొన్ని విషయాల్లో కాంప్రమైజ్ కావాలని కూడా తెల్సు! అందుకు నేను సిద్ధమే! లెక్కలేనంత డబ్బున్న రాజేష్ లాంటి మనుషుల కంటె అంతులేని అనురాగాన్ని కల్గివున్న ఆనందరావ్ లాంటి వాళ్ళంటే నా కిష్టం! డబ్బు తెచ్చిపెట్టే కృత్రిమ సుఖాలకన్న ఆప్యాయతను కురిపించే పేదరికమే నయం! అందుచేత ఆనందరావ్‌నే వివాహం చేసుకోటానికి నిర్ణయించుకొన్నాను!'

"ఏమిటోయ్! అలా బాపు బొమ్మలా

నిలబడిపోయావ్!" అంటూ శ్రీవారు ప్రశ్నించే వరకి వర్తమానంలోకి వచ్చాను.

"మావయ్య బ్రతికుంటే కారు చూసి ఎంత మురిసిపోయేవాడో?" అనేశాను వెంటనే ఆయన గురించే ఆలోచిస్తున్నానన్న భావన కల్గాలనే ఉద్దేశ్యంతో.

"దేనికైనా అదృష్టం వుండాలి అనూ! నే వెళ్లొస్తా! గుడ్‌నైట్ ఆనంద్!" అంటూ రాజేష్ వెళ్లిపోయాడు.

"మమ్మీ! కారు చాలా బాగుంది కదూ! మనక్కూడా అలాంటిది వుంటే బాగుంటుంది కదూ!" అన్నాడు బాబ్జీగాడు.

'ఏడిశావులే వెధవ! నీ మనసు నిండా కోరికలే!" అని మందలించాను.

"ఒరేయ్! మీ మమ్మీ ఆ అంకుల్‌ను చేసుకొని వుంటే ఇంతకంటే పెద్దకారు కొని వుండేది!" శ్రీవారు బాబ్జీగాడితో అంటున్నారు.

"స్టాప్!" అన్నాను కోపంగా.

"అదేమిటోయ్! అంత కోపం వచ్చింది? జోక్ చేశాను! అంతే!"

"జీవితాల మీద జోక్స్ వేస్తే ఫలితాలు దారుణంగా వుంటాయండీ! కొన్ని కొన్ని ఆలోచనలు మనసులోకి పొరపాటున కూడా చోటు చేసుకోకూడదు! ఏ మాత్రం బీజం వేసుకొన్నా అనుమానంగా మారి మహావృక్షాలై కాపురాలనే కూల్చదోస్తాయి!"

శ్రీవారు చప్పట్లు కొడుతూ "చాలా బాగుందోయ్! నీవు రాస్తున్న కొత్త నవలకి ఓపెనింగ్ డైలాగ్స్ యివేనా? సూపర్బ్!" అన్నారు.

"డోంట్ టేకిట్ యీజీ! సీరియస్‌గా అడుగుతున్నాను. నిజం చెప్పండి? నే నెప్పుడైనా కారు కోసుక్కోవాలనుకొన్నానా!"

"లేదు!"

"మరెందుకన్నారు, రాజేష్‌ను చేసుకొంటే కారుండేదని!"

"చెప్పానుగా జోక్ చేశానని!" నవ్వుతూ అన్నారు.

"ఇప్పుడంటే అన్నారు. ఇకముందెప్పుడూ అలాటి జోక్స్ వేయకండి. మిమ్మల్నిచేసుకొని బాధ పడుతున్నానేమో నన్న అనుమానం మీ మనసులో ఇకముందు కల్గటానికి వీలేదు! మానసికంగా నేనెంత సంతృప్తి పొందుతున్నానో మీకు తెలీదు! అనురాగాన్ని, ఆప్యాయతలని పంచి యిచ్చే భర్త, ముత్యా

గుర్తింపు

ల్లాంటి పిల్లలు, అందమైన ఇల్లు — నాకు ఇంకేం కావాలండి? నేనెంతో ఆనందంగా వున్నానన్న విషయం రాజేష్‌క్కూడా తెల్సు! ఈ సంతృప్తి తన భార్యకు లేదని కూడా అతనికి తెల్సు! అయినా తన ఐశ్వర్యాన్ని, గొప్పతనాన్ని బయట పెట్టుకొని మనల్ని బాధ పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాడు. మన పెళ్లయి యిన్నేళ్లయిందికదా? అతను మనింటికి ఎన్నిసార్లు వచ్చాడో చెప్పండి! ఈనాడు కారు కొన్నాడు. ఆ విషయం మనందరికీ తెలియజేసి మనం బాధ పడితే చూసి ఆనందించాలని వచ్చాడు. తన స్టేటస్‌ను బహిర్గతం చేసుకోవాలని తపన పడుతున్నాడు! గుర్తింపు కోసం పాకులాడుతున్నాడు! ఇలాంటి వాళ్ళంటే నాకు

> **వర్గ స్వభావం**
>
> రుషి చేతిలో
> పులిగా మారిన పిల్లి
> పులే అవుతుంది
> పిల్లిలా బతకదు
> నవ కుబేరుడూ అంతే.
>
> —ఎస్. మునిసుందరం

అసహ్యం! అతను సరిగ్గా ఏది ఆశించాడో అదే ఆలోచన మీలో కల్గింది. అందుకే నేను బాధపడుతున్నాను!" నా కళ్ల వెంట నీళ్లు వచ్చాయి.

ఆయన దగ్గరగా వచ్చి నా కన్నీళ్ళను తుడుస్తూ "ఏమిటోయ్! చిన్న పిల్లలా! అభ్యుదయ భావాలుగల రచయిత్రివి నీవు! ఇలా పిరికిదానిలా కంటతడి పెట్టుకొంటున్నావా? డిసీజ్ టూ బాడ్!" అన్నారు.

కొన్ని నిముషాలు మౌనంగా గడిచాక ఆయన మెల్లగా అన్నారు. "అనూ! రాజేష్ ఇలా రావటంలో నాకేమీ తప్పు కన్పించటం లేదోయ్! గుర్తింపు కోసమే అతను ఇక్కడకు వచ్చాడన్నావు కదూ! అది నిజమే! అయితే మనిషై పుట్టాక ప్రతి ఒక్కరికీ పది మందిలో గుర్తింపు పొందాలనే తహతహ కల్గుతుంది. అది సహజం! కొంత మంది తమ విద్యతో గుర్తింపు పొందితే, మరికొంత మంది తమ తెలివితేటలతో గుర్తింపు పొందుతారు. కొంతమంది పదవులతో, ఇంకొంతమంది డబ్బుతో గుర్తింపు పొందటానికి ప్రయత్నిస్తారు. ఉదాహరణకు నా విషయమే తీసుకో! ఫలానా నవలారచయిత్రి అన్నపూర్ణగారి భర్త అని నన్నెవరైనా పరిచయం చేస్తే ఏదో గుర్తింపు కల్గినట్లుగా నేనెంతో పొంగిపోతాను!"

"అయితే గుర్తింపబడాలనే తపన ప్రతి ఒక్కరికీ వుంటుందంటారా?"

"తప్పకుండా!"

"నా విషయంలో కూడా ఋజువు చేస్తారా?"

"నీ విషయంలోనా?" అంటూ రెండు క్షణాలు ఆలోచించి—

"డెఫినెట్లీ! అయితే ముందుగా కొన్ని ప్రశ్నలడుగుతాను చెప్పు?"

"అడగండి!"

"డబ్బు సంపాదించటమంటే నీ కిష్టం లేదు కదూ!"

"అవసరాలకు మించి సంపాదించటం నా కిష్టంలేదు!"

"గుడ్! అయితే ఈనాడు నీవు పేరు ప్రతిష్ఠలున్న రచయిత్రివి! పేరు పొందాలనే తపనతోటే కదా నీవిన్ని నవలలు రాసింది?"

"ఎన్నటికీ కాదు! సంఘంలో జరుగుతున్న అత్యాచారాలు, అనర్థాలు నా మనసును కదిలించి వాటిలోని రచయిత్రిని రెచ్చగొట్టి నా చేత కలం పట్టించాయి అంతేకాని మీరు ఊహిస్తున్నట్లు నాకు కీర్తి కండూతి లేదు!"

"వెరీగ్లాడ్! వన్‌మినిట్! నాతో అలా వస్తావా!" లేచి నిలబడ్డారు.

మెట్లు దిగి గేటు తీసి బయటకు నడిచారు శ్రీవారు. ఆయన వెనుకే వెళ్లాను.

"మైడియర్ అన్నపూర్ణా! 'గుర్తింపు' సంపాదించు కోవాలన్న తపన ప్రతి మనిషికి వుంటుంది. అది రూలు! దానికి నువ్వు ఎక్సెప్షన్ కాదు! చెట్టంత మగాణ్ని ఇంట్లో వున్నాను కదా! మరి ఈ ప్రహరీ గోడకు ఆ ఒక్క బోర్డ్ మాత్రమే వుండటానికిగల కారణం ఏమిటి?" అంటూ గోడకు తగిలించి వున్న నేమ్ బోర్డ్‌ను చూపించారు.

"జి. అన్నపూర్ణ, తెలుగు నోవలిస్ట్"అన్న అక్షరాలు నన్ను వెక్కిరించాయి.

మానవహక్కులు - హిందూసంఘము

మానవ హక్కుల దృష్ట్యా ప్రాముఖ్యం వహించే పెద్దపని ఒకటి ఇప్పుడు భారతదేశంలో- ముఖ్యంగా హిందూ సమాజంలో జరుగుతోంది.

పుట్టిన ప్రతిమనిషి సంఘంలో అందరితో పాటు పూర్తి గౌరవంతో జీవించడం, తన నమ్మకాల ప్రకారం మత విశ్వాసాల ప్రకారం జీవించగల్గడం- ప్రతి మనిషికి ఉండాలని అన్ని నాగరికతలు అంగీకరిస్తాయి. వీటిని జన్మసిద్ధ హక్కులుగా పరిగణిస్తున్నారు

అయితే ప్రస్తుతం హిందూ సంఘంలో ఉంటున్న కొందరికి ఈ రెండు హక్కులకు భంగం కల్గుతున్నట్లు చాలామంది అంగీకరిస్తారు. అంటరానితనం అనే దాని పేరుతో చాలా మందికి మొదటి హక్కు లేకుండా పోయింది హిందువుల వేదాంతము సంస్కృతిలో మనిషికి చాలా గొప్ప విలువ ఉంది గాని హిందువుల సమాజంలో చాలా మందికి అలాంటి విలువ కనిపించదు. హరిజనులు అనే పేరుతో అలాంటి వారు 12 కోట మంది వరకు ఉన్నారు వారు అలా ఉండిపోవడం ఈ సంస్కృతికి తగదని వేరే చెప్పనక్కరలేదు. పైగా అంతమంది అలా ఉండిపోవడం జాతిని దేశాన్ని బలహీనం చేస్తుంది కూడా.

ఈ విషయాన్ని గుర్తించి రాజ్యాంగం లోను, చట్టాల్లోను అంటరానితనం ఉండరాదని ప్రకటించారు అంతకు మునుపుకూడా చాలామంది వేదాంతులు, ధర్మప్రచారం చేసే వారు ఇది తగదన్నారు. భక్తి సంప్రదాయం లోని వారందరూ దీనిని త్రోసిపుచ్చారు. (అంటరానివారు అనబడే వారికి హరిజనులు అని పేరు పెట్టింది భక్తి సంప్రదాయానికి చెందిన నర్సీ మెహతా అనేవారు) జైన, బౌద్ధ, సిక్కు, ఆర్యసమాజ, బ్రహ్మ సమాజాలవంటి వారు శైవ, వైష్ణవ సంప్రదాయాలవారు కూడా ఇది తగదన్నారు. గాంధీ, తిలక్, వివేకానంద వగైరాలు కూడా ఇది తగదన్నారు. అయినా అంటరానితనం ఇంకా మిగిలే వుంది. ఇది పూర్తిగా అంతమొంది పోవాలని హిందూ సంఘం ఇప్పుడు పూనుకుంది ఇందులో జగద్గురువులు, ధర్మాచార్యులు కూడా కలిసారు వారు చెపితే వినేవారు దేశంలో చాలామందే ఉన్నారు. అందువల్ల ఇదంతా మన హక్కుల దృష్ట్యా గొప్ప విశేషం.

ఇక రెండవది తన మత విశ్వాసాల ప్రకారం జీవించేహక్కు హిందూ సంఘంలో చాలామందికి ఈ హక్కు ప్రకారం జీవించే అవకాశం కల్గడం లేదు అంటరాని తనం పేరుతో చాలామందికి మతం బోధించటం లేదు వీరుకాక దళిత వర్గాలు, నిమ్నవర్గాలు అనే వారికి కూడా ధర్మప్రచారాలు అందడం లేదు. పైగా వీరిలో చాలామంది పేదలు. ఇట్టి వారిని తమ స్వంత హిందూ మతం నుండి మార్చేందుకు చాలా ప్రయత్నాలు చాలా కాలంగా జరుగుతున్నాయి. ఇప్పుడు భారతదేశంలో క్రైస్తవులు, ముస్లింలుగా ఉన్న వారిలో చాలా మంది ఎప్పుడో అలా- వత్తిళ్ళ, ప్రలోభాలు, తదితర కారణాలవల్ల మారినట్లు కనిపిస్తుంది కొందరు అవేవీ లేకుండా మనసు మారి మతం మార్చుకున్న వారు ఉండవచ్చు. వారిని మినహాయిస్తే మిగిలిన వారికి మతపరమైన హక్కు విషయంలో భంగం కలిగినట్లే చెప్పుకోవాలి.

> ### చ దు వు
>
> మూడుగంటల పరీక్ష
> ముప్పైఅయిదు మార్కులు
> కాండో నేషన్ సిఫార్సులు
> డొనేషన్ సీట్లు
> కాలరెగరెయ్యటానికే కాని
> కళ్ళు తెరవడానికి కాదు!
> చూచి చూచి
> ఆలోచించి
> యోచనతో వివేచించే
> విచక్షణ పుట్టుకొచ్చినప్పుడే చదువు
>
> \- గుమ్మనూరు రమేష్‌బాబు

పైగా ఈ మధ్య భారీ ఎత్తున మూకుమ్మడిగా మతం మార్పిడీలు జరుగుతున్నాయి. ఈ మార్పిడీల వెనుక విదేశాల ధన ప్రభావం ఉందనే వార్తలు కూడా ఉన్నాయి అందుచేత ఈ హక్కు పరిరక్షింప బడాలంటే- ఈ పరిస్థితులు లేకుండా చేయాలి. చట్టరీత్యా ఈ హక్కును రక్షించేందుకు ఆ మధ్య లోక్‌సభలో ఒక బిల్లు తెచ్చారు. గాని, రాజకీయ వాదులలో ఇది ప్రాముఖ్యంవహించక అది చట్టం కాకుండానే పోయింది.

ఇప్పుడు హిందూసంఘం ఈ విషయంలో కూడా పెద్దపెట్టునే ఆలోచిస్తోంది పైగా వెనుకటి కాలంలో ప్రలోభాలు, వత్తిళ్ళ, అజ్ఞానం, మరి ఇతర కారణాలవల్ల హిందూ సమాజం నుండి బయటికి పోయిన [illegible] కూడా తిరిగి స్వాగతం చెప్పబడుతోంది. దీనికి కూడా జగద్గురువులు, అలాంటి ఇతరులు మద్దతు ఇస్తున్నారు. ఇది కూడా మానవ హక్కుల పరంగా గొప్ప విశేషమే.


ఇలా ఊరికే అస్పృశ్యత పోవడం, తిరిగి హిందూ సమాజంలోకి రావడం అనేది మాత్రమే గాక- హిందువులుగాను, అన్ని హక్కులు వున్న పౌరులుగాను వారందరూ జీవించేందుకు వీలుగా వారికి మతపరంగాను, మానవతా పరంగానూ సేవలుచేసి, పథకాలు నిర్వహించేందుకు రు 10 కోట్లతో ఒక పెద్ద మిషనరీ వ్యవస్థవంటిది కూడా తొలి మెట్టుగా ఏర్పాటు చేసే ప్రయత్నం జరుగుతున్నది ఇది కూడా ఈ దేశ చరిత్రలో ఒక విశేషమే.

హిందూత్వంమీద శ్రద్ధ ఉండే నిపుణుల వారందరూ కలిసి జన జాగరణ, సంస్కృతి రక్షనిధి వంటి పేరతో ఈ పెద పని ఆరంభించారు

మరి ఈ మేలుకొలుపు ఎలాంటి గొప్ప ఫలితాలనిస్తుంది వేచి చూడవలసిన విషయం. ఇది సఫలమయితే భారతదేశంలో ఈ రెండు మానవ హక్కుల రక్షణకు పెద్ద దోహదం జరిగినట్లే భావించాలి

—"విజయ"

యోగం లేదు



ముద్దంశెట్టి హనుమంతరావు

ఆ రోజు ఆదివారం —

సెలవురోజు గాబట్టి, కాస్త ఆలస్యంగానే బయల్దేరి కూరగాయల మార్కెట్టులో అడుగు పెట్టాను.

మార్కెట్టు రద్దీగానే వుంది.

ఓ చోట, రమణయ్య వంకాయలు బేరం చేస్తూండటం చూసి, నేరుగా అక్కడికి వెళ్ళాను.

"నమస్కారం రమణయ్యగారు" అన్నాను.

"నమస్కారం" ముక్తసరిగ అన్నాడాయన, ముళ్ళమీద నిల్చుని అన్నట్టుగానే వున్నాయా మాటలు.

"ఎలా అంటున్నాడండీ వంకాయలు ?" మళ్ళీ ప్రశ్న వేశాను.

"ఇంకా బేరం కుదరలేదండి !" వాటిలో మంచివి యెంచుతున్నాడు.

కుప్పగా పోసిన వంకాయల కేసి, పరీక్షగా, చూశాడు. బాగా వాడి వున్నాయ్. అక్కడక్కడా నల్లని మచ్చలేర్పడ్డాయి. తాజా కాయలు కావని, క్రితంరోజువయ్యుంటాయని ఖచ్చితంగా చెప్పేయొచ్చు. అందుకే, నాకు నచ్చలేదు. ఓ పదిపైసలు యెక్కువయినా, తాజా కాయలు తీసుకెళ్తే తృప్తిగా వుంటుంది ... నాలో నేనే యిలా అనుకున్నా, అవి వాడిపోయిన వంకాయలని రమణయ్య గారితో చెప్పడానికి సభ్యత అడ్డొచ్చింది.

"మరోచోట చూసి వస్తానుండండి" అంటూ అక్కణ్ణుంచి జారుకున్నాను.

"మంచిది" ఓ పెద్ద రిలీఫ్ వచ్చినట్టుగా అన్న ఆ సమాధానం నాకు వినిపించింది.

రమణయ్య అటువంటి చౌకబారు వంకాయలు కొంటున్నందుకు, అతని పట్ల వల్లమాలిన జాలి కలిగింది నాకు. చుట్టుపక్కల నిగనిగలాడే, తాజా వంకాయలు కనిపిస్తూన్నా, అతను అటువంటి వాడిన వంకాయలు కొంటున్నాడంటే, బహుశా ఆర్థిక పరిస్థితి అంత బాగులేదేమో! కుటుంబ భారం అధికంగా వుండొచ్చునేమో ...అనిపించింది నాకు. నిజమే మరి! ఆపాటి పొదుపు చెయ్యకపోతే, యెక్కువ మంది వున్న సంసారాన్ని యీదుకు రావడం, యీ రోజుల్లో దుస్సాధ్యమే. అంతే కాదు —

యోగం లేదు

రమణయ్య వేసుకున్న దుస్తులు చూసినా, వేసుకున్న చెప్పులు చూసినా, అతని పేదరికం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది పాపం, కుటుంబ పోషణ కోసం, తన సుఖాల్నీ, అవసరాల్నీ విస్మరిస్తోన్న అతని పట్ల జాలి యినుమడించింది. మధ్యతరగతి కుటుంబాల్లో చాలా మంది యిటువంటి దీనస్థితికి గురవుతున్నారేమో ననిపించింది.

ఈ ఆలోచనల నుంచి బైటపడకుండానే, శంకర్రావు యెదురయ్యాడు.

"ఏమిటండోయ్ రావుగారూ, పరధ్యానంగా యేదో ఆలోచిస్తూ పోతున్నారు! మార్కెట్టులో యింత పరధ్యానంగా తిరిగారంటే, మీ జేబు ఖాళీ అయిపోగల్దు జాగ్రత్త..." చిరునవ్వుతో అన్నాడు శంకర్రావు.

"ఆఁ...ఆఁ –మీరన్నది నిజమేననుకోండి, అదిగో ఆ వంకాయల దుకాణం దగ్గర రమణయ్యగార్ని కలిశాను. అతని గురించి ఆలోచిస్తూ, పరధ్యానంలో పడిపోయాను..." అన్నాను మెల్లిగా


"అతని గురించి మీరు ఆలోచించడమెందుకండీ!" ఆశ్చర్యపోయినట్టు అడిగాడతను.

"ఏందుకేమిటండీ శంకర్రావుగారూ? ఆఫ్టరాల్, అతను మన కొలీగ్. అతని బాధల్నూ, బాధ్యతలు గురించి మనం ఆలోచించడంలో తప్పేంలేదు చూడండి, అతనెల్లాంటి చౌకబారు వంకాయలు కొంటున్నాడో! ఆర్థికపరమైన యిబ్బందుల వల్లనేగా! లేకపోతే, మంచి తాజా వంకాయలే కొనేవాడు. యింతేనా? అతను వేసుకొనే దుస్తులు, చెప్పులు, తైల సంస్కారం లేని ఆ చింపిరి జుత్తు, మాసిన గడ్డం ... యెల్లప్పుడూ దైన్యం తాండవ మాడుతూ వుండే అతని మొహం యివన్నీ చూస్తూంటే, పాపం–అతనికి సంసార బాధ్యతలు తలకు మించినట్లుగా వున్నాయని, యిట్టే పసిగట్టొచ్చు. అందుకే, అతణ్ని చూస్తూ వుంటే, నాకు జాలి కలుగుతూ వుంటుంది రియల్లీ, ఐ పిటీ హిమ్" అన్నాడు, సానుభూతి ప్రకటిస్తూ.

శంకరరావు ఫకాల్న నవ్వేశు రమణయ్య పట్ల, అతని దీనావస్థ పట్ల జాలి చూపడం మానేసి, ఇతనెందుకలా నవ్వేడో నా వూహకి అందలేదు. రమణయ్య ఆసహాయతను అతను కావాలనే వెక్కిరిస్తున్నట్టనిపించింది నాకు. బాధతోపాటు, చిరుకోపం వచ్చింది.

"అతని పరిస్థితికి జాలిపడ్డం మానేసి, ఇలా నవ్వుతారేమిటండీ, శంకరరావుగారూ? వేళాకోళంగా వుందా?" సీరియస్‌గా మొహం పెట్టి, అన్నాను.

శంకర్రావు నా మొహంలో కనిపిస్తోన్న కోపాన్ని చూసి చకితుడయ్యాడు.



"నవ్వుగాక, యేవిటండీ? రమణయ్య గారి గురించి మీకు తెలిసింది చాలా తక్కువ గాబట్టి, అతని బాహ్య స్వరూపం చూసి, మీరు యింతగా జాలి ప్రకటిస్తున్నారు తోటి వుద్యోగి కష్టాల్లో వున్నాడని, వూరికే బాధపడి పోతున్నారు కాని, అతని గురించి పూర్తిగా మీకు తెలిస్తే, మీ లోని 'జాలి' మంచు ముక్కలా కరిగిపోయి, అతణ్ణి విపరీతంగా అసహ్యించుకుంటారు" అన్నాడు శంకరరావు

శంకరరావు అభిప్రాయం ఏవిటో, నాకేం అర్థం కావటంలేదు.

"అంటే...?" ఆశ్చర్యంతో అడిగాను.

"మీరు భావిస్తున్నట్టు, రమణయ్య గారికేం తలకు మించిన సంసార బాధ్యతలు లేవు ఆర్థికపరమైన యిబ్బందులు అంతకంటె లేవు. ఆమాటకొస్తే, ఆర్థికంగా అతనికున్న అంతస్తు, సెబిలిటీ, మనలో ఎవ్వరికి లేవంటే. మీరు విస్తుపోతారు. కాని, అది అక్షరాలా నిజం."

నిజంగానే, ఆశ్చర్యంతో ఓ క్షణంపాటు అవాక్కయ్యాను నేను. శంకర్రావు చెబుతున్నది నిజమేనా?... నమ్మలేకపోతున్నాను.

"ఏవిటి మీరంటున్నది శంకర్రావు గారూ?" కళ్ళింతవి చేసుకుని, ప్రశ్నించాను.

శంకర్రావు, సన్నగా మందహాసం చేశాడు.

"నిజం రావుగారూ! నేను చెప్పిందాంట్లో అబద్ధంగాని, అతిశయోక్తిగాని లేశమాత్రం కూడా లేదు. అతని బ్రతుకే అంత! మీరు కొత్తగా వచ్చినవాళ్ళు కాబట్టి రమణయ్య గార్ని గురించి మీకంతగా తెలీదు. అతను నాకు గత పదేళ్ళుగా తెలుసు. అవకాశాలు వుండి కూడా, అనుభవించే యోగం అతనికి జీవితంలో లేదేమోననిపిస్తుంది, ఆలోచిస్తే! కడుపునిండా తినడు. ఇంట్లో వాళ్ళని తిననివ్వడు. తాను తెచ్చిన దాంట్లోనే సరిపెట్టుకోమంటాడు. ఎవరికీ సరైన దుస్తులుండవు. సరదాలు అసలే వుండవు ఏమైనా అంటే 'పొదుపు' అంటూ పాట పాడుతాడు. కేవలం డబ్బు వెనకేయడమే అతని లక్ష్యం. అదే అతని ధ్యేయం. ఒక్కొక్కప్పుడు ఇంట్లో వాళ్ళు విసిగిపోతూ వుంటారని వినికిడి" అంటూ నాకు పూర్తిగా తెలీని రమణయ్య మనస్తత్వాన్ని స్పష్టంగా చెప్పాడు.

నా చెవుల్ని నేనే నమ్మలేకపోయాను. ఇదంతా నిజమేనా?... శంకరరావు అన్నట్టు, నాలో రమణయ్య పట్ల గల జాలి, సానుభూతి మంచుముక్కగా కరిగిపోయి, ఆ స్థానంలో చిక్కటి అసహ్యం చోటు చేసుకుంది.

"అయితే రమణయ్య అంత పిసినారా?"

"అనే అంతా అంటారు మరి?"

యోగం లేదు

"పోనీ, అలాగయినా సంపాదించాడంటారా?"

"ప్రతి పైసానీ పాపాయిలా చూసుకునే అటువంటివాళ్ళు సంపాదించపోతే, యింకెవరు సంపాదిస్తారండీ! మీకు తెలీదుగా! నేను విన్నంతవరకూ అతనికి బ్యాంకులో యిరవై వేలుందిట..."

విస్తుపోయాన్నేను.

"అంత డబ్బు వుంచుకుని, ఇలా ఖర్మేమిటి? డబ్బు లేనివాడిలా ఎందుకలా పేదరికాన్ని అనుభవించాలి? కడుపునిండా తిండి, కట్టుకుందుకు మంచి బట్టలు నోచుకోలేని అతని బ్రతుకులో డబ్బుకి విలువేముందండీ?" అన్నాను.

"ఆ విలువేమిటో అతనికే తెలియాలి మరి! అయినా, అనుభవించే యోగం లేనప్పుడు, యిల్లాంటి బుద్ధులే పుడుతూంటాయి. నొసట రాసిందెవ్వరూ తప్పించుకోలేరండీ! మీరన్నారే 'ఖర్మ' అని... అదే కరెక్టయిన డెఫినిషన్" నవ్వుతూ అన్నాడు శంకర్రావు.

శంకర్రావు చెప్పింది అక్షరాలా నిజమనిపించింది. రమణయ్యపట్ల నాకు అసహ్యంతో కూడిన ఆవేశం పెళ్ళుబికింది. అతని దగ్గరికి వెళ్ళి ఛెడా మడా, తిట్టేయాలన్నంత వుక్రోషం వచ్చింది. కాని, హద్దుమీరి ప్రవర్తించకూడదన్న యింగితానికి లోబడి, ఆవేశాన్ని బలవంతంగా అణచుకున్నాను. డబ్బు చాలక పేదరికాన్ని అనుభవిస్తున్న వాళ్ళు కొందరైతే, డబ్బుండీ కూడా కటిక దారిద్ర్యాన్ని కౌగిలించుకునేవాళ్ళు కొందరుంటారేమోననిపించింది. వింత చిత్రమైన లోకం! "శంకర్రావుగారూ, ఒక నిజాన్నిచెప్పి నాకు చాలా వుపకారం చేశారు. వస్తా మండండి... వేళవుతోంది..." అంటూ ముందుకు సాగిపోయాను.

* * *

ఆరోజు మంచీ, రమణయ్యను చూస్తే జాలి కలగడం లేదు సరిగదా, ఒకవిధమైన జుగుప్స యేర్పడింది. నా యీ జుగుప్స అతని కేవిధంగానూ హాని చెయ్యక పోయినా, యిన్నాళ్ళూ నాలో నిండిన 'జాలి'ని శాశ్వతంగామింగివేసింది.

వారఫలం

7-5-1982 శుక్రవారం మొదలు 13-5-1982 గురువారం వరకు

★ మేషం : గ్రహగతిలో మీకు ధన ప్రదాయకంగా, క్రయ విక్రయానుకూలంగా, వ్యవహారానుకూలంగా లాభించే మార్గమున్నది. మీ బంధువర్గంలో శుభప్రస్తావనలుంటాయి. రాజకీయవాదులకు మేలైన దినాలే. స్త్రీలకు: ఆర్థికంగా, రాజకీయంగా, వ్యాపారం చేసేలాగైతే అందు మూలంగా లాభిస్తుంది.

★ వృషభం : అధికారుల మన్నన పొందటం, క్రయ విక్రయాలలో లాభించటం, రాజకీయ వాదులకు అనుకూలంగా ఉండటం, కించిత్తు ఆర్థికలాభం కలగటం గమనించేవారం. స్త్రీలకు : ధనాదాయంతోపాటు నగలు నాణ్యాలకు అవకాశం, ఉద్యోగంచేసేవారికి ప్రగతికి అనుకూలం.

★ మిథునం : మీకు ఆర్థికంగా బాగుంటుందనిగాని, శారీరకంగా స్వల్పంగా ఇబ్బంది రాదనిగాని చెప్పవీలు లేదు. చాలమందికి గ్రహశాంతి, జపం అవసరమేమో గ్రహించాలి. స్త్రీలకు : ప్రగతి మార్గాన్వేషణకు అవకాశం, ఆదాయ లోపం లేకపోవటం గమనిస్తారు.

★ కర్కాటకం . చాల మంది విషయంలో ప్రయాణం చెప్పనయినవారం. మనస్పర్థలకు బంధువులతో అవకాశంగలవారం. 'మవునేన కలహం నాస్తి' అనేమాటను గుర్తించుకోండి. పత్రికా రచయితలకు, ప్రకటన కర్తలకు అనుకూలమే ! స్త్రీలకు నాల్గు విధాలా మేలున్నవారం.

★ సింహం : మీ ఇంట శుభ ప్రస్తావన లుండటం, స్థిరాస్థి కొనుగోలు చేయబూనటం, ఆర్థిక రంగాన అనుకూలత సంభవించటం గమనింపదగిన అంశాలు. స్త్రీలకు - ఉద్యోగంలోని వారికి ప్రగతి, నూతన వస్తు సేకరణకు అనుకూలం, నూతన విషయాలు తెలిసికొనే అవకాశాలు బహుళం.

★ కన్య : మీతో పోట్లాటకో, శాశ్వతంగా విడిపడి పోవటానికో కొందరు ప్రయత్నిస్తారు. అనుకోకుండా రావలసిన ఆదాయం, చేతి కందవలసిన ధనం, అందక పోవటం గమనిస్తారు. స్త్రీలకు: మంచి వార్త వినటం, క్రొత్త ఉద్యోగాలు సమకూడటం, సుఖశాంతులకు అవకాశాలు లభించటం గమనిస్తారు.

★ తుల : 'ఆశకుపోతే అసలే పోతుందన్నట్లు' కొన్ని వ్యవహారాలలో మీ అంచనాకు మించి పోతుంది. మీకు లాభించవలసిన విషయాలలో నష్టం కూడా రావచ్చు. ఆదాయ లోపం కనిపిస్తుంది. స్త్రీలకు : సుఖశాంతులు, ఆర్థికలాభం, ఉద్యోగ ప్రగతి గల వారమే.

★ వృశ్చికం : వ్యాపారంలో ఏవో మార్పులుంటాయి. ప్రగతిపథాన మీ వ్యవహారాలన్నీ చురుకుగా సాగిపోతాయి. మీకు మిత్రుల మూలాన లాభించే మార్గమున్నది. మీ ఆదాయాభివృద్ధి అనుకొన్న దానికన్న అధికమే. స్త్రీలకు : నూతన వస్త్ర, వస్తు సేకరణకు అవకాశముంటుంది.

★ ధనుస్సు : ఒకానొకవ్యవహారం చాలదినాలుగా, మాపాలుగా పరిష్కారం కాకున్నది. ఆ విషయం జాగ్రత్తగా చూచుకోండి అనానుకూలతకు దారి తీయవచ్చు. స్త్రీలకు : రాజకీయ, కళా సాహిత్య రంగాలలో ప్రగతి, క్రీడావనిలో అవకాశాలు, ఆర్థికంగా స్వల్పంగా ఆదాయం గలవారం.

★ మకరం : గ్రహించండి, గత కొన్ని వారాలుగా మీకుగల యిబ్బందులు క్రమంగా తొలగిపోయే అవకాశం, ఆర్థికంగా లాభం, నూతన వ్యవహారాలో సుగుణం కనిపించగలవారం. స్త్రీలకు : వయసు మీరినవారికి అప్రయత్నంగా ఆర్థికలోపం, శారీరకంగా బాగుండక పోవటం గ్రహిస్తారు.

★ కుంభం : అనుకోవటానికేం? అన్నిపనులు అనుకూలం ఆర్థికంగా బాగుంటుంది. కావలసినంత అయివోజు ఉంటుందనుకోరాదు. అన్ని రంగాలలో బాగా పట్టి చూడగలవారం. కళా సాహితీ పరులకు మాత్రం నూతనంగా అవకాశాలుంటాయి. స్త్రీలకు: రాజకీయంగా బాగుండటం, స్వల్పంగా, ఖర్చులకు సరిపడే ఆదాయం గల వారం.

★ మీనం : బంధువులతో మాట పట్టింపులుండగలవు. మీకు క్రమాభివృద్ధి చెప్పదగిన వారం. మీకు రాజకీయంగా, క్రీడావనిలో కొందరకు చెప్పదగిన ప్రగతిగలవారం. ధనం ఆశించినంత, సొంతానికిగాని, వ్యాపారానికిగానీ రాదుగానీ, స్వల్పాదాయంలేకపోలేదు. స్త్రీలకు : నూతన మార్గానుకూలత, ప్రయాణానుకూలత చెప్పదగినవారం.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి *

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

బి. ఎస్. కె. – తుని

మీరు రామకోటి రాస్తున్నారని తెలిసి యిది రాస్తున్నా. పన్నెండు సంవత్సరాల నుంచి నేను రాస్తున్నా. కానీ ఒకటిన్నర లక్ష రాయకల్గాను. ఇక ఎప్పటికవుతాయా అనిపిస్తుంది. చనిపోయే లోగా రాయగలనా?

మీ పిచ్చి గాని రామకోటికి సంఖ్య కాదు ముఖ్యం. మనస్సు. ప్రశాంతంగా వున్నప్పుడు రాయ కల్గినదే రాయండి. మిగతా పనులన్నీకట్టి పెట్టి రాయనక్కరలేదు. ఇక కన్ను మూసే లోగా రాయగలనా అన్న బెంగ దేనికి? కన్ను మూయడం ఎప్పుడన్నది మన చేతిలో లేనిదే. నిశ్చింతగావుండండి ఒకొక్కప్పుడు శత్రువుఎక్కడో వుండరు. యింట్లోనే వుంటారు. వారిని తప్పించుకు తిరగలేము. ఎదిరించి పోరాడ లేము. అప్పుడు ఏం చేయాలి? మనస్సు మనకి ధైర్యం చెప్పాలి. నోరు జారనివ్వని యింగితం యివ్వాలి. అవన్నీ మానసిక ధైర్యం వుంటేనే వస్తాయి. దానికి నాందే మనస్సుని అలసట లేని పనిలో నిమగ్నం చేయగల్గటం – ఏ కుట్లో, అల్లికలో, చేతి పనులూ యివ్వని ఆత్మ తృప్తి ఇది యిస్తుంది మీకు. ఒంటరితనం బాధించదు.

జె. ఎస్ కె – విజయవాడ

సాటి స్త్రీ సమస్యను సానుభూతితో అర్థం చేసుకుంటారని. ..

మీ సుదీర్ఘమైన లేఖ చదివాను. ఇలాంటి అనుమానం మనుషులకి— తల ఒగ్గి ఒప్పు కుంటే— అదో గొడవ. ఒప్పుకోక పోతేనూ గొడవే. అది వారి కంటిన మానసిక రోగంగా గుర్తించండి. మీ కుటుంబ డాక్టరుని సంప్రదించి మానసిక వైద్యుని చూస్తే— మంచిది. కాని చుట్టాల ముందు పంచాయితీ శుద్ధ దండుగ. ఆడదాన్ని అనుమానించడం చాలా సులభమైన పని మగవారికి. కాని దానికి కారణం తమ మానసిక బలహీనతే అని గుర్తించరు. బాధ్యత గల భార్యగా వారి పిల్లల తల్లిగా మీరావ్యక్తికి చేయగల్గిన సహాయం—తప్పు తెలుసుకునేలా చేయడం. అది చుట్టాలు, స్నేహితులు సాధించ లేరు. మానసిక వైద్యులు సాధించగలరు. అను మానం పెను భూతంగా మారక ముందేజాగ్రత్త పడడం అవసరం. సంసార విచ్ఛిన్నానికి నాంది— అనుమానం.

జి. వి కె. – విజయవాడ

నన్ను కష్ట పెట్టారట. కాని నేను వారు మళ్ళీ పెళ్ళి చేసుకుందుకు ఒప్పుకోవాలట. యీ పిల్లలు, అందరిలో గౌరవం లాంటివి లేక పోతే నేనేం చేసేదాన్నో కాని. . ..

బైగమీని పోషను చేస్తున్నది సినిమా లోకం. నవలలు చూస్తున్నంతసేపు, చదువు తున్నంత సేపూ న్యాయమేననిపించే —'అదర్ ఉమన్' జీవితంలోముల్లు, మగవాడి హంటింగ్ ప్రవృత్తికి సంపాదించుకునే ఆడ వాళ్ళు బలి అయిపోతున్నారు.

కె వి. – నిడదవోలు

మీరు దేన్ని ఇష్టపడతారు.?

నిజాయితీని. లేని పోని అనుమానాలు, అపో హలు అర్థం చేసుకోక పోవడాలు — యివేం నాకు గిట్టవు. సూటిగా తేల్చేసుకుంటాను. మనసులో పెట్టుకు కుళ్లను.

తప్పటడుగు వేసిన వ్యక్తికి మీ ఉపదేశం?

సానుభూతి దొరికిందికదా అని— అదేపనిచేయ కూడదు. తప్పటడుగు వేయడం క్షమించవచ్చు గాని అది వయస్సుకి సహజం అనో, పరిస్థితుల ఫలితం అనో నిరూపించ పూనుకోవడం—అర్థం కాని పని.

ఎన్. టి. ఆర్. – బొంబాయి

భార్యా భర్తల మధ్య తగాదాలు ఎప్పుడు వస్తాయి? ఎందుకు వస్తాయి?

ఒకరికంటే యింకొకరు అధికులం అనుకున్న ప్పుడు తేడాలు ప్రారంభం అవుతాయి. 'నా పై ఆధారపడి బతికే మనిషి కనుక పడి వుండాల'ను కునే భర్తలే ఎక్కువ కనుక— తగాయిదాలు ఎక్కువ అవుతాయి.

ఎమ్. కె. ఆర్. – విశాఖపట్నం

పెళ్లయిందని తెలిసే సూచనలు లేక చాలా మంది మగవాళ్లు కృష్ణ లీలలు సాగిస్తూవుంటే ఆడవాళ్ళు పాదాల రెండో వేలుకి మట్టెలు పెట్టుకోవడం ప్రారంభించారు. మరింత బానిసత్వం సూచనా? ఒక క్రేజా?

క్రేజు. చూస్తున్నారా ఎన్ని రకాల మట్టెలు వస్తున్నాయో?!

బి. వి. ఎల్. – కొండపల్లి

కులం, మతం అన్నవి మనం పెట్టుకున్న అడ్డుగోడలు . సమ సమానత్వం కావాలని గోల పెడుతున్నారు ప్రభుత్వం వారు. మరోకపక్క నుంచి . . .

చాలు బాబూ— యీ రిజర్వేషన్లు— యీ కులాల గోల—నా తల తిరిగి పోతోంది. ఏం చేస్తే బి.సి. అయి పోతానా అని ఆలోచిస్తున్నాను. 'నువ్వదేగా? సిగ్గు లేదూ' అంటూంటాడు మా పెద్ద మామయ్య. యీ బ్రాహ్మణతోడేలు తరాల కిందట బి. సి ని అణగ దొక్కిందట! దానికి ఫలితంగా కళ్లు తెరవని పసివాళ్ళు నాశన మయి పోతున్నారు. ఇదా నీతి?

ఎన్. జె. అర్. – సిద్దమ్మనహల్లి

ఐ విష్ అండ్ హోప్ టు మేక్ ఫెన్‌ఫ్రెండ్‌షిప్ విత్ యూ—

సారీ! చూడు జనార్దనా. . తెలుక్కి ఇంగ్లీషుకి కూడా యిలా అన్యాయం చేస్తే ఎలా?!

వి. జె. – దొంకరాయి

ప్రేమబంధం స్నేహబంధం మూడుముళ్ల బంధం అనురాగబంధం వీటిలో ఏబంధంగొప్పది?

ఏది బాక్సాఫీసు దగ్గిర విజయం సాధిస్తే అదే కదా గొప్పది.?!

పి. ఏ. – అనంతపురం


జీవితంలో అనుకునేది ఒకటి జరిగేది ఒకటి అయితే?

అలాకాకపోతే జీవితమే కాదు!

వి. జి. కె – గూడూరు

కుటుంబాలలో ఎక్కువగా అత్తా కోడళ్ళ మధ్య సఖ్యత ఉండదు. కారణమేమిటి?

ఇద్దరికీ కావలసిన వ్యక్తి ఒకరే కావడం, ఇద్దరికీ అతగానిపై అధికారదాహం హెచ్చుకావడం, కోడలు రాక ముందు సాదా సీదా అనిపించేకొడుకు కోడలు వచ్చాక అపురూపం అనిపిస్తాడు.



ప్రశ్నావళి

ఎన్. వీస్. ఆర్. — మంగళగిరి

ఎప్పుడు మగవారినిద్వేషిస్తుంటారెందుకండి? ఎందుకంత కోపం మీకు?

కోపం కాదయ్యా బాధ. ఎదుటి మనిషి ఆడదైతే ఒకలాగా మగవాడైతే ఒకలాగా అంచనా కట్టే వారి తత్వం నేను భరించలేను. అందరూ అలా వుండరు కాని కొందరేమన్నా... వాళ్ళే ముందు కన్పిస్తారు నాకు. మైనారిటీ కదా. వారికే నోరెక్కువ. నోరు పారేసుకుంటారు అదే నాగరికం అనుకుంటారు. తలుపు వెనక చీపురుకట్టలాగా, కాళ్ల కింద గోదిళ్లలాగా ఆడది పడి వుండాలి. పలకరిస్తే పలకాలి. లేకుంటే బొమ్మలా వుండాలి. అందర్నీ దేవుడు ఆడదాన్ని మగవాడు సృష్టించారనుకునేటంత అహంభావం వరిది. ఎలా భరి చమంటారు? ఇలాంటి వరిని చూస్తూ వూరుకోవాలా? వరి హేళనలు, ఎగతాళిలు, అధికార మదం. దీనికోసం ఆడది సహించాలి. నాకర్థం కాదు. మీకూ ఎప్పుడు కనిపించలేదా ఆడముండోయ్ దానిమాట వినేదేమిటి అనే వళ్ళు? వళ్ళ నోటికి హద్దుపెట్టాలని.

అన్నమ్మ — తాడిపత్రి

నేను ప్రశ్నావళి ఆసక్తిగా చదువుతాను. యథార్థంగా జవాబులు యిస్తారు. సోదర సోదరీమణులకు కొంతమందికి ఈర్ష్యగా వుంది. మీ కోటిగాడు ఎప్పుడు?

నిజమే సోదరీ, యదార్థవాదీ లోక విరోధి అన్నారు కదా అయినా అందరినీ మెప్పించడానికి ప్రయత్నిస్తే ఎవరూ హర్షించని విధంగా తయారవుతుంది. అయినా నిజాన్ని ఒప్పుకున్నా ఒప్పుకోక పోయిన చెప్పుకోవడం తప్పుకాదుకద.

కోటిగాడు— గోడమీదనుంచి చూస్తున్నాడు మంచిరోజు చూసి ఉరుకుతాడు, ఓపికపట్టండి.

ఆలీ — యానాం

ఈ రోజుల్లో యువతీ యువకుల పై సినిమాల ప్రభావం ఎంత వరకు వుందంటారు?

పూర్తిగా వుంది. అందుకే కదా ఇలాంటి సినిమాలు తియ్యకండి బాబోయ్ అని సాంఘిక బాధ్యతలు గుర్తించిన వాళ్ళు గోల పెట్టేది. ఎంతచెప్పినా తెలియనిది—ఒకసారి చూస్తే యిట్టే తెలిసి పోతుంది. చూడండి మీరే. అమ్మాయిలని ఏడిపించడాలు, గాంగ్ రేప్‌లు, కత్తరకం దొంగతనాలు— ఇవన్నీ ఎవరు నేర్పుతున్నారు — సినిమాలే.

పి. వీస్. — ఇచ్ఛాపురం

మీ ప్రశ్నావళి నాకు చాలా యిష్టం. మీరేమైన కొత్త నవలలు రాస్తున్నారా?

థ్యాంక్సు. రాస్తున్నా. వాది మరీ గాడ్సుజండి స్పీడు! ఏడాది కొకటి రాస్తే ఘన కార్యం సాధించాననుకొంటాను.


ప్రకృతి కానుక ప్రతి ఒక్కరికి.
కోమల, యవ్వన ఛాయ
సర్వాంగాలకి
పోర్చుగీస్‌లో వేప పేరు మార్గోసా. వివిధ రూపాల్లో వేప దేహానికి, చర్మానికి చేసే విశేషమైన మేలుకు తిరుగులేదు. అందుకనే తరతరాలుగా వేప అన్న అంత ఆదరణ.
మార్గో సబ్బు ఒక్కటిలోనే అధిక భాగం వేపనూనె వుంది. శుద్ధమైన, సహజసిద్ధమైన మార్గో సబ్బు శరీరాన్ని పరిశుభ్రంగా నుంచి అంగాలన్నిటి చర్మాన్ని సంరక్షిస్తుంది.
ప్రకృతికి తరలండి. మార్గోతో స్నానం చెయ్యండి. మీరు ప్రతిసారి స్నానం చేసేక మీ శరీరమంతా పరిశుభ్రంగా, తాజాగా, మెరుస్తూ వుంటుంది.
శరీరమంతా పరిశుభ్రం
తల్లిలా చేసే సంరక్షణ
Margo
SOAP

సీరియల్

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

15

ఆ రాత్రి —

పది దాటింది –

"ఆయన విన్నాడా ?" బెడ్‌షీట్ సర్దుతు అడిగింది సుజాత.

"ఏమిటీ ?" పక్క మీద కూర్చుంటూ అడిగాడు భర్త.

"అదేనండీ ! ఇందాక నేనన్నది — ఆయన భార్య గురించి."

"విన్నా ఇబ్బందేమీ లేదులే !"

"పాపం బాధపడుతున్నాడేమో ! పెళ్ళయిన ఎన్నాళ్ళకూ ?" దిండు సర్దుతూ అడిగింది.

"మూడు నెలల లోపునే."

"ఇప్పుడు ఎక్కడ ఉంటుందీ ?" జడ విప్పి వదులుగా అల్లుకుంటూ అడిగింది.

శివప్రసాదు గుండెకాయ పైకెగబాకి గొంతుకు అడ్డుపడినట్టు చూశాడు.

"అదేనండీ ! ఆవిడిప్పుడు ఎవడి దగ్గర ఉంటోందీ ?"

"భగవంతుడి దగ్గర."

సుజాత బిత్తరపోయింది.

తెప్పరిల్లుకొని "ఆమె చనిపోయిందా ?" అన్నది. ఆ గొంతులో పశ్చాత్తాపం ధ్వనించింది.

"ఊఁ పెళ్ళయిన మూడు నెలల్లోనే చనిపోయింది."

"అయ్యో పాపం ! పాపిష్టిదాన్ని ! ఏమేమో ఊహించుకున్నాను." మనసులోనే అనుకుంది సుజాత

"ఎట్లా పోయింది ?"

"దారుణమైన స్థితిలో పోయింది. ఘోరమైన చావు."

అందువల్లనే అతని మనసు చెదిరిపోయింది. పాపం ! భార్యను ఎంతగా ప్రేమించాడో ? సుజాత ఆలోచనల్లో పడింది.

సున్నితమైన మనసు, ప్రేమించి పెళ్లి చేసుకున్నాడేమో ?

తన పెళ్లిలాంటి పెళ్లి కాదన్నమాట ! పెళ్లి అయాక ప్రేమించుకోవడాలు, పెళ్లయాక ప్రేమ లేమిటి ? తను తన భర్తను ప్రేమించడంలేదూ ? తను పోతే తన భర్త కూడా పిచ్చివాడై పోతాడా ?

కాదు ! కాదు !

ఆరునెలలు తిరక్కుండానే మరోదాన్ని కట్టుకుంటాడు. మళ్ళీ పేపర్లో 'వధువు కావాలి' —

తన లాంటివాళ్ళు ఎందరో ఉంటారు.

తన తండ్రిలా ఆడపిల్లల బరువును దించుకోవడానికి వేలమంది కాచుకొని కూర్చుని ఉంటారు.

శ్రీమంతుడు !

విద్యాధికుడు.

విడోయర్.

అయితేనేం ?

ఆస్తి ఉంది. అంతస్థు ఉంది

ఆడదానికి అంతకంటే ఇంకేం కావాలి !

ఆడపిల్లల్ని కన్న ప్రతి తండ్రీ అలాగే అనుకుంటాడు.

"రా ! సుజా ! ఏమిటాలోచిస్తున్నావ్ ?"

సుజాత త్రుళ్ళిపడింది.

మెల్లగా వచ్చి భర్త పక్కన చేరింది.

ఆమె వళ్ళు చల్లగా ఉంది.

"ఆమె ఎలా చనిపోయిందండీ ?"

"పెళ్లయాక భర్తతో ..."

"ఉండండి" మధ్యలో భర్త మాట తుంచింది.

"మన పెళ్లి మాదిరిగానేనా ?"

శివప్రసాదు ఆమెను తన వైపుకు తిప్పుకొని ముఖంలోకి చూశాడు.

"అదేనండీ ! పేపరు ప్రకటన పెళ్ళా ?"

"కాదు."

"ప్రేమించుకొనే చేసుకొని ఉంటారు." అనుకుంటూ సుజాత భర్త మీదకు వంగి కుతూహలంగా చూసింది.

"ప్రేమించుకొనే చేసుకున్నారా ?"

"కాదు."

"మరి ?"

"పెద్దవాళ్ళు కుదిర్చి చేసిన పెళ్లి !"

సుజాత ఏదో పోగొట్టుకున్నట్టు నిట్టూర్చింది.

"దూరపు చుట్టరికం కూడా ఉంది. వరసకు మేనత్త మేనమామ పిల్లలు !"

"అయితే ఇంకేం ? ఒకరి కొకరు తెలిసే ఉండాలి ? ఇష్టమయే చేసుకున్నారన్నమాట."

"లేదు."

"మళ్ళీ అదేమిటండీ ? ఇష్టం లేకపోతే ఎలా చేసుకున్నారు ?" అయోమయంగా చూసింది.

"మనలాగే !"

కిటికీ రెక్కలు టపటప కొట్టుకొన్నాయ్. గాలి రయ్యిన లోపలకు వచ్చింది. ఆమె చివాలున లేచి కూర్చుంది.

"నేనంటే మీ కిష్టం లేదా? అయితే ఎందుకు చేసుకున్నారూ ?" ఆమె కంఠం వణికింది.

"ఇష్టం లేకపోతే మీ ఇంటికెందుకొస్తాను ? నిన్ను చూశాక కూడా ఎందుకు చేసుకుంటాను ?"

"మరి మీరనేదేమిటి ?"

"నేనంటే నీ కిష్టంలేదని !"

సుజాత అమాంతం భర్తమీద వాలిపోయింది.

అతని గుండెలమీద తల ఆనించి మెడచుట్టూ చేతులు వేసింది. ఆమెకు దుఃఖం ఆగింది కాదు. కన్నీటి చుక్కలు అతని ఛాతిమీది బనీన్ను తడుపుతున్నాయి.

"సుజా ! ఛ ! ఛ ! ఏమిటిది ? ఊరుకో... తమాషాగా అన్నాను." ఆమెను గోముగా నిమిరాడు

"మళ్ళీ ఎప్పుడూ ఇలా అనని ప్రమాణం చెయ్యండి."

"అలాగే ! అలాగే ! సుజీ ఇటు చూడు !" ఆమె తలను రెండు చేతుల్లోకి తీసుకొని కళ్ళల్లోకి చూశాడు.

ఆమె కళ్ళు తుడుచుకుంది.

"ఊఁ ఆ తర్వాత ?"

"తర్వాత ?" ఏదో ఆలోచిస్తూ అన్నాడు ప్రసాదు.

"అదేనండీ ! శరత్‌బాబు భార్య సంగతి ? వాళ్ళిద్దరికీ ఆ పెళ్లి ఇష్టంలేదా ?"

"ఒకళ్ళకే ఇష్టంలేదు."

"ఆ అమ్మాయికా ?"

"కాదు. అతనికే."

"అయితే ఎందుకు చేసుకున్నాడు ? మగవాడుగా ? ఇష్టం లేకపోతే మానుకోవచ్చుగా?"

"అంటే ఆడపిల్లయితే ఇష్టం లేకపోయినా చేసుకోవాలనా నీ ఉద్దేశ్యం ?"

"తప్పదుగా ? ఆడపిల్ల ఏంచేస్తుంది. ఆమె అయ్య మరో అయ్య చేతుల్లో పెట్టి తప్పించుకోడానికి చూస్తుంటాడు."

"నువ్వలాగే ఒప్పుకున్నావా ?"

"మళ్ళీ మీరు..." గట్టిగా అరిచింది.

జరిగిన కథ - 10 : శరత్‌బాబుపై సుజాత పెంచుకొన్న అనుమానాలు వట్టి భ్రమలు మాత్రమేనని రేడియోలో వచ్చిన వార్తల ద్వారా తేలిపోతుంది. అయినా ఆమె అనుమానం మాత్రం అలాగే మిగిలిపోతుంది. శరత్‌బాబుకి 'మతి స్థిమితంలేదు' అని శివప్రసాద్ ద్వారా తెలుసుకొన్న సుజాత అతనిపై తన సానుభూతిని వ్యక్తం చేస్తుంది. సుజాత గత స్మృతుల్లోకి జారుకొంటుంది. సుజాతను చూడటానికి శివప్రసాద్ వస్తాడు. శరత్‌బాబు పెళ్లయిన కొద్దికాలానికే పిచ్చివాడయ్యాడని శివప్రసాద్ చెప్పగా, సుజాత దానికి కారణం అతని భార్యేనని వూహించుకొంటుంది.

"ఇంతకుముందే ప్రామిస్ చేశారు. అట్లా మాట్లాడనని..."

"సారీ! సుజా!"

"శరత్‌కు ఇష్టం లేకపోతే ఎందుకు చేసుకున్నాడు?" ఏదో అనుమానం మనసును జలగలా పట్టి పీడిస్తూ ఉండగా అడిగింది సుజాత.

"దానికి కారణం లేకపోలేదు."

"ఆ పిల్ల పేరున ఆస్తి ఉందా?"

శివప్రసాదుకు ఆమె ప్రశ్న మాడుమీద అణచి కొట్టినట్టు అయింది. తల విదిలించుకున్నాడు.

"లేదు. ఆ అమ్మాయి తండ్రి చాలా బీదవాడు."

ఆస్తి లేదు. ప్రేమించలేదు. మరయితే ఎందుకు చేసుకున్నట్టు?

తన భర్త ఏదో దాస్తున్నాడు

తన తండ్రీ బీదవాడే.

అయినా ప్రసాదు తనను చేసుకున్నాడు.

స్నేహితుడిలాగే ఈయనా ఇష్టం లేకుండానే చేసుకున్నాడా?

ఇద్దరూ మేధావులు.

శాస్త్రవేత్తలు.

పరిశోధనలు చేస్తున్నారు.

దేనిమీద ఆ పరిశోధనలు? దేనిమీద? ఆడపిల్లలమీదా? భార్యలమీదా? అవును! అంతే!

ఆమె కళ్ళముందు మబ్బులు విడిపోతున్నాయి.

"అదీ కాదు — ఇదీ కాదు — మరెందుకు చేసుకున్నాడు?"

"అందంగా ఉంటుంది, నీలాగ."

భర్తనుంచి దూరంగా జరిగి, అతనికేసి విస్మయంగా చూసింది.

"నిజం సుజా! నీలాగ - అచ్చం నీలాగే ఉంటుంది" అంటూ భార్య ముఖంలోకి చూశాడు

కలువల కొలనులో చంద్రుని ప్రతిబింబంలా వెలిగిపోతూంది ఆమె ముఖం. భర్తమీదున్న అనుమానం పారిపోయింది.

"మీ ఇద్దరూ కవలపిల్లల్లా ఉంటారు."

"నిజమా?"

"నిజమే! అచ్చం ఒకలాగే ఉంటారు. ఒకర్ని చూసి మరొకర్ని చూడనవసరంలేదు."

"అందుకేనేమో ఆయన మొదటిసారి నన్ను చూసినప్పుడు.."

"కరెక్ట్! అందుకే నీతో అంత చొరవగా మాట్లాడుతున్నాడు. నేను నీ సహాయాన్ని కోరింది అందుకే."

అంటే ఈయనగారు అందుకోసమే తనను పెళ్లి చేసుకున్నాడన్నమాట?

స్నేహితుడి పిచ్చి కుదిర్చడానికి తనను గినిపిగ్‌గా వాడుకుంటున్నాడా?



"అతని మానసిక రుగ్మత బాగుపడాలంటే నీ సహాయం అవసరం!"

"అందుకు నన్నేం చెయ్యమంటారు?"

"అతడితో చనువుగా ఉండాలి. బెదిరి పారిపోకూడదు."

"శరత్‌బాబు భార్య పేరేమిటి?"

"సునంద!"

"నన్ను చూసి తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉన్నప్పుడు సునంద అనుకుంటే? అమ్మో! అసలే పిచ్చివాడు." భయం భయంగా అన్నది సుజాత.

"అలా జరిగే అవకాశం లేకపోలేదు. అందుకు నువ్వు సంసిద్ధమై ఉండాలి."


సుజాత పెద్దగా అరవబోయింది.

ప్రసాదు ఆమె నోటికి చెయ్యి అడ్డుపెట్టి వారించాడు.


"ఇంకా శరత్ నిద్రపోలేదు. వాడి గదిలో లైటు వెలుగుతూనే ఉంది" వెంటిలేటర్ కేసి చూస్తూ అన్నాడు ప్రసాదు.


సుజాత గుటకలు మింగింది "సునంద ఎట్లా చచ్చిపోయిందండీ? పెళ్ళయి మూడునెలలు తిరక్కముందే అంటూ సాగదీయక త్వరగా చెప్పండి."

"శరత్‌బాబుకు స్విమ్మింగ్ అంటే చాలా


ధుర స్మృతులు కలిగించే ఆనందం...
రోజంతా నిలిచివుండే తాజాతనం
మీరు ఎప్పుడూ
Pond's


ఆరోగ్యం, మజా, జోరూ తోడు జోడుగా!
Bournvita
Bournvita
తాగండిక బోర్న్‌విటా.
మీ కుటుంబంలోని వారికి క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా యివ్వండి. దానిలోని రుచి అంటే వాళ్ళందరికీ మహా యిష్టం. బోర్న్‌విటాలో ప్రకృతిలోని మంచి లక్షణాలుగల కోకో, మాల్ట్, పాలు, పంచదార సమృద్ధిగా వున్నాయి. దీన్ని తయారుచేసింది, 100 సంవత్సరాలకు పైగా ఆరోగ్య పానీయాలు తయారు చేయడంలో ప్రత్యేకత గడించిన క్యాడ్‌బరీవారు.
Cadbury's
Bournvita
The tastier food drink
Cadbury's
Bournvita
Money Saving Refill Pack
డబ్బు ఆదాచెయ్యండి...
అందరూ కోరుకునే
రీఫిల్ ప్యాక్ తెచ్చుకోండి!
క్యాడ్‌బరీస్ బోర్న్‌విటా
దీన్లోని మంచిదనం పెరుగుతుంది మీపైనిక.
OBM/7539/TL





ఇష్టం. చిన్నప్పుడు కాలవల్లో ఈత కొట్టేవాడు. శరత్ అడయార్‌లో ఉండేవాడు. వాడున్న ఇల్లు సముద్రపు ఒడ్డున ఉంది రోజూ ఉదయం ఈత కొట్టేవాడు. వాడికదో సరదా. భార్యను ఈత నేర్చుకోమని ప్రోత్సహించేవాడు. ఆ రోజు అమావాస్య. సముద్రం పోటు ఎక్కువగా ఉంది. తాటి ప్రమాణాన అలలు లేచి విరిగి పడుతున్నాయి దానికి తగ్గట్టు బంగాళాఖాతంలో వాయుగుండం తుఫానువచ్చే సూచనలు. సముద్రం భీభత్సంగా ఉంది.

"ఆపండి" సుజాత బిగ్గరగా అరిచింది గజగజ వణికిపోతూ.

తుఫాన్‌లో చిక్కుకున్న అరటిచెట్టులా ఊగిపోతున్నది సుజాత.

శివప్రసాదు సుజాతను చూస్తూ ఒక్కక్షణం ఆగిపోయాడు. మళ్ళీ ప్రారంభించాడు.

"శరత్ భార్యను రక్షించడానికి ప్రయత్నించాడు. సర్వశక్తుల్నీ కూడదీసుకొని ప్రయత్నించాడు. ఆమెతోపాటు సముద్రపు అలలు అతడ్నీ తోసుకుపోయాయి. తెప్పలమీద ఒడ్డుకు వస్తున్న చేపలు పట్టేవాళ్ళు శరత్‌ను రక్షించారు. సునందను మింగేసిన అలలు సునంద శరీరాన్ని ఐదు మైళ్ళ దిగువున మోసుకొచ్చి పడేశాయి. ఆమె శవం మూడోరోజు కాని దొరకలేదు. చాలావరకు ఆమె కండల్ని చేపలు తినేశాయి. దాదాపు అస్థిపంజరంలా దొరికింది ఆమె శవం !"

–ఆ పడవవాళ్ళే రక్షించారు. లేకపోతే తండ్రి గోదావరి గర్భంలో శాశ్వితంగా నిద్రపోయేవాడు తనుకూడా ఆ గోదావరిలోనే –

సుజాత మస్తిష్కంలో గతస్మృతులు అలలు అలలుగా లేచిపడుతున్నాయి.

భద్రాద్రి దేవాలయంలో ఏడూ పదిహేడు నిముషాలకు ముహూర్తం !

కొత్తగూడెం మీదుగా తిరిగి గోదావరి దాటి భద్రాద్రి వెళ్ళాలంటే బస్‌లో రెండు గంటలు ప్రయాణం చెయ్యాలి. లాంచీలో వెళ్తే అరగంటలో వెళ్ళొచ్చు. పెళ్లికొడుకు కారులో రాజమండ్రి నుంచి భద్రాచలం ఆరు గంటలకల్లా చేరుకుంటాడు.

మ న సు క థ

ఐదు గంటలకు లాంచీ ఎక్కితే ఆరు లోపలే పెళ్ళికొడుకు తరుపువారు వచ్చేలోపలే భద్రాద్రి గుడి చేరవచ్చును. అంతకు ముందురోజే నాన్న వెళ్ళి అన్ని ఏర్పాట్లూ చేసుకొనివచ్చాడు. అటునుంచీ, ఇటునుంచీ పెళ్లికి వచ్చేవారు పట్టుమని పదిమంది లేరు. పెళ్లి కాగానే ఇంటికి వచ్చి, ఒక రాత్రి గడిపి ఆ తెల్లవారే భర్తతో వెళ్ళే ఏర్పాటు జరిగింది.

తొలికోడి కుయ్యక ముందే పెళ్లివారు లాంచీ ఎక్కారు.

వెన్నెల మేసి గోదావరి మత్తుగా నిద్రపోతోంది

ఉరవళ్ళు పరవళ్ళూ లేకుండా, హాయిగా, నిండుగా, మగతగా ప్రవహిస్తోంది గోదావరి.

తన తండ్రీ, తనూ, ఇరుగు పొరుగు

దేవుడా! ఈ దేశాన్ని రక్షించు...

పారబడకండి
అక్షరాలనే మార్చేసిలేదు
ఫక్తు
స్వాతంత్ర్య గణతంత్రం
రెక్కలు గట్టుకు
ఈ భూమ్మీద వాలిన తొలినాళ్లలో
ప్రజల యొక్క
ప్రజల చేత
ప్రజల కొరకు
ప్రజల ప్రతినిధి అన్నమాట – 'జనం మనం'
ఇప్పుడదే నోట – 'మనం జనం'
ప్లీజ్ పారబడకండి
అక్షరాలవే మార్చేపిలేదు
ఒక 'అర్థం'లో తప్పిస్తే
ఒహ్ –
మరంచేత
మన జనగణాలకు, జనగణమన ? ...

– కలికిరివి. అబ్దుల్ ఖాదర్

ముత్తైదువులూ వారి కుటుంబంలోనివారూ, అంతా కలిసి ఆరుగురు ఉన్నారు ఆడపెళ్లివారు పెళ్లికి కావాల్సిన సరంజామా అంతా రెండు చెక్కపెట్టెల్లో పెట్టి లాంచీలో పెట్టారు మంగళసూత్రం, నాలుగు సవర్ల గొలుసూ, రెండు ఉంగరాలూ, మిగిలిన డబ్బూ నగలపెట్టెలోపెట్టి, దాన్ని చేతి సంచిలో దూర్చి, ఆ సంచిని మడతపెట్టి భద్రంగా వళ్లో పెట్టుకొని కూర్చున్నాడు నాన్న.

నాన్న పక్కనే తను కూర్చుంది

నాన్న ఏదో ఆలోచిస్తున్నాడు ఆ ముఖంలో ఏదో అలజడీ, ఆదుర్దా, తనకు స్పష్టంగానే కన్పిస్తోందీ. కొద్ది గంటల్లో బరువు దించుకోబోతున్నాడు. సంతోషంగా ఉండాల్సిందిపోయి విచారంగా ఎందుకున్నాడో తనకు అర్థం కాలేదు

లాంచీ ఎగువుకు మందగమనం చేస్తోంది అల్లంత దూరంలో భద్రాద్రి ఆలయ శిఖరాలు కన్పిస్తున్నాయి.

రామచంద్రుడి మేల్కొలుపుల మంత్రఘోష ప్రకంపనాలు, ఆలయ ప్రాకారాలను దాటి, గోదావరి అలల తరంగాల గలగలతో కలిసిపోతున్నాయి.

సీతమ్మవారు శ్రీరామచంద్రుడ్ని నిద్రలేపుతోందా? సిగ్గులేదు. శరంలేదు. తనను అవమానించిన ఆ రాముడితో మళ్లీ కాపరం ఎలా చేసింది ?

అడవుల్లో తిప్పాడు.

నిప్పుల్లో దూకమన్నాడు.

అయినా యుగయుగాలుగా – త్రేతాయుగం నుంచి కలియుగం వరకూ, చేతులు తిప్పుకొని, హస్తముద్రలు వేసుకొని, తాళ్లై మంటూ, మొగుడి పక్కన నిలబడే ఉంది.

సిగ్గులేదు !


ఆ సీత కంటే తనే నయం ! తను ఎంతో ఆత్మాభిమానం గల ఆడది బావి వరల మీదనుంచి ఒక్కసారిగా బుడుంగుమని --

బుళ ! బుళ !

గుడ ! గుడ !

గోదావరి మధ్యలో ఏటవాలుగా ప్రవాహాన్ని కోస్తూ వడ్డకేసి పోతున్న లాంచీ చేస్తున్న ధ్వనీ తన చెవుల్లో –

"అమ్మాయ్ ! సుజాతా ! మీ నాన్న గోదావరిలో


"రెడ్ అండ్ వైట్
తాగే మాలాంటి
వారి మాటే వేరు!"
RED & WHITE
KINGS
STATUTORY WARNING
CIGARETTE
SMOKING IS INJURIOUS TO HEALTH



డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె వి ఆర్ — అక్కులపేట

నా వయస్సు 18 సంవత్సరములు. నాకు తలలో విపరీతంగా దురద పుడుతుంది. వెంట్రుకలు వూడిపోతున్నాయి. ఇంత చిన్న వయస్సులోనే చాలా బాధగా వున్నది. ఎన్నో మందులు, నూనెలు వాడాను. నాటు వైద్యం గూడా చేసాను అయినా ఏమీ గుణం కనిపించలేదు ?

★ పిరిటాన్ మాత్రలను (పూటకి ఒకటి వంతున) రోజుకి రెండుమార్లు ఒక వారంపాటు వాడండి. దానితోబాటుగా గ్రైసోవిన్ మాత్రలు పూటకి రెండు వంతున రోజుకి మూడు పూటలుగా వరుసగా 10 రోజులు వాడండి.

యస్ ఎస్. అనంతపురం

నాకు కంటిలో విపరీతంగా నీరు కారుతు వుంటుంది. సైట్ ఎక్కువగా వున్నచో కళ్ళజోడు పెట్టుకుంటే మేలా ? కాన్‌టాక్ట్ లెన్స్ వాడితే నయమా ?

★ కళ్ళనుంచి నీరు కారటం అనేది కంటి నుంచి కన్నీటిని ముక్కుకి తీసుకొనివెళ్ళే నేసో లెక్రైమల్ డక్ట్ అడ్డుపడటం వల్ల జరుగుతుంది.

పవర్ మరీ ఎక్కువగా ఉన్నవారు కాన్‌టాక్ట్ లెన్స్‌లను వాడవచ్చును.

కె. వి యు. యమ్. ఆర్. — విజయవాడ

నా వయస్సు 21 సం॥లు. 5 సం॥ల నుండి అతిమూత్ర వ్యాధితో బాధపడుతున్నాను. ఒక్కోసారి 15 నిముషముల కొకసారి మూత్ర విసర్జన చేయవలసి వుంటుంది. బంగాళదుంప తిన్నప్పుడు చాలా ఎక్కువ మార్లు మూత్ర విసర్జన జరుగు తుంది దీనికి ఏమి చెయ్యాలి ?

★ ఇలా జరగటానికి చాలా కారణాలున్నాయి. యూరినరీ బ్లాడర్‌లో ఏదైనా లోపం ఉన్నా, వెన్నెముకలో ఏదైనా లోపం ఉన్నా ఇలా జరిగే అవకాశం ఉన్నది. మీరు వెన్నెముక (లంబో — సేక్రల్ రిజియన్) ఎక్స్‌రే తీయించి నిపుణులకి చూపించవలసి ఉంటుంది.

ఎ. ఎస్. ఎవ్. వి. పి. — కైకలూరు

నా వయస్సు 22 సం॥లు. నాకు 4 నెలల నుండి తలలో చుండ్రు, దురదలుగా వుండి వెంట్రుకలు వూడిపోవుచున్నవి. ఈ వ్యాధి నివారణకి ఏమి మందులు వాడాలి ?

★ ఫంగస్ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా జరిగే అవకాశం ఉన్నది.

గ్రైసోవిన్ — ఎఫ్ — పి. మాత్రలు పూటకి రెండు మాత్రల వంతున రోజుకి మూడు పూటలుగా వరుసగా పదిరోజులపాటు వాడండి.

మీరు వాడే దువ్వెనలు, దుప్పట్లు, దిండు గలీబులు వేరేగా ఉంచటం, గుడ్డలను నీళ్ళల్లో మరగకాచి ఆరవేసిగాని మరలా వాడకూడదు.

వి. వి. ఎస్. ఎవ్. ఆర్. — చిప్పలపాలెం

సిగ్గు, భయం, ఆందోళన, ఈర్ష్యద్వేషాలతో, మాంద్యంతో చిన్నప్పటి నుండి బాధపడుతున్నాను ఇంకా ఓర్పు, సహనము లేకుండా ఊహలలో బ్రతుకు చున్నాను. నా కన్న ఇతరులు బాగుపడిపోతున్నారని, నేను పాడయిపోతున్నానని బాధపడుచున్నాను. నిరాశ, నిస్పృహలతో చిన్న చిన్న విషాదములకే బెంబేలు పడిపోవుచున్నాను. దీనికి మీ సలహా ఏమిటి ?

★ ఈ లక్షణం షిజోఫ్రీనియా అనే మానసిక రోగాన్ని తెలియజేస్తున్నది. దీనికి మానసిక రోగ వైద్యశాఖలో నిపుణులు (సైకియాట్రిస్టు) నేరుగా రోగిని పరీక్షించిన తర్వాతగాని చికిత్స చేయటం కుదరదు. పై లక్షణాలన్నీ నేను చెప్పిన మానసిక రోగానికి సరిపోతాయి. మందుల వాడకం మాత్రమే గాక ప్రతి చిన్న విషయాన్నీ పట్టించుకోవటం మానవలసి ఉంటుంది. ●

మనసు కథ

పడిపోయాడే తల్లీ!'' పక్కింటి సుందరమ్మ ముఖంలో ముఖం పెట్టి అరుస్తోంది.

కేకలూ — అరుపులూ — లాంచీలో జనం గగ్గోలుగా లేచారు

''ఏమిటే తల్లీ అలా కూర్చుండిపోయావ్ ? మీ నాన్న గోదావరిలో పడ్డాడే !''

తను తృళ్ళిపడింది.

చివాలున లేచి నిలబడింది.

సుందరమ్మా, మరో స్త్రీ తన రెక్క పట్టుకొని వెనక్కు గుంజారు

నాన్న ప్రవాహంలోపడి మునుగుతూ తేలుతూ కొట్టుకుపోతున్నాడు.

తను బిగ్గరగా ''నాన్నా ! నాన్నా !'' గావుకేకలు పెట్టింది.

తను గుంజుకుంది విదిలించుకుంది.

కాని తనను పట్టుకున్న చేతులు తనవంటిమీద ఇంకా బిగుసుకుంటున్నాయి.

ఇద్దరు పడవవాళ్ళు నాన్నను పట్టుకొని లాంచీ దగ్గిరకు గుంజుకొచ్చారు. పడవలో ఉన్నవాళ్ళు నాన్నను అందుకొని లాంచీలో పడుకోబెట్టారు. నాన్న తాగిన నీళ్ళు ముక్కోళ్ళలోనుంచీ, నోట్లో నుంచీ ''బుళుక్కు — బులుక్కు''న బయటకు వస్తున్నాయి ...

''నిన్నే సుజాతా! లైట్ తీసెయ్యమంటావా?'' భుజం తడుతూ అడిగాడు ప్రసాదు.

''వద్దు ! వద్దు !''

''మరి నేను చెప్పేది వినడం లేదుగా ?''

''వింటున్నానండీ ! సునందను సముద్రంలో ముంచి, శరత్‌బాబు వద్దకు వచ్చాడు.''

''సుజాతా ! కరెక్ట్ ! యూ ఆర్ రైట్ ! సరిగ్గా చెప్పావు.''

సుజాతకు గుండె జారిపోయింది! వళ్ళు ఝల్లుమంది.

''అటువంటి హంతకుడు మీకు స్నేహితుడా ? అతనికి నేను సహాయం చెయ్యాలా ?''

''సుజాతా ! నీకేమన్నా ... '' దాదాపు అరిచి నట్టే అన్నాడు శివప్రసాదు.

''ఇంకా నాకు పోలేదు. మీ స్నేహితుడే పోయినట్టు నటిస్తున్నాడు.''

''ఏమిటి ?''

''మతి !''

సుజాత ముక్కు పుటాలు అదిరిపోతున్నాయి. పెదవులు వణుకుతున్నాయి.


''సుజాతా ! ప్లీజ్ ! నేను చెప్పేది విను ! కూల్‌గా ఆలోచించు. అది కేవలం యాక్సిడెంటు అయినా శరత్‌బాబు కూడా, నువ్వనుకుంటున్నట్టే తనే సునందను సముద్రంలో ముంచాననే భ్రమలో ఉన్నాడు. అతను పెద్ద మానసిక సంఘర్షణకు గురి అయ్యాడు. అతని సుషుప్తావస్థ ఎన్నో భ్రమలకు నిలయం అయింది. అతను నిజంగా భార్యను హత్య చెయ్యాలనుకొని ఉన్నా, హత్య చేసి ఉన్నా అతను ఈనాడు ఈ పరిస్థితిలో ఉండేవాడు కాడు. అతని గుండెల్లో అగ్నిపర్వతం సెగలు కక్కుతూ ఉంది. సుడిగుండాలు తిరుగుతున్నాయి. తుఫానులు చెలరేగుతున్నాయి మహారణ్యాలు తగలబడుతున్నాయి...''

ఆమె కళ్ళు మూసుకుపోతున్నాయి

పక్కకు తిరిగి కళ్ళు మూసుకుంది.

శివప్రసాదు లేచివెళ్ళి లైటు తీసి ఆమెమీద దుప్పటి కప్పాడు.

(ఇంకా వుంది)



హై పవర్ సర్ఫ్
అమిత తెల్లగా ఉతుకుతుంది...
అమిత తెల్లగా, కనువిందుగా.

మీ బాబు బట్టలు మురికి చేసుకోవడంలో ఘటికుడా? ఆ మురికి వదల గొట్టడానికి మీకూ ఘనమైనదే కావాలి మరి. అదే హై పవర్ సర్ఫ్.

హై పవర్ సర్ఫ్‌లో ఉంది అతి శక్తివంతమైన ఫార్ములా. దానిలోని హెచ్చు ఉతికే శక్తి మురికినీ, జిడ్డు మరకల్నీ మటుమాయం చేస్తుంది. బాగా మాసిపోయిన దుస్తుల్ని కూడా తెల్లగా మిలమిల మెరిసేలా చేస్తుంది సర్ఫ్. సర్ఫ్ రంగు బట్టలకు కూడా మంచిది. వాటిని పరిశుభ్రంగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇంటిల్లిపాది బట్టలకూ ఉతుకులో అదనపు తెల్లదనం, కాంతీ ఇస్తుంది హై పవర్ సర్ఫ్. ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడటంలో మరి ఆశ్చర్యం ఏముంది గనక?



ఎక్కువ మంది తల్లులు మరే ఇతర వాషింగ్ పౌడర్‌కు బదులు సర్ఫ్‌నే వాడతారు.

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU. 225 203 TL

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]

మ్మా , బాబుకి తగిలిన గాయంలో ఏకాస్త మట్టి చొరబడినా దాన్లో సూక్ష్మజీవులు చేరచ్చు



సూక్ష్మజీవులు చేరకుండా రక్షించండి

BAND-AID
BRAND

పట్టీలతో

తెలివిగల తల్లులు, రేగిన గాయాలలోకి సూక్ష్మజీవులు చేరకుండా బ్యాండ్-ఎయిడ్‌తో రక్షిస్తారు. ప్రతి బ్యాండ్-ఎయిడ్ పట్టీలో:

- మరింత సౌకర్యంతో, త్వరగా గాయాన్ని మాన్పడం కోసం, అతుక్కోని కొత్త పట్టీ ఉంది.
- పగిలిన చర్మాన్ని సరిచేయడంకోసం, ఋజువైన క్రిమి నిరోధక పదార్థం ఉంది.
- గాయం త్వరగా మానడానికి లోపలికి గాలిని చొరనిచ్చే సూక్ష్మ రంధ్రాలున్నాయి.

బ్యాండ్-ఎయిడ్ బ్రాండ్ ప్యాక్‌ను ఎప్పుడూ దగ్గర ఉంచుకోండి.



ఇది 25 మరియు 50 స్ట్రిప్స్ గల ప్యాక్‌లలో దొరుకుతుంది.

Johnson & Johnson*

OBM/7975 TL

శుభ్రమైన తాజా శ్వాస... ఆరోగ్యంచిందే గట్టి పళ్ళు



కోల్గేట్
డెంటల్ క్రీమ్ ఫలితం

ప్రతిసారి భోజనం చేసిన తర్వాత కోల్గేట్‌తో మీ పళ్ళను తోముకుండి. కోల్గేట్ ప్రపంచమంతటా దంతవైద్యులు సిఫారసు చేసే తీరులో మీకు రక్షణ సమకూరుస్తుంది


మీ పళ్ళలో మిగిలిపోయే ఆహారపు అణువులలో బాక్టీరియా పెరుగుతుంది అవి ముందు నోటి దుర్వాసన అపైన బాధాకరమైన దంతక్షయాన్ని కలిగిస్తాయి

అందుకే మరి ఎప్పుడూ భోజనంకాగానే కోల్గేట్‌తో తోముకోవడం సరైన మార్గం అది మీ శ్వాసను తాజాగా రూపొందించేందుకు, పళ్ళను తెల్లగా మెరిసేలా చేసేందుకు దంతక్షయాన్ని ఎదిరించేందుకు అమోఘమైనదని రుజువయింది.

కోల్గేట్ యొక్క నమ్మకమైన సూత్రీకరణ ఎలా పని చేస్తుందంటే:



మీ పళ్ళలో ఇరుక్కుపోయిన ఆహారపు అణువులలో దుర్వాసన, దంతక్షయాన్ని కలిగించే బాక్టీరియా పెరుగుతుంది




కోల్గేట్ యొక్క సాటిలేని చర్యగల నురుగు బాగా లోతుకుచేరి హానికరమైన ఆహారపు అణువులను, బాక్టీరియాను తొలగిస్తుంది




ఫలితం ఆకర్షణీయమైన తెల్లని పళ్ళు, శ్వాస తాజాగా ఉందన్న నమ్మకం, దంతక్షయంనుండి రక్షణ

కోల్గేట్‌లోని తాజా పిప్పరమెంట్ లాంటి రుచి మీ మనసుకు నచ్చుతుంది.

నోటి దుర్వాసనను ఆపండి... కోల్గేట్ డెంటల్ క్రీమ్‌తో దంతక్షయాన్ని ఎదుర్కోండి!



DC.G.74 TL


డిపీ-నే డిపీ-లో
రండి
డిపీలాండ్
Dipy's
Dipy's



సినిమా విశేషాలు

-జి. వి. జి.

"శుభలేఖ"లో శుభప్రదం

ఆ పర్ణశాల మామిడి తోరణాలతో శుభప్రదంగా ఉంది. పూజామందిరం వద్ద సుజాత "సర్వదా శ్రీకరందేవి - సర్వ యోగేశ్వరీమయందేవి" అనే శ్లోకాన్ని ఆలపిస్తూ పూజాదికాలు నిర్వహిస్తోంది. అటు వచ్చిన మూర్తి ఆశ్చర్యపోయాడు. "ఏమిటండీ! ఇవంతా ఏమైనా పండగా ?" అన్నాడు.

"అవునండీ – పండగే. ఇల్లు వదలివచ్చిన ఆడపిల్ల బాధ్యత నెత్తిన వేసుకున్నారు. పైవాళ్ళ నిందల్నుంచి కాపాడుతున్నారు. ఇంత మంచి అండ దొరికిన నాలాటి పిల్లకు పండగ కాక మరేమిటి ?" అంది సుజాత మందహాసంతో.

"మీరిలా నవ్వేయండి... రండి చెబుతాను. నేను సర్వెంట్నండీ. ఇవన్నీ నాకు అలవాటే," అంటూ పాత్రల దగ్గరికెళ్ళాడు మూర్తి.

"నేను ఆడదాన్నండీ... నాకూ అలవాటే !"

"కావచ్చు. కాని, మీరు పెద్ద ఆఫీసరు."

"అయినప్పుడు కదా ?"

"చక్కగా సంతకాలు పెట్టాల్సిన చేతులు ఇలా వంటా వార్పులతో మొద్దుబారకూడదు. మీరలా కూచోండి... చూడండి - ఇప్పుడెంత దర్జాగా ఉన్నారో !... చూడండి – నేను అప్పుడూ చెప్పాను. ఇప్పుడూ చెబుతున్నాను. రావుగారు రాగానే మీకు మంచి ఉద్యోగం వస్తుంది. దాంతో మంచి బంగళా, నౌఖర్లు, బట్లరును మాత్రం వేరే వెతుక్కోకండి, నాకు పెద్ద హోటల్లో నాలుగేళ్ళ సర్వీసుంది. ఒక వంద రూపాయలు ఎక్కువ ఇచ్చయినా నన్నే పెట్టేసుకోండి. నో ప్రాబ్లం... ఐ విల్ బి యువర్ వాచ్‌మన్, బట్లర్, కుక్, డ్రయివర్..." అని గుక్క తిప్పుకోకుండా చెప్పుకుపోతున్న మూర్తి వంక గుడ్లప్పగించి చూస్తూండిపోయింది సుజాత.

కొత్తతరహా పాత్రలో నటించే చిరంజీవికి జోడీగా సుమలత పాల్గొనే ప్రశాంతి క్రియేషన్స్ "శుభలేఖ" చిత్రంలో సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, గిరీష్, సుధాకర్, రమణమూర్తి, సాక్షి, వంకాయల, హేమసుందర్, కుమారి తులసి, అనుపమ, నిర్మల, పుష్పకుమారి ఇతర తారాగణం. మే మొదటి వారంలో విడుదలయ్యే ఈ చిత్రాన్ని గొల్లపూడి, లోక్‌సింగ్, కె. వి. మహదేవన్, వేటూరి, తోట తరణి, జి. జి. కృష్ణారావు ప్రభృతి సాంకేతికవర్గంతో వి. వి. శాస్త్రి, అల్లు అరవింద్ అందిస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : కె. విశ్వనాథ్.

నాలుగు స్తంభాలాటలో అలవాటులేని ఔపోసన

శారద, గాయత్రి కేరమ్స్ ఆడుతున్నారు. ఉన్నట్టుండి శారద ఫక్కున నవ్వింది.

తల దువ్వుకుంటూన్న ప్రదీప్ "ఉన్నట్టుండి అంత నవ్వొచ్చిందేమిటో !" అన్నాడు.

"ఏం లేదు, సారీ !" అంది శారద. కాని, అంతకు ముందు పంచె కాలికి అడ్డుపడి, పడిపోయిన నరేష్ గుర్తొచ్చి, మళ్ళీ ఫక్కున నవ్వింది.

"ఏమిటోయ్ అలా నవ్వుతున్నావ్ ?" అంది గాయత్రి.

"మీ స్నేహితుడి అవస్థ గుర్తొచ్చి ... పంచె కట్టుకోవడం మన ఆచారమని మొన్న నేను అన్నానని, నానా అవస్థపడి కట్టుకొచ్చేటట్టున్నాడు. అలవాటులేని ఔపోసన ఆయన వల్ల కాదుగాని, మామూలుగా పాంటూ, షర్టూ వేసుకోమనండి పాపం ... ఆ బట్టల్లో ఆయన ఓడిపోయిన ఎం. ఎల్. ఏ. లాగ కన్పిస్తున్నారు," అంది శారద నవ్వుతూ.

ఆ నవ్వుతో అంతా శృతి కలిపారు.


"పాత్రలలో పసిదనం, పాటల్లో పడుచుదనం, దర్శకత్వంలో గడుసుతనం మా చిత్రంలో కనిపిస్తుంది," అని నిర్మాత ఎన్. కృష్ణంరాజు అంటే, "అంతా మా నిర్మాతగారిలోని మంచితనం," అన్నారు దర్శక రచయిత జంధ్యాల. నవరసభరితంగా తయారైన నవతావారి "నాలుగు స్తంభాలాట" విడుదలకు సిద్ధంగా ఉంది. నరేష్‌కుమార్, ప్రదీప్, పూర్ణిమ, తులసి, రోహిణి, అన్నపూర్ణ, శ్యామల, జానకి, విజ్జిబాబు, శంకర్, వీరభద్రరావు, వేలు, సత్తిబాబు ప్రభృత నటవర్గం. వేటూరి గీతాలు, రాజన్ నాగేంద్ర సంగీతం, గోపాలరెడ్డి ఛాయ, జి. జి. కృష్ణారావు కూర్పు, కళాధర్ శిల్పం, యు. ఎస్. వి. పాణి సహ దర్శకత్వంలో ఎస్. అచ్యుతరామరాజు నిర్వహణ బాధ్యతలు వహించారు.



"అబ్బే ! నేను సినిమాల్లోనుంచి విరమిస్తున్నది రాజకీయాల్లో చేరడానికి కాదండీ—పెళ్ళి చేసుకోడానికి !"

"కళాసాగర్" ఉగాది కార్యక్రమాలు

మద్రాసులోని తెలుగు సాంస్కృతిక సంస్థ 'కళాసాగర్' మార్చి 24, 26 తేదీలలో దుందుభి ఉగాది సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు సభికుల్ని రంజింపజేశాయి. ఎస్. పి. శైలజ, ఎస్. పి. పల్లవిల భరతనాట్య ప్రదర్శన, చలన చిత్ర నటీనటులు పాల్గొన్న ప్రహసనాలు ఎంతో ప్రశంసనీయంగా ఉన్నాయి.



'జస్టిస్ చౌదరి'లో శ్రీదేవి, ఎన్.టి. రామారావు



CHAITRA-G-144 TEL

ఆంధ్రపత్రిక వారపత్రిక

విద్యార్థిలోకం వ్యాసరచన పోటీ!

మొత్తం బహుమతులు రు. 6000

మొదటి బహుమతి రు. 1000

రెండవ బహుమతి రు. 750

మూడవ బహుమతి రు. 500

గడువు తేదీ

31-5-1982

ఇవికాక రు. 150 చొప్పున 25 ప్రత్యేక బహుమతులు!

మా విద్యార్థి లోకం ఆశయాలు

ప్రపంచం అన్ని విధాలుగానూ మారిపోతున్న ఈ కాలంలో విద్యార్థి లోకం సమస్యలు ఇన్నీ అన్నీ కావు! వారి ఆశయాలకీ యదార్థాలకీ కుదరటం కష్టం అయిపోతోందని అందరూ అంగీకరిస్తున్నారు.

తమ సమస్యలని గురించి చెప్పే హక్కు విద్యార్థినులకి, విద్యార్థులకీ కాక ఇంకెవరికి ఉంటుంది? అసలు విద్యార్థి లోకం సమస్యలు ఇతరుల సమస్యలే అంటే కూడా అతిశయోక్తి కాకపోవచ్చు!

అందుకనే విద్యార్థినులూ, విద్యార్థులూ తమ ఆశయాలనీ, ఆ ఆశయాలకి అవరోధాలుగా నిలిచే సమస్యలనీ, ఆ సమస్యల పరిష్కారానికి తగిన మార్గాలనీ గురించి సాభిప్రాయంగా రాసేందుకు అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆంధ్రపత్రికవారపత్రికలో ఒక విద్యార్థి లోకం వ్యాస రచన పోటీ ఏర్పాటు చేస్తున్నాము!

ఈ వ్యాస రచన పోటీ ఒక మంచి చర్చావేదికగా రూపొంది విద్యార్థి లోకంలోనూ, ఇతరులలోనూ ఆలోచనలని రేకెత్తించగలిగేట్లుగా ఉండగలదని ఆశిస్తున్నాము!

విద్యార్థినులూ, విద్యార్థులూ ఈ వ్యాస రచన పోటీలో ఉత్సాహంతో పాలుగొని దానిని జయప్రదం చెయ్యాలని మా కోరిక!

1. ఈ వ్యాస రచన పోటీలో విద్యార్థినులూ, విద్యార్థులూ మాత్రమే పాల్గొనవచ్చు. ఇతరులు పాల్గొనరాదు.
2. వ్యాసాలు రెండు అరఠావు పేజీలని మించి ఉండరాదు. ఒక అరఠావు పేజీ రెండు ఎక్సర్సయిజు నోట్ బుక్ పేజీలతో సమానం.
3. రచన కాగితానికి ఒక పక్కనే పూర్తిగా తెలుగు లిపిలో రాసినవయి ఉండాలి.
4 ప్రతి వ్రాతప్రతిమీదా రాసినవారి పేరూ, పూర్తి చిరునామా కూడా రాసి ఉండాలి. వేరే చీటీలమీద పేరూ, చిరునామా రాసి వాటిని వ్రాత ప్రతులతో జతపరచరాదు.
5 రచన పెట్టిపంపే కవరుమీద "విద్యార్థి లోకం వ్యాస రచన పోటీకి" అని స్పష్టంగా రాసి ఉండాలి.
6. వ్యాసాలు పంపవలసిన పేరు, చిరునామా :

సంపాదకుడు,
ఆంధ్రసచిత్ర వారపత్రిక
శ్రీ దుర్గా విలాస్
గాంధీనగర్
విజయవాడ - 520 003.

వ్యక్తుల పేర పంపరాదు.

7. వ్రాత ప్రతులు ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పిపంపబడవు. రచయిత(త్రు)లు స్వంత చిరునామా, తగుమాత్రం పోస్టేజికల కవరులుకాని తపాలా బిళ్లలుకాని జతపరచరాదని మనవి.
8. ప్రతి వ్యాసంతోనూ ఈ ప్రకటనలో పొందుపరిచిన 'కూపన్' జతపరచాలి. కూపన్ జతపరచబడని రచనలు పోటీకి పరిశీలింపబడవు.
9. వ్యాసాలు మా కార్యాలయానికి 31-5-82 నాడుగాని అంతకు ముందుగాని అందాలి. ఆ తరువాత అందినవి పోటీకి పరిశీలింపబడవు.
10 పోటీ ఫలితాలు జూలై (నెల)లో ప్రచురించటానికి ప్రయత్నిస్తాము.
11. పోటీలో తుది నిర్ణయం సంపాదకునిదే. దీని విషయములో ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరుపబడవు.
12. ప్రతి వ్రాతప్రతిమీద రచయిత (త్రి) రచన తమ స్వంతమేనని తెలిపే హామీ ఇవ్వాలి.
13. వీలువిబట్టి పోటీలో గెలిచిన వ్యాసాలని ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రచురిస్తాము.

కూపన్

పేరు ....

వయసు .... తరగతి ....

ఇంటి నెం .... వీధి ....

పేట .... ఊరు ....

పిన్ కోడ్ ....



'రాముడు కాదు కృష్ణుడు'లో
అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ

యోగి దర్శకత్వంలో "ఎదురుగాలి"

"నిరుద్యోగ సమస్యకు సంబంధించిన ఇతివృత్తం. ముసుగు వేసుకున్న ఘరానా పెద్దమనుషుల రంగులను బయటపెట్టే సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఎందరికో కనువిప్పు కలిగించే చిత్రం," అన్నారు ఉమాదేవి ప్రొడక్షన్స్ "ఎదురుగాలి" చిత్రానికి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే కె. యోగి. ఆయన గతంలో "రారా కృష్ణయ్య" చిత్రానికి ప్రతిభావంతంగా దర్శకత్వం నెఱపిన విషయం పాఠకులకు విదితమే. ఇటీవల సత్యం స్వరకల్పనలో ఆత్రేయ, ఆరుద్ర, వేటూరి గీతాలను రికార్డ్ చేశారు. చంద్రమోహన్, శరత్‌బాబు, నరసింహరాజు, ఈశ్వరరావు, నూతన్‌ప్రసాద్, రాళ్ళపల్లి, పొట్టి ప్రసాద్, వల్లం నరసింహారావు, నాయికలుగా ఇద్దరు కొత్త తారలు నటిస్తారు. "మే మొదటి వారం నుంచి విశాఖపట్నం పరిసరాలలో ఒకే షెడ్యూల్‌లో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు నిర్మాత కె. రాజాజీ.

లక్ష్మీదీపక్ దర్శకత్వంలో కొత్తచిత్రం

"చిరంజీవి సరసన హీరోయిన్‌గా సితార అనే హైదరాబాద్‌కు చెందిన కాలేజీ విద్యార్థినిని పరిచయం చేస్తున్నాం," అన్నారు లక్ష్మీదీపక్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో హైదరాబాద్ పారిశ్రామికవేత్తలు వీరాస్వామి, రామ్‌ముదిరాజ్‌లు నిర్మించే దీపక్ రాజ్ పిక్చర్స్‌వారి ఈ చిత్రంలో ప్రభాకరరెడ్డి, జయంతి ఇతర ముఖ్య భూమికలను నిర్వహిస్తారు. ఉగాది రోజున మొదటి పాట ధ్వనిముద్రితమైంది. మద్దిపట్ల సూరి సంభాషణలు, రమేష్‌నాయుడు సంగీతం, ఎం. సతిబాబు ఛాయ, మార్తాండ్ కూర్పు, మోహన్ ప్రొడక్షన్‌తో ఈ చిత్రాన్ని సమర్పించే డాక్టర్ ఎం. ప్రభాకరరెడ్డి "మే 16న హైదరాబాద్‌లో షూటింగ్ మొదలవుతుంది," అని తెలియజేశారు.

సినిమా

డైరెక్టర్ రేలంగి కొత్తచిత్రాలు

మే నెలలో మొదలయ్యే విజయేంద్ర పిక్చర్స్ వారి హాస్యభరిత చిత్రాన్ని మణ్యం పట్టాభి రామమూర్తి నిర్మిస్తారు.

దాసరి నారాయణరావు దర్శక పర్యవేక్షణలో మద్ది వెంకటలక్ష్మి నరసింహారావు సమర్పించే సుందర్ ఆర్ట్ థియేటర్స్ వారి చిత్రంలో శోభన్‌బాబు, హరిప్రసాద్ ఆదిగాగల వారుంటారు. పగ్గిళ్ళ వీరభద్రం నిర్వహణలో టి. రమేష్ చంద్ర చౌదరి సహ నిర్మాత, ఖమ్మం వాస్తవ్యులు కేతినేని రామయ్య నిర్మాత.

పై రెండు చిత్రాలకూ కృష్ణ—చక్ర సంగీత దర్శకులు. కోటేశ్వరరావు ఛాయాగ్రాహకుడు.

'పెళ్ళిళ్ళ పేరయ్య'లో నారాయణరావు, కవిత



వమోదు చేయబడిన చిత్రాల పేర్లు

టి. వి. ఇంటర్నేషనల్ "కొత్త సంసారం", పాప్ మూవీస్ "కర్తవ్యం", శ్రీవాణీ ఆర్ట్స్ "సూపర్ ఎక్స్‌ప్రెస్", హిమగిరికంబైన్స్ "ఆడవాళ్ళ ముచ్చట్లు", పార్వతీ పరమేశ్వరా పిక్చర్స్ "ధనవంతులారా జాగ్రత్త", నవభారత్ ఆర్ట్ ఫిలిమ్స్ "అభిలాష", జగపతి ఫిలిమ్స్ "బ్రహ్మముడి", చలం ఆర్ట్ ప్రొడక్షన్స్ "చక్రపాణి", ప్రభోదయా పిక్చర్స్ "దయామయుడు", టి. జి. పి. ఆర్ట్ పిక్చర్స్ "జై మహాకాళీ", బాలాజీ సినిమా "మరువలేని కథ", మాధవి చిత్ర "మెరుపుదాడి", శ్రీదేవి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ "పండంటి సంసారంలో పన్నెండు సూత్రాలు", టి.ఎస్.ఆర్.డిస్ట్రిబ్యూటర్స్ "పాతాళ మందిరం", శాంతి ఆర్ట్ క్రియేషన్స్ "పచ్చిరొట్టి", విజయసారథి ఆర్ట్ పిక్చర్స్ "పెద్దలకు మాత్రమే", విష్ణుచిత్ర "రక్తాభివందనం", యువతరం పిక్చర్స్ "రక్తతర్పణం", గజేంద్ర ఫిలిమ్స్ "తల, చేతులు బయటపెట్టొద్దు", శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్ "సర్కస్ ప్రపంచం", లక్ష్మీ సినియా ఫిలిమ్స్ "మెట్టెల సవ్వడి", విజయతారా క్రియేషన్స్ "రంభ దిగి వచ్చింది", విశ్వచిత్ర సినీ ఎంటర్ ప్రైసెస్ "శివతాండవం", శ్రీ దుర్గా మూవీ ఎంటర్ ప్రైసెస్ "శ్రీవారి అగచాట్లు", విష్ణుచిత్ర "విముక్తి పోరాటం."

"ఈ చరిత్ర ఏ సిరాతో"

"మరో మలుపు" చిత్రంతో సంచలనం సృష్టించిన వేజెళ్ళ సత్యనారాయణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తయారయ్యే మరో విశిష్టమైన చిత్రం సాయిలక్ష్మి పిక్చర్స్‌వారి "ఈ చరిత్ర ఏ సిరాతో..." ఉగాది రోజున మొదటి పాట రికార్డ్ చేయబడింది. తారాగణం : శివకృష్ణ, నూతన్‌ప్రసాద్, సాయిచంద్, గుమ్మడి, పి. ఎల్. నారాయణ, రమణమూర్తి, కొత్త నటులు కిరణ్‌బాబు, రాజ్‌వర్మ. కథ, మాటలు పరుచూరి-గోపాలకృష్ణ రాశారు. డాక్టర్ నెల్లుట్ల, కోపల్లె శివరాం, జ్యోతిర్మయి గీతాలకు శివాజీరాజా బాణీలు కూర్చారు. ఆర్. కె. రాజు ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పం, బాబూరావు కూర్పు, రాజా నృత్యాలు, చంటి నిర్వహణలో ఆట్లూరి రామమోహన్‌గాంధి సమర్పించే ఈ చిత్రానికి యు. రాజేంద్రప్రసాద్, గోగినేని ప్రసాద్‌లు నిర్మాతలు. మన రాష్ట్రంలో మే నెలలో చిత్రీకరణ జరుగుతుంది.

"మరో ఖైదీ" [illegible]

ప్రసాద్‌బాబు, రవిచంద్ర, కవిత, సత్యేంద్ర కుమార్, రాజ్యలక్ష్మి, యర్రంనేని చంద్రమౌళి, గోగిన రామారావు పాల్గొన్న పై చిత్రం షూటింగ్, రీ రికార్డింగ్ ముగిశాయని, ఏప్రిల్‌లో విడుదలవచ్చని మంజూ ఆర్ట్ మూవీస్ సంస్థ తెలియజేసింది. చక్రపాణి స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో నల్లా వెంకటరెడ్డి సమర్పించే ఈ చిత్రానికి శ్రీమతి మణి కథ, పాటలను కోపల్లె శివరాం, జాలాది రాశారు. హరనాథ్ ఛాయ, ఘంటసాల విజయకుమార్ సంగీతంతో చింతా ముకుందరావు, పి. గోపాలరావు నిర్మాతలు.




దేశమంతటా నాగరీక యువతులు కోరి
ధరించేది ఐటెక్స్ తిలకం నారీమణుల పుష్ప
విధానాన్ని అద్భుత సౌందర్యాన్ని ప్రస్ఫుటం
చేసేటందుకే కన్నులకింపైన 14 రంగులలో
దొరుకుచున్నవి. శాస్త్రీయ విధానంలో
తయారుచేయబడు ఐటెక్స్ తిలకం
చర్మానికి ఎటువంటి హానియు కలుగజేయదు
DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX

సినిమా

ప్రేమనక్షత్రంలో పరమ రహస్యం

హఠాత్తుగా వసుమతి (సులక్షణ) పెళ్ళి వేదలో రావడం చూసి ఫణి (కృష్ణ) చకితు డయ్యాడు. "ఇదేమిటమ్మా! ఉత్తరం రాస్తే స్టేషన్‌కి వచ్చేవాడ్ని కదా ?" అన్నాడు.

"ఉత్తరమేమిటన్నయ్యా! వస్తున్నానని టెలిగ్రామ్ ఇచ్చాను. అందలేదా ?" అంది వసుమతి.

"టెలిగ్రామా ? అందుకే అందలేదు. కార్డు రాసుంటే వెంటనే అందేదమ్మా. ఇంత పెద్ద ఊళ్ళో ఇల్లెలా కనుక్కున్నావ్ ?"

"రాత్రి చీకట్లో భయం వేసిందన్నయ్యా! మా ఫ్రెండ్ సావిత్రి ఇంట్లో దిగాను. వాళ్ళన్నయ్య గారు అడ్రస్ చెప్పి, రిక్షా ఎక్కించి పంపారు... వదినేదన్నయ్యా ?"

"ఎదురింట్లో ఉంటోందమ్మా !"

"ఎదురింట్లోనా ? ఇంకేం — మంచి ఛాన్సే. ఓసారి వెళ్ళి చూసొస్తానన్నయ్యా !"

"వద్దమ్మా ! నువ్వు నా చెల్లెలివని రేపు ఇక్కడ అందరికీ తెలుస్తుంది. ఇక్కడ సి.ఐ.డీలు, పోలీసులు, కుక్కలూ ఉన్నాయ్... కొంప మునుగుతుంది."

"ఇదేమిటన్నయ్యా! వదినను కలుసుకోవడానికి కూడా వీల్లేదా ?"

ఇంతలో రామకృష్ణ (సుధాకర్) "హలో గురూ ! గొప్ప క్రిమినలే నువ్వు... మీ చెల్లెలు రాత్రి మా ఇంట్లోనే ఉంది, గురూ !" అంటూ వచ్చాడు.

"మీ ఇంట్లోనా ?" అన్నాడు ఫణి అదుర్దాతో వసుమతి వంక చూస్తూ.

"ఆవిడ మా ఇంటికి రావడం చాలా మంచిదైంది, గురూ ! చాలా విషయాలు తెలుసుకోగలిగాను," అన్నాడు రామకృష్ణ.

"ఏ విషయాలు ?"

"సారీ, గురూ ! శైలజగారు మీ శ్రీమతని తెలియక నీముందే పిచ్చిపిచ్చిగా వాగేశాను. ఓ భర్త ముందే భార్య అందాల్ని పొగిడాను. లేదు, గురూ ! నా దుష్కృతికి నిష్కృతి లేదు. ఈ జన్మకి నాకిక క్షీరు లేదు."


"రామకృష్ణా ! ఇదంతా నువ్వు తెలిసి చేసింది కాదు. ఏం మనసులో పెట్టుకోకు. మా విషయం మాత్రం —"

"మూడో కంటివాడికి తెలియనివ్వను, గురూ ! అసలు నేనే మర్చిపోతాను. అవునూ — ఏమిటా విషయం ?" అని రామకృష్ణ అమాయకత్వం నటించేసరికి ఫణి గుండె తేలికపడింది.



'ప్రేమ నక్షత్రం'లో మంజుల, రావుగోపాలరావు

డాక్టర్ కొమ్మూరి వేణుగోపాలరావు రచన "ప్రేమనక్షత్రం"ను హేమా ఇంటర్నేషనల్ వారు త్వరలో తెరకు అందించబోతున్నారు. పి. సాంబశివరావు దర్శకత్వంలో హుస్సేన్ సమర్పించే ఈ చిత్రానికి కె. బుజ్జిరెడ్డి, ఎం. జనార్దన్‌రెడ్డి, పి. సురేంద్రరెడ్డి, ఎస్. రాధారెడ్డి నిర్మాతలు.


శ్రీ రాజలక్ష్మీ ఆర్ట్ పిక్చర్స్
ప్రేమమూర్తులు
కలర్
లక్ష్మీచిత్ర
శ్రీలక్ష్మీచిత్ర
సౌండ్:
వి.యం.సి.
SIREE PUBS
నిర్మాత: మిద్దే రామారావు
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: ఎ.కోదండరామిరెడ్డి

రాజకీయ రంగంలో ఆంధ్రేతర నటులు

శివాజీగణేశన్ : "ఆలోచనా పటిమ, ఊహా శక్తి ఇతరులకన్నా సృజనాత్మక కళను ఉపాసించే నటులకే ఎక్కువ. అందుకే వారు రాజకీయ రంగంలో ప్రవేశించడానికి అన్ని విధాలా అర్హులు. నేను ఎం.పి. పదవిని ఎన్నడూ ఆశించలేదు. కాని, మా అమ్మ ఇందిరమ్మ కోర్కెను శిరసావహించక తప్పలేదు. నా మొదటి బాధ్యత — చిత్ర పరిశ్రమ గురించి — ఒక్క తమిళ చిత్ర పరిశ్రమ గురించే కాదు; యావద్భారత చిత్ర పరిశ్రమ గురించి ... ఎన్నో సమస్యలు ఈ పరిశ్రమలోనే ఉన్నాయి. మొట్టమొదటి సమస్య — సెన్సార్‌బోర్డు. చిత్ర నిర్మాణం గురించి ఏ మాత్రం తెలియని మెంబర్లు ఇందులో కొందరున్నారు. అస్తవ్యస్తమైన సెన్సారింగ్ విధానం వల్ల నిర్మాత అనవసరంగా ఎన్నో ఇక్కట్లకు గురికావలసి వస్తోంది. ప్రస్తుత సెన్సార్‌షిప్ గురించి నేను రాజ్యసభలో తెలియజేయవలసిన అంశాలు ఎన్నో ఉన్నాయి," అన్నారు శివాజీగణేశన్.

ప్రేమ్‌నజీర్ : "నటుడుగా నేను మా రాష్ట్రానికి కొద్దో గొప్పో సేవ చేయగలిగాను. కాని, ఆ సేవ వల్ల నాకు తృప్తి కలగలేదు. అందుకే రాజకీయ రంగంలో ప్రవేశించదలిచాను," అన్నారు ప్రేమ్‌నజీర్. నడివయసుదాటినా — నవ యువకుడిలా చురుకుగా కనిపించడానికి కారణమేమిటని ఆయన్ని అడిగితే, "మితాహారం. ప్రతి రోజూ వేకువ ఝామునే వ్యాయామం చేశాక ఒక ఇడ్లీ, సగం గ్లాసు పాలు, ఒక విటమిన్ మాత్ర. 11 గంటల ప్రాంతంలో ఒక గ్లాసు మజ్జిగ. మధ్యాహ్నం ఒంటి గంటకు ఒక చపాతీ పిడికెడు వరి అన్నం, ఒక విటమిన్ మాత్ర. సాయంత్రం ఒక కప్పు టీ, కొద్దిగా వేరుసెనగ పప్పు. రాత్రి రెండు చపాతీలు, లేకపోతే ఒక దోసె — తెల్ల ఉల్లిపాయలతో, ఒక అరటిపండు, సగం గ్లాసు పాలు," అన్నారు. ఈయన అసలు పేరు అబ్దుల్ ఖాదర్ పట్టభద్రుడు. ఈయన కొడుకు కూడా ఇప్పుడు హీరోగా కొన్ని చిత్రాల్లో నటిస్తున్నాడు. ఆ కొడుక్కి ఆ మధ్య పెళ్ళి అయింది. పెళ్ళి అయిన వెంటనే విందుభోజనం చేయకుండా ఏకాయెకీన షూటింగ్‌లో పాల్గొనడానికి బయలుదేరాడట



'శుభలేఖ'లో సుమలత, చిరంజీవి

సినిమా


ప్రేమ్‌నజీర్. ఈయన నిర్మాతలకు ఎన్నో విధాల సహాయ సహకారాలను అందజేస్తుంటారని చెప్పుకుంటుంటారు. మచ్చుకి ఓ దృష్టాంతం ... ఒక రోజు రాత్రి తొమ్మిది గంటలకు ఓ డైరెక్టర్ షూటింగ్ ముగించి, పేకప్ చెప్పేశాడు. ప్రేమ్‌నజీర్‌తోపాటు అందరూ ఇళ్ళకు వెళ్ళిపోయారు. కాని, ఒక ముఖ్యమైన షాట్‌ను తీయడం మరచిపోయినట్లు డైరెక్టర్‌కు గుర్తొచ్చింది. ప్రేమ్‌నజీర్‌కు కబురు చేద్దామంటే, ఒక్క కారైనా అక్కడలేదు. అంచేత ఆ డైరెక్టరు తన అసిస్టెంట్‌ను స్కూటర్‌లో పంపించాడు. అప్పటికి విశ్రమించబోతూన్న ప్రేమ్‌నజీర్‌కు అసిస్టెంటు భయపడుతూనే విషయాన్ని తెలియజేశాడు. "అరే! దానికింతగా భయపడడం దేనికి ? కారు లేకపోయినా ఫరవాలేదు. నీ స్కూటర్‌లోనే వస్తా," అంటూ ప్రేమ్‌నజీర్ వెంటనే దుస్తులు మార్చుకొని, బయలుదేరారట. ప్రేమ్‌నజీర్ ఇంతవరకు 550 చిత్రాలలో నటించారు.


★ ★ ★


కన్నడ హీరో రాజ్‌కుమార్‌ను కూడా రాజకీయ రంగంలో ప్రవేశించమని ఎందరో కోరుతున్నట్లు, కాని ఆయన తన నిర్ణయాన్ని కొద్దిరోజుల తర్వాత గాని తెలియజేయలేనని అన్నారట!

★ ★ ★

ఎన్. టి. ఆర్. "తెలుగుదేశం" పార్టీని స్థాపించినదాదిగా సినీ వినీలాకాశంలో రాజకీయ ప్రభంజనం విజృంభిస్తున్నట్లే! నటుడు, నిర్మాత, దర్శకుడు విజయచందర్ మార్చి 27న పాత్రికేయులను సమావేశపరచి, "ఎన్.టి.ఆర్. గారి పట్ల నాకెంతో గౌరవాభిమానాలున్నాయి. ఆయన సంపాదించిన ఆస్తిలో కొంతయినా త్యాగం చేయకపోతే, ఆయనతో నేను పోటీ చేస్తాను," అని ప్రకటించారు. ★




ఐ సి జి యొక్క సౌందర్యం. మీరు మాటల్లో పెట్టలేరు...
...చిత్రాలలో మాత్రమే.
I.C.G.
100% పోలియెస్టర్ చీరలు
మోనాలిసా • ఎలిగెన్స్
ఆ సౌందర్యం మీ కళ్ళలోనే కన్పిస్తుంది
ఐ. సి. గాంధీ సిల్క్ మిల్స్ లిమిటెడ్
అశ్వనీకుమార్ రోడ్, సూరత్ 395 006.
పోలియెస్టర్ చీరలు • అమెరికన్ జార్జెట్ చిఫాన్
నిట్టెడ్ చిఫాన్ • గజీ సిల్క్ • సిల్కీ వూలీ
Bidhan-ICG-10-TEL



ఏప్రిల్ 6వ తేదీ!

చంద్రం హడావుడిగా బయటకు వచ్చాడు బయట బీడీ కాలుస్తూ అతిశ్రద్ధగా కాపలా కాస్తూన్న పోలీసులతో చెప్పాడు. "వెంకటరత్నం పరిస్థితి చాలా ప్రమాదంగా ఉన్నది అర్జంటుగా డాక్టరు కావాలి."

"డాక్టర్ని తీసుకురాకూడదు." ఖచ్చితంగా చెప్పేసాడు.

చంద్రం ఎంతో బ్రతిమలాడాడు కాని, పోలీసులు నిర్దాక్షిణ్యంగా అతని మొరను త్రోసేసారు

"ఛీ! మీరు మనుషులేనా?" అని ఛీత్కరించాడు "నేను ఎలాగయినా తీసుకొస్తాను ఏంచేస్తారో చేసుకోండి" అని ఎదురుతిరిగాడు.

దాంతో వాళ్ళు ఇంకా రెచ్చిపోయారు. 'ఏమయినాసరే వెళ్ళటానికి వీల్లేద'ని రోడ్డుమీదకు వచ్చిన చంద్రాన్ని బలవంతంగా పట్టుకుని లోపలకు తోసేసారు అంతేకాకుండా ఆ క్షణం నుంచీ 'ఆ యింట్లోకి ఎవరూ రాకూడదు! ఆ యింట్లోంచీ బయటికెవరూ వెళ్ళకూడదు!' అని ఆర్డర్లు వేసారు! మరీ అవసరమయినపుడు ఎక్కడకు వెళ్తున్నారో, ఏ పనిమీద వెళ్తున్నారో చెప్పాలి!

వాళ్ళ ఆర్డర్లు చూస్తే చంద్రానికి పంతం పెరిగింది! వాళ్ళను ఏడ్పించాలనిపించింది!

"చెప్పటమేనా? మిమ్మల్నికూడా తీసుకు వెళ్ళాలా?" అన్నాడు వ్యంగ్యంగా.

"అవును! నువ్వెక్కడికెళ్ళినా మాతోనే వెళ్ళాలి!" ఒళ్ళు మండింది వాడికీనూ!

"అయితే డాక్టర్ని తీసుకువద్దాము, రా." అన్నాడు.

"డాక్టరు రాకూడదని చెప్పటంలేదూ! నీకేం బుర్ర లేదా! చెబితే అర్థం కావటంలేదా?" చంద్రం కాళ్ళమీద ఒక్కటిచ్చాడు.

లోపలకు వచ్చేసాడు చంద్రం!

(గత సంచిక తరువాయి)

విజయగర్వంతో మీసాలు మెలిపెట్టుకున్నాడు ఎర్ర టోపీ!

* * *

ఆ మరుచటి రోజు చంద్రం నాలుగైదుసార్లు కోమటి దుకాణాని కన్నాడు, స్టేషనుకు వెళ్ళి పేపరన్నాడు, పొలానికెళ్ళి ఏదో విషయమన్నాడు, మరేదో అన్నాడు — మొత్తంమీద వాళ్ళల్లో ఒకడ్ని తనకూడా తిప్పుకుంటూనే ఉన్నాడు! ఆ సాయంత్రం మళ్ళీ బయటకు వచ్చాడు చంద్రం! చంద్రం కావాలని చేస్తున్నాడని వాళ్ళూ గ్రహించారు! ఎలాగో మన కళ్ళు కప్పి ఏ మందులు తేవటానికో అతను ప్లాను వేస్తున్నాడని వాళ్ళు అనుమానిస్తూనే ఉన్నారు. అతన్ని ఎలాగయినాసరే బాగా ఏడ్పించాలని వాళ్ళకూ మనసులో గట్టి పంతం! అందుకే గట్టిగా అడిగాడు.

"మళ్ళీ ఎక్కడికి?"

"కాలువగట్టుకి."

"సరే పద" అతనూ బయలుదేరాడు.

"నువ్వెందుకూ? కడగటానికా?" వ్యంగ్యంగా అనేసరికి గడపలో నించున్న మోహన్, ప్రసాదు, కళ్యాణి, దమయంతి అందరూ గట్టిగా నవ్వేసారు అప్పటికి పోలీసువాడికి కూడా అర్థమయినట్లున్నాది! తెల్లబోయాడు మొదట. అంతలోనే ముఖాన్ని కందగడ్డలా చేసుకుని గుర్రుగా చూస్తూ "చూడండి, మిమ్మల్నేం చేస్తానో," అన్నాడు.

"ఏముంది చేయటానికి! మాకు ఏ అపకారమూ జరగకుండానేగా మా యింటికి రాత్రింబగళ్ళూ కాపలా కాస్తున్నావు." ఇంకా ఉడికించాడు చంద్రం

"ఏయ్! నిన్నూ .. నిన్నేం చేస్తానో చూడు!" అతను ఇంకా రెచ్చిపోతున్నాడు.

తిరిగి వీధి అరుగుమీద కూర్చున్నాడు చంద్రం. "సరేనయ్యా, చూస్తూనే ఉంటాను! నేనేమిటి, ఇరుగో — వీళ్ళంతాకూడా చూస్తూనే ఉన్నారు. ఆఁ — ఏంచేస్తావో చెయ్యి."

అతను కావాలని గొడవ పెంచుతూంటే పోలీసువాడికి ఒళ్ళు మండిపోతోంది. అందర్నీ పిలిచాడు అందరూ కలిసి చంద్రాన్ని తన్నాలి, కొట్టాలి అన్నట్లుగా చూస్తూ ఏదో ఒకటి అంటూనే ఉన్నారు. చంద్రమూ సమాధానం చెబుతూనే ఉన్నాడు. వాళ్ళని వెక్కిరిస్తూ, హేళన చేస్తూ, ఉడికిస్తూనే ఉన్నాడు. అలా వాళ్ళతో కాసేపు వాగ్యుద్ధం చేసాక అలసిపోయినవాడిలా అక్కడే అరుగుమీద పడుకున్నాడు. "అబ్బ! నోరంతా నొప్పెట్టిందయ్యా! మీకు నొప్పిగా లేదూ! కాసేపు కూర్చోండి. తర్వాత పోట్లాడుకుందాము."

గడపలో నించున్నవాళ్ళంతా కిసుక్కుమన్నారు. అలాగ అందరూ వీధి గడపలో నించుంటే పోలీసులంతా ఆశ్చర్యపోతున్నారు. "అందరూ లోపలకు పొండి" అరిచాడొకడు.

"మేం వెళ్ళం! మా యిష్టం!"

"మీ యిష్టమా! ఏమిటి మీ యిష్టం! లోపలికి వెళ్తారా, వెళ్ళరా" అంటూ లాఠీకర్రను పైకెత్తి మీదమీదికి వస్తున్నాడు అతను అలా రావటం చూసి అరుగుమీద పడుకుని ఉన్న చంద్రం ఒక్కసారిగా క్రిందకు దూకి ముందుకు పరుగెత్తాడు అతని వెనుక విజిల్సు వేస్తూ పోలీసువాళ్ళూ పరుగు తీసారు వాళ్ళని అట్నుంచి చెరువుమీంచి, పొలాల వరకూ పరుగెత్తించి, చెరువుచుట్టూ నాలుగైదుసార్లు ప్రదక్షిణ చేయించి ఇంటికి తీసుకువచ్చాడు

"చాలా అలసిపోయారుకానీ, ఇహ కాసేపు రెస్టు తీసుకోండి." లోపలకు వెళ్ళి తలుపులు వేసేసుకున్నాడు చంద్రం!

మంచినీళ్ళు తెచ్చిచ్చింది కళ్యాణి

"స్వప్న, రేణు ఏరి?"

"రేణు నా దగ్గర ఉన్నాది" దమయంతి చూపించింది. స్వప్న చంద్రానికి దగ్గరగా వచ్చింది.

"ఎర్రమ్మ ఏది ఒదినా?" గిరిజను అడిగాడు

"నిద్రపోతోంది."

రామ్మోహన్నీ, ప్రసాదునీ చూసి చిన్నగా నవ్వుతూ అడిగాడు.

"బావ వెళ్ళిపోయాడా?"

"ఊఁ — ఈపాటికి చాలా దూరం వెళ్ళిపోయి ఉంటాడు."

"అక్క ఏం చేస్తున్నాది?"

"ఏడుస్తున్నాది." తపేమని సమాధానం చెప్పింది స్వప్న.

"ఏదీ? ఎక్కడ?" గబుక్కున లేచాడు

"ఛ! ఏడవటం దేనికక్కా! ఏడవబోకు! ఏడ్చి ఏమి సాధించగలం చెప్పు! ఏడవబోకు" అంటూ ఎన్నో విధాలుగా అక్కను ఓదార్చుతున్నాడు

'వెంకటరత్నం పరిస్థితి చాలా ప్రమాదంగా ఉన్నదంటారు, ప్రొద్దుట్నించీ వీళ్ళ ప్రవర్తన ఇలాగ ఉంది! ఏమిటేదంతా' అని ఆలోచిస్తూన్న పోలీసులకు 'ఏదో ఉన్నది!' అని అనుమానం వచ్చి లోపలకు వచ్చాడొకడు అదే సమయానికి ఏడుస్తూన్న తారనూ, ఓదార్చుతూన్న చంద్రాన్నీ,

జరిగిన కథ—21 కమ్యూనిస్టు పార్టీ ప్రముఖులలో ఒకడుగా పేరు తెచ్చుకుంటాడు వెంకటరత్నం. ఎవరెన్ని విధాల నచ్చజెప్పినా వినక వెంకటరత్నాన్నే పెళ్ళి చేసుకుంటుంది తార. ప్రకాశం మంత్రివర్గం ఏర్పాటయిన తరువాత కమ్యూనిస్టుపార్టీని నిషేధించింది. తత్ఫలితంగా వెంకట్‌ను పట్టుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తుంటుంది పోలీసుశాఖ. డి. యస్. పి. పళనియప్పన్ పేరు వింటేనే అందరూ వణికిపోతున్నారు. వెంకట్ జ్వరంతో మంచాన పడతాడు. డాక్టర్ రాఘవయ్యగారి మూలంగా కోలుకొంటాడు. మళ్ళీ తన కార్యకలాపాలు కొనసాగించాలని నిర్ణయించుకొంటాడు.

గడపలో నిలబడి దిక్కుముఖాలతో చూస్తున్న అందర్నీ చూసి, బొట్టు టకటకలాడించి వెళ్ళిపోయాడు.

"ఒదిన ఏడవటం కూడా మంచికే జరిగింది" అంటూన్న దమయంతి మాటలకు చిన్నగా నవ్వుకున్నారు.

రామ్మోహన్ గబగబా రెండు దిళ్ళు మంచం మీద పెట్టి దుప్పటిని కప్పాడు. సత్యవతితో అన్నాడు. "అక్కను మేము తీసుకెళ్ళమా ?"

కళ్ళనిండుగా నీళ్ళు తిరుగుతూంటే "అలాగే" అన్నట్లుగా తల ఊపింది. వెంకట్రామయ్యగారు గంభీరంగా ఉండిపోయారు. మౌనంగా పిల్లల్ని దగ్గరకు తీసుకున్నారు.

*   *   *

ఏప్రిల్ 8, 1950 !

వెంకటరత్నాన్ని చూడటానికి పళనియప్పన్ వచ్చాడు. అందరూ ప్రాణాలు బిగపట్టుకుని చూస్తూ ఉన్నారు.

ప్రసాదు, చంద్రం, మోహన్, తారా — అందరూ ప్రయాణమై సిద్ధంగా ఉన్న సమయంలో పళనియప్పన్ వచ్చాడు.

కొంచెంసేపు బయట పోలీసులతో మాట్లాడాడు !

చుట్టూ చూసాడు !

లోపలకు వచ్చాడు !

చంద్రం వంక చూసి "ఎలా ఉంది ?" అని అడిగాడు.

చంద్రం జవాబు చెప్పకుండా అవతలకు వెళ్ళిపోయాడు. ప్రక్కనే ఉన్న మోహన్ భుజంపై తట్టి నవ్వుతూ తారతో అన్నాడు. "ఇప్పటికీ మించిపోయింది లేదు. ఇప్పుడయినా 'తనకు పార్టీతో ఏమీ సంబంధం లేదు ! ఇహ ఆ పార్టీతో కలవను !' అని వ్రాసిస్తే అతడ్ని వదిలేస్తాము ! అంతేకాకుండా మంచి డాక్టర్ని పిల్చి ట్రీట్‌మెంటు ఇప్పించవచ్చు" మోహన్, ప్రసాదు కూడా తిరస్కారంగా చూసి



అవతలకు వెళ్ళారు. తార చూపుల్లో కూడా నిర్లక్ష్యం, అసహ్యం చూచి కోపంగా "హూం — ఎంత పొగరు !" అంటూ గదిలోకి వెళ్ళాడు.

ఖాళీ మంచం బోసిగా వెక్కిరించింది. ఖంగు తిన్నాడు పళనియప్పన్ ! బయట కాపలా కాస్తూన్న పోలీసులు చెప్పటం అతను చాలా సీరియస్ స్థితిలో ఉన్నాడనీ, రెండు రోజుల క్రితం కూడా డాక్టర్ని తీసుకొస్తామంటే ఒప్పుకోలేదనీ చెప్పి ఇవ్వాళో, రేపో తప్పకుండా చచ్చిపోతాడనికూడా అన్నారు.

ఇంట్లోవాళ్ళ విచారవదనాలు చూసికూడా 'నిజమే కాబోలు !' అనుకున్నాడు

"కాని — మరి, ఏడీ ?"

గబుక్కున బయటకు వచ్చాడు.

"వెంకటరత్నం ఏడి ?" ఖంగున అడిగాడు పళనియప్పన్.

ఎవ్వరూ మాట్లాడలేదు.

'చచ్చిపోయాడా ?' అనుకున్నాడు క్షణంసేపు ఊహూం — చస్తే బయట డ్యూటీలో ఉన్న పోలీసు లకు తెలియకుండా ఎలా కాలుస్తారు అనుకున్నాడు మళ్ళీ.

అందుకే ఆవేశంగా అరిచాడు.

"చెప్పండి. ఏమయ్యాడు వెంకటరత్నం ?" ఊరంతా మార్మ్రోగేలా గర్జించాడు

నిజంగానే ఆ సంధ్యా సమయంలో అతని గర్జింపుకు బయట ఉన్న పోలీసులతోసహా, చుట్టు ప్రక్కల ఇళ్ళలోనివాళ్ళు కూడా హడలిపోయారు

"పారిపోయాడు !" తాపీగా జవాబిచ్చాడు మోహన్

"ఎపుడు ?" అసహనంగా అరిచాడు పళనియప్పన్.

"పారిపోయేవాడు చెప్పిపోతాడా ?" వ్యంగ్యంగా అన్నాడు చంద్రం.

"ఆల్ రైట్ ! ఏ మూల ఉన్నా గాలించగలను ! నా గురినుండి ఎలా తప్పించుకుంటాడో చూస్తాను." కోపంతో, అసహనంతో చంద్రం కాళ్ళమీద ఒక్కటిచ్చి బయటకు పరుగెత్తాడు

పోలీసులందర్నీ బాగా తిట్టాడు. ఒక్క పురుగుని కూడా లోపలకూ, బయటకూ తిరగనీయ వద్దని హెచ్చరించాడు.

క్షణాలలో కలకలం బయలుదేరింది.

"వెంకటరత్నానికి జ్వరం తగ్గి, పోలీసుల కళ్ళల్లో కారం కొట్టి, ఇంట్లోంచి తప్పించుకుని, మళ్ళీ వెళ్ళిపోయాడట !" అనే వార్త సాంబ్రాణి పొగలా ఊరంతా గుప్పుమంది !

* * *

ఏప్రిల్ 10 – 1950 !

చరిత్రలో మరొక మరచిపోలేని, మరపుకురాని రోజు !

సూర్యుడికి భూదేవి అంటే విపరీతమయిన మోజుపుట్టి, ముద్దు పెట్టుకోవటానికి దగ్గరగా వస్తున్నాడో, లేక — భరించలేని ద్వేషంతో, అసహ్యంతో నిప్పులు కురిపిస్తున్నాడో తెలియదుగానీ మొత్తంమీద ఇంట్లోంచి బయటకు వస్తే నిప్పుల మధ్యలో ఉన్నట్లుగా ఉంటున్నాది !

ఇంతటి మండుటెండలను ఇదివరలో ఎపుడూ

తార

చూడలేదని మహాయాతన పడిపోతున్నారు కొంచెం వయసుమళ్ళిన పెద్దలు ! ముక్కుల్లోంచి వేడిగాలులు గుండెల వరకూ దూసుకుపోతున్నాయి !

రాయీ రాయీ రాసుకుంటే నిప్పు రావటం సహజం ! కానీ ఈ వేసవిని చూస్తుంటే గాలీ గాలీ ఒరుసుకున్నా నిప్పు పుట్టేటట్లుంది ! అలాంటి ఎండల్లో ఉన్నట్లుండి గుడిసెల మధ్యలోంచి నిప్పు రవ్వలు బయటకు వచ్చాయి ! ఆ సమయంలో మగవాళ్ళంతా పనుల్లో ఉన్నారు ! ఆడవాళ్ళూ, పసిపిల్లలూ, ముసలివాళ్ళూ మాత్రం ఇళ్ళల్లో నిద్ర పోతున్నారు. అలాటి సమయంలో జరిగింది ఆ దుర్ఘటన ! అగ్నిహోత్రుడు అతి భయంకరంగా వీరవిహారం చేస్తున్నాడు ! అగ్నిజ్వాలలు అవురావురు మంటూ గుడిసెలన్నిటినీ ఆక్రమించుకుంటున్నాయి ! చుట్టుప్రక్కల రెండు మైళ్ళ వరకూ ఆ సెగ తగులుతూనే ఉంది ! ప్రజల హాహాకారాలతో భూమి దద్దరిల్లిపోతున్నాది ! అసహాయులైన ఆ అబలలు అటూ ఇటూ హడావుడిగా పరుగులు తీస్తున్నారు ! అంతా మండి బూడిదయ్యాక గణగణా గంట మ్రోగించుకుంటూ హడావుడిగా వచ్చి ఆగింది ఫైరింజను !

సుమారుగా మూటయాభై గుడిసెలుంటాయి! పూర్తిగా దగ్ధమైపోయాయి ! అయిదారుగురు ఆ మంటల్లో చిక్కుకుని గాయపడ్డారు ! ఒక ముసలమ్మ మాత్రం ఆ మంటల్లో సజీవంగా దహనమైపోయింది ! అటూ ఇటూ హడావుడిగా పరుగెత్తటంలో ఇద్దరు ముసలివాళ్ళుకూ, నలుగురు పిల్లలకూ కాస్త దెబ్బలు తగిలాయి ! వాళ్ళను గుడివాడ హాస్పిటల్‌కు తీసుకువెళ్ళారు ! మిగిలిన ప్రజలు నెత్తీనోరూ బాదుకుంటూ ఏడుస్తున్నారు !

పాపం ! నిజంగా నిర్భాగ్యులైపోయారు ! వాళ్ళకున్న ఆస్తిపాస్తులు చాలావరకూ ఆ మంటలకు ఆహుతైపోయాయి. మిట్టమధ్యాహ్నంపూట ఇళ్ళల్లో మగవాళ్ళు లేకపోవటమూ, ఉన్నవాళ్ళు విశ్రాంతిగా మేను వాల్చటంతో ఎవరూకూడా సామానులుగానీ, బట్టలుగానీ — వేటినీ కాపాడుకోలేక పోయారు ! చాలా మంది మార్చుకోవటానికి బట్టలూ, ఎండుకోవటానికి పాత్రలూ కూడా లేకుండా నిలబడ్డారు ! తలదాచుకోను జానెడు స్థలం లేకుండాపోయింది ! జనం అంతా అలాగే చెట్లక్రింద కూర్చుని ఏడుస్తున్నారు !

సాయంత్రం అవుతూండగా ఎక్కడిమండో బండిమీద ఆహారం వచ్చింది ! అందర్నీ వరుసగా కూర్చోబెట్టి భోజనాలు పెట్టారు !

ఆ ప్రదేశానికి పోలీసులుగానీ, ఊరి పెద్దలు గానీ — ఎవ్వరూ రాలేదు ! కనీసం కమ్యూనిస్టు లీడర్లయినా రాలేదు !

ఎప్పటి వార్తలు అపుడు వెంకటరత్నానికి అందుతూనే ఉన్నాయి ! భోజనం పంపింది అతనే ! ఆ ఊరి ప్రెసిడెంటుగారి డాబాగానీ, కరణంగారి చావిడిలోగానీ ఒక రెండు రోజులపాటు ఈ పేదలకు ఆశ్రయమివ్వమని ఒక వ్యక్తిని అడగటానికి పంపాడు.

"వీల్లేదు, పొమ్మన్నారు."

కోపంతో హూంకరించాడు వెంకటరత్నం.

* * *

పొడవాటి షేర్వాణీ, పిల్లిగడ్డం, నల్లని కళ్ళద్దాలు, తలమీద కుచ్చుటోపీ, చేతిలో చిన్నది నల్లకర్ర ఉన్న ఒక మార్వాడీ వ్యక్తి చకచకా నడిచి ఆ ఊరి స్కూలు హెడ్మాష్టరు దగ్గరకు వెళ్ళాడు ఆ అభాగ్యులందర్నీ స్కూలులో ఉండనివ్వమన్నాడు !

మాష్టరు ఒప్పుకోలేదు. ఎన్నివిధాల చెప్పినా ఒప్పుకోలేదు. ఆ మార్వాడీ బ్రతిమాలుతూన్న కొద్దీ మాష్టరు ఇంకా ఇంకా బిగదీసుకుపోతున్నాడు. ఇహ అతనికి కోపం వచ్చినట్లుంది. అరుస్తున్నాడు "తోటి మనిషి అంత కష్టంలో ఉంటే మీకు తిండి ఎలా సహిస్తుంది. నిద్రలెలావస్తాయి ! మీకు మానవత్వం లేదా ? ఒక్క పక్షిని కొడితే, మిగిలిన పక్షులన్నీ సానుభూతి చూపిస్తాయే ! నోరులేని ఆ పిట్టలకున్నంత ఆదరణ, ఆప్యాయత కూడా మీకు లేవా? వాటికన్నా హీనమయిన మీ బ్రతుకెందుకూ!" అని అరిచాడు. అప్పటికీ ఒప్పుకోలేదు హెడ్మాష్టరు! ఇహ అతనికి మాష్టరుతో మాటలుచెప్పి ఒప్పించాల్సిన అవసరం కన్పించలేదు ! అందుకే అతన్ని కుర్చీకి కట్టేసి మరీ తాళాలు తీసుకున్నాడు. బయటి తలుపులకు గొళ్ళెం పెట్టేసి వెళ్ళిపోయాడు

బడి తెరిచాడు !

అందర్నీ అందులోకి చేరిపొమ్మన్నాడు. వాళ్ళకి ఇంకో విషయం కూడా చెప్పాడు. 'రేపు ఉదయానికి కుటుంబానికి ఏభై రూపాయల చొప్పున అందుతాయి. రేపు సాయంత్రానికల్లా మళ్ళీ గుడిసెలు బాగు చేసుకుని బడి ఖాళీ చెయ్యాలి ! తెల్సిందా !" వాళ్ళను మరో సారు హెచ్చరించి వెళ్ళిపోయాడు.

దూరంగా రావి చెట్టుక్రింద నించుని ఉన్న ఒకవ్యక్తి ఇదే చూస్తుండటం మార్వాడీ గ్రహించ లేదు. అయితే అతను చకచకా నడిచి చీకట్లో కలిసిపోతూన్న సమయంలో తన వెనుక ఎవరో నడుస్తూన్న అనుమానం వచ్చి తలత్రిప్పి చూసాడు కానీ, ఎవరూ కనిపించలేదు. కొంచెంసేపు అటూ ఇటూ తచ్చాడి మళ్ళీ ముందుకు సాగిపోయాడు మార్వాడీ !

అతను వెళ్తున్న దారి పోను పోనూ ఇరుకు గానూ, దట్టంగానూ అవుతూన్నట్లుగా మరీ చీకటవు తున్నాది ! ఎటు చూసినా నల్లని చీకటి! ఆ చీకట్లో ఆ వ్యక్తి అంత చకచకా నడవటం చూస్తే చాలా కాలంగా అతనికి అది అలవాటయిన ప్రదేశం అని స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది ! కాళ్ళక్రింద గలగలలు మొదలయ్యాయి ! ఆ శబ్దాన్నిబట్టి అవన్నీ ఎండుటాకులు అని తెలుస్తున్నాది ! అయితే ఆ ఆకులమీద పది అడుగులు వేసిన ఆ వ్యక్తి ఠక్కున ఆగిపోయాడు. దానికారణం — వెనుక కూడా గలగలమని శబ్దం రావడమే ! ముందర నడుస్తూన్న మార్వాడీ వ్యక్తి చాలా జాగ్రత్తగా నడిచి ఒక చెట్టు ప్రక్కకు తప్పుకున్నాడు ! వెనుక కూడా ఇపుడు ఎలాటి అలికిడీ లేదు ! ఆశ్చర్యపోయాడతను ! కాని, వెనుక 'ఎవరో ఉన్నారు !' అనేది మాత్రం ఖచ్చితం అనుకున్నాడతను. అందుకే ముందరకు వెళ్ళకుండా ఆ చెట్టుకి ఆనుకుని అక్కడే ఉండిపోయాడు. కళ్ళు చిట్లించి ఎవరయినా కనిపిస్తారేమోనని పరీక్షగా

స్టైలుగా



అవును, మీరు కూడా స్టైలుగా, అందంగా
వుండగలరు. మాంషియర్ టెరీన్*
కాటన్ సూటింగ్‌లు మరియు దావరీన్ టెరీన్
కాటన్ షర్టింగ్‌లలో—సల్వార్-కమీజ్
సూట్స్‌కు కూడా అనువైనవి. కనులకు ఇంపైన
రంగులు. చక్కటి మడత. అందుబాటైన ధర.

దావణగేరె
ఫ్యాషన్ వస్త్రములు.

ది దావణగేరె కాటన్ మిల్స్ లిమిటెడ్,
హనుమంతప్ప బిల్డింగ్స్, చిత్రదుర్గ రోడ్, దావణగేరె-577 002
షో రూమ్: కావేరి భవన్, బెంగళూరు-560 009.
దాజిబాన్ పేట్, హుబ్లి 580 020. చిత్ర దుర్గా రోడ్, దావణగేరె 577 002.

*టెరీన్— కాలికో వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

TA/DCM/C/3/TEL

చూసాడు. కాని, అతనికి ఆ చీకట్లో ఏమీ కన్పించ లేదు ! ఊపిరి బిగపట్టి నిలబడ్డాడతను ! ఎక్కడా ఏ అలికిడీలేదు. అతి నిశ్శబ్దంగా ఉన్నది. ఆ సమయంలో ఆ నిశ్శబ్దం అతి భయంకరంగా ఉన్నది! అలా నిలబడిన ఆ మార్వాడీకి చాలా అలసటగానూ, నీరసంగానూ ఉన్పించింది. అలాగ అయిదు నిమిషాలు గడిచాయి !

ఇంతలో ఉన్నట్లుండి మళ్ళీ శబ్దం మొదలైంది! తల వెనక్కువాల్చి కళ్ళు మూసుకుని ఉన్న మార్వాడీ చటుక్కున తలఎత్తి కళ్ళు చిట్లించి తీక్షణంగా, ఎవరో కనిపెట్టాలి అన్నట్లుగా చూసాడు ! ఎండిన ఆకుల గలగలలు ఏదో చెప్పాలనీ, చెప్పలేక తాపత్రయ పడుతూన్నట్లుగానూ ఉంది ! ఆ శబ్దం చాలా దగ్గరకు వస్తున్నాది !

ఉన్నట్లుండి ఒక చిన్న వెలుతురు వెలిగి ఆరిపోయింది. ఆ వెంటనే మార్వాడీ వ్యక్తి కూడా టార్చిలైటు వెలిగించి వెంటనే తీసేసాడు ! టక్ టక్‌మని మూడుసార్లు శబ్దం విన్పించగానే బదులు శబ్దం చేసాడా వ్యక్తి ! తర్వాత మెల్లని స్వరాన 'వెంకట్' అని పిలవటం వినిపించింది.

"ఊఁ —" అని జవాబు ఇస్తూ చెట్టు చాటునించీ ఇవతలకు వచ్చాడా వ్యక్తి.

"ఇక్కడే కూర్చుందామా ?" అన్నాడతను – అదే – వెంకట్ !

"కొంచెం పైకి వెళ్తే మంచిది కదూ !"

"ఇహ నేను నడవలేను." చాలా అలసటగా జవాబిచ్చాడు వెంకట్.

ఆ వచ్చింది ఎనిమిదిమందిదాకా ఉన్నారు. వాళ్ళు చకచకా కొంత స్థలాన్ని శుభ్రం చేసారు. బాగ్‌లోంచీ ఒక కొవ్వొత్తి తీసి వెలిగించి మధ్యలో పెట్టారు. పండ్లూ, బిస్కెట్లూ, మంచినీళ్ళూ తీసారు.

ఇపుడిపుడే పెద్ద జబ్బునుండి కోలుకుంటున్నాడేమో – వెంకట్ చాలా బలహీనంగా ఉన్నాడు. అందుకే అలసట అనేదే తెలియని వెంకట్ అలసటగా కూర్చుని నీరసంగా గడ్డాన్ని తీసి క్రింద పడేసి టోపీ తీసాడు.

"నువ్వు ఈ వేషంలో అచ్చు మార్వాడీలాగే ఉన్నావు ! బాగున్నావు ! నిన్ను మేమే గుర్తుపట్ట లేకపోయాము"

టోపీ క్రిందపెట్టి, కోటు కూడా తీసేసాడు.

వివరీతంగా ఉన్న వడగాల్పులకు ఉక్కిరిబిక్కిరి అయిపోయిన శరీరాలకు చెట్లమీంచీ వస్తూన్న చల్లటిగాలి తగిలి హాయిగా ఉందనిపిస్తున్నాది !

గ్లాసు ఎత్తి మంచినీళ్ళు నోట్లో పోసుకుంటున్నాడు వెంకట్ !

అంతే !

అతి ప్రశాంతంగా ఉన్న ఆ సమయంలో ఉన్నట్లుండి పిస్టల్ పేలిన చప్పుడు ! ఏ వైపు నుండి వచ్చిందో ఒక తుపాకి గుండు వేగంగా దూసుకువచ్చి అతని గొంతును చీల్చుకుంటూ వెళ్ళిపోయింది !

గీరగా అరిచాడు వెంకట్ ! అతని చేతిలోని గ్లాసు క్రింద పడిపోయింది !

కెవ్వుమని అరిచారంతా !

తా ర

చెట్లమీద ప్రశాంతంగా నిద్రపోతూన్న పక్షులన్నీ ఒక్కసారిగా లేచి కలకలం ప్రారంభించాయి!

ఒక్కళ్ళు కూడా అతడ్ని వదిలి పారిపోలేదు ! ఆ సమయంలో వాళ్ళకు ప్రాణభయం అనేదే తెలియ లేదు ! అసలేమీ తెలియటంలేదు ! ఒక్కటే సత్యం ! ఒక్కటే నిత్యం ! అదే – రక్తపు ధారల్లో ఒరిగి పోతూన్న వెంకట్ ! అందరూ అతడ్ని పొదివి పట్టుకున్నారు ! అతని చేయి పైకి లేచి గుప్పిట మూసుకుంది ! అతి ప్రయత్నంమీద ఒక్కొక్క అక్షరమే ఒత్తి పలుకుతూ అన్నాడు "విప్లవం వర్ధిల్లాలి !"

చీలిపోయిన ఆ గొంతు ఎలా పలికిందో అతనికే తెలియాలి ! అతనిలోని జీవశక్తి ఆ ప్రదేశమంతా మారుమ్రోగేలా 'విప్లవం వర్ధిల్లాలి ! విప్లవం వర్ధిల్లాలి !! విప్లవం వర్ధిల్లాలి !!!' అంటూ ప్రతి చెట్టుకూ, ప్రతి పక్షికీ చెబుతూ నీలినీలి మేఘాల వైపుకు పయనిస్తోంది !

డెమొక్రసీ

చదువులు
పదవులకు
ఒదుగుతూ
సలహాలు !

పదవులు
సేవలకు
సెదవి
సహాయాలు !

కాదామనది
ప్రపంచానికి పెద్ద
"డెమొక్రసీ"
బ్యూరోక్రసీ బాబుల
"బాబ్రాక్రసీ" !

— పిప్పళ్ల సూర్యప్రకాశరావు

పగతీర్చుకున్నట్లుగా వికటంగా నవ్వుతూ ముందుకు వచ్చాడు డి. ఎస్. పి. పళనియప్పన్!

అంత బందోబస్తుగా కాపలా ఉంచిన ఇంట్లోంచి వెంకటరత్నం తప్పించుకున్నాడనే విషయం పళనియప్పన్‌ని తొడ చరిచి మరీ సవాలు చేసినట్లుగా ఉంది ! పిచ్చికోపంతో అతడు వెర్రివాడే అయ్యాడు ! వెంకటరత్నాన్ని కాల్చి చంపేసేవరకూ 'అన్నం ముట్టను' అని ప్రతిజ్ఞ చేసి మరీ బయలు దేరాడు ! నిన్నటి రోజంతా కాళ్ళకు చక్రాలు కట్టుకున్నట్లుగా వెతుకుతూనే ఉన్నాడు! ఉహూఁ– ఏమీ ప్రయోజనం లేకపోయింది ! ఇంక ఈ వెతకటం ఉత్త మూర్ఖత్వం అనుకుని – ఏదో ఒకటి 'పేద ప్రజలు కష్టపడే విషయం' జరిగితేగానీ అతడు బయటకు రాడు అనుకున్నాడు. అందుకే పనిగట్టుకుని మరీ మిట్టమధ్యాహ్నంపూట ఇళ్ళు తగలపెట్టించాడు ! వేషం మార్చి దూరంగా నిలబడి చూస్తూనే ఉన్నాడు పళనియప్పన్ !

వెంకటరత్నం రాలేదు ! ఎవరెవరో వస్తున్నారు! వాళ్ళను ఆదుకుంటూనే ఉన్నారు ! వాళ్ళ అవసరాలు తీరిపోతూనే ఉన్నాయి !

డామిట్ ! ఒక బాధ్యత గల ప్రభుత్వ అధికారి అయ్యుండీ ప్రజల గుడిసెలను కాల్పించాడు ! కేవలం వెంకట్ కోసం ! అయినా అతడు దొరక లేదు ! ఆ వచ్చినవాళ్ళను వేయి కళ్ళతో, పరీక్షగా చూస్తూనే ఉన్నాడు ! కానీ – వెంకట్ జాడ మాత్రం లేదు !

ఆకలితో, ఆవేశంతో, కోపంతో, పట్టుదలతో– ఉడికిపోతున్నాడు పళనియప్పన్ !

సాయంకాలం అయ్యాక ఒక మార్వాడీ హెడ్‌మాస్టరింటికి వెళ్ళటం చూసాడు! ఐతే అతడ్ని వెంకట్‌గా పోల్చనూలేదు; అనుమానించనూ లేదు ! కాని, అతను మాస్టరింటినుంచి బయటకు వచ్చాక తలుపులువేసి గొళ్ళెం పెట్టటం చూసి అతడికి అనుమానం వచ్చింది. ఇంక ఆ తర్వాత తాళాలు తీయటంలోనూ, వాళ్ళను లోపలకు పంపటంలోనూ, వాళ్ళను హెచ్చరించటంలోనూ అతను చూపించే చురుకుదనం, ఆ మాటల్లో వినిపించుతూన్న గంభీరతా – అతన్నీ, అతని అనుమానాన్నీ మరింతగా పెంచాయి ! అందుకే అతడ్ని వెంబడించాడు ! అప్పటివరకూ ఎంతమంది వచ్చివెళ్తున్నా అతడు మాత్రం ఆ ప్రదేశం వదిలిపోలేదు ! ఏదో ఒక సమయంలో 'వెంకట్ తప్పకుండా ఆ ప్రదేశానికి వస్తాడు' అనే నమ్మకంతో అక్కడే కాపువేసాడు.

అతడే అని నిర్ధారణ అయిన వెంటనే మొదట అతడ్ని అరెస్టు చేద్దామనుకున్నాడు ! కాని 'పులిని తాడుతో కట్టేయాలనుకోవటం కంటే కాల్చి పారేయటం ఉత్తమం ! అంతేకాదు తన ఉద్యోగానికి, తన జీవితానికే ఒక 'సవాలు'గా నిలుచున్న వెంకట్ తప్పించుకునే పద్ధతులూ, దొరకని విధానమూ గుర్తుకొచ్చాయి ! తన ప్రతిజ్ఞ గుర్తుకొచ్చింది !

అంతే ! కోపంతో, కసితో - కాల్చేసాడు !

వెంకట్ మరణం అతడి అనుచరులలోని రక్తాన్ని ఉప్పొంగించింది ! ఆ కోపం అంతా ఇంతా కాదు ! వరద గోదావరిలా విజృంభించింది.


"దొంగచాటుగా కాల్చి చంపావుటరా పిరికి వెధవా" అంటూ అతడ్ని పట్టుకున్నారు ! వాళ్ళల్లో ప్రజ్వరిల్లుతూన్న కోపానికి చిహ్నంగా, వాళ్ళకు ప్రాణమైన వెంకట్‌ను కాల్చి చంపేసాడనే పగకు ప్రతీకారంగా ఆ "డి.ఎస్.పి. పళనియప్పన్"ని ఆనవాలు పట్టటానికికూడా వీలుకాకుండా ముక్కలు ముక్కలుగా నరికేసారు ! అక్కడే, ఆ చెట్లమధ్య లోనే అలాగే వదిలేసారు !

ఎంతోమందిని నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపేసిన డి. ఎస్. పి.... తన చరిత్రను దిక్కులేనివాడిలా నామరూపాలు లేకుండా ముగించుకున్నాడు !

(ఇంకా వుంది)

మిల్క్ మెయిడ్

రుచికరమైన పాల తయారీకి



కావలసిన విధంగా
రుచికరమైన తీయని
పాలను తయారు
చేసుకున్న తర్వాత,
ఆ పాలతో మీరు పాయసం,
మిల్క్ షేక్ రాజ్‌భోగ్, బర్ఫీ
లాంటి నోరూరించే రుచికర
మైన తీపి తినుబండారాల్ని
తయారుచేసుకోండి.
మిల్క్ మెయిడ్‌లో
తీపి వున్నది. మీకు
పంచదార ఖర్చు కలసివస్తుంది
కూడ.

అతి రుచికరమైన
పాలకోసం 3 అనువైన
పద్ధతులు :

1. 400 గ్రా. మిల్కుమెయిడ్ డబ్బాను తెరవండి



2. అందులో వున్నదాన్ని పెద్ద పాత్రలో పోయండి.



3. ఖాళీ అయిన మిల్కుమెయిడ్ డబ్బాతో కొలిచి 3-4 రెట్లు మీ రుచిని అనుసరించి నీళ్ళు కలపండి బాగా కలపండి. అత్యంత రుచికరమైన తీయని పాలు మీకు లభిస్తాయి.



ఇప్పుడు చెప్పినట్లు కలిపిన పాలు
వంట పదార్థములు చేయడానికిని
మరియు సాధారణ వాడకమునకు
మాత్రమే.

మధురమైన రుచులలో ఒక సొగసైన మార్పు

మిల్క్ మెయిడ్

CAS-384 TE B

ఊహాల ఉయ్యాల - 6

రంగుల బొమ్మల కథ — బాపు



(ఇంకా ఉంది)

శాలాక్షుని డైరీ

ఎంత ఊరేగింపు !

వెటరినరీ డాక్టర్లు అంతా చేరి బెంగుళూరులో కుక్కలను, పిల్లులను, ఆవులను, గేదెలను వూరేగింపుగా తిప్పి నేరుగా ముఖ్యమంత్రి గారి ఆఫీసుకు వెళ్లారట పటాలంతో. అక్కడి వారంతా చేరి (డాక్టర్లు మాత్రమే బాబూ) తమకు ఎం. బి. బి. ఎస్. డాక్టర్లతో సమానమయిన వేతనాలు యిచ్చి తీరాలని ఒక విన్నపం సమర్పించారట. ఇటువంటి వూరేగింపు లోగడ ఎక్కడా జరిగినట్లు లేదు అన్నది ప్రెస్.

రెండుసార్లు చచ్చిన మనిషి !

గోరక్‌పూర్‌లో 90 ఏళ్ల సేవాసింగ్ అనే వో వృద్ధుడు ఒళ్లు బాగు లేక, ఆసుపత్రిలో చేరితే, డాక్టరు పెదిమ విరిచి, మీ పేషెంట్ చచ్చిపోయాడు అని చెప్పారట. దాంతో ఆయనకు అయినవారంతా చేరి శవాన్ని యింటికి తీసుకువచ్చి, కర్మకాండ ఆరంభించి శవంమీద నీళ్లు గుమ్మరించేసరికి ఆ సేవాసింగ్ కళ్లు తెరిచి నీళ్లు ఆపమని సౌంజ్ఞ చేసి, ఎదుటున్న వారితో ఏమిటీ రాద్ధాంతం అని ప్రశ్నించి, కళ్లుమూసుకుని, నిట్టూర్చాడట. దాంతో చూపరులంతా ఆశ్చర్యపడి తేరుకుని డాక్టరును తీసుకొచ్చారట. ఆ డాక్టరాయన్ని పునః పరిశీలించి, ఈసారీయన పూర్తిగా చనిపోయాడు అన్నారట— బాగ్బాగు.

సెలైన్ బదులు కిరోసిన్ !

1982 జనవరి 26వ తేదీన 25 ఏళ్ల సయ్యిదాఖాతున్ అనే ఆమె కలకత్తాలోని వో ప్రభుత్వ ఆసుపత్రిలో కడుపు నొప్పి బాధతో చేరిందట. ఆమెకు డాక్టర్లు ఆపరేషను చేసి, బెడ్‌కు పంపి, సెలైన్ వాటర్ కనెక్ట్ చేశారట. మర్నాడు తెల్లవారు ఝామున డ్యూటీలోకి వచ్చిన నర్సు కిరసనాయిలు వాసనొస్తోందేమిటి అని ఆశ్చర్యపోయి చూస్తే, ఆ సయ్యిదాకు ఎక్కించేది సెలైన్ కాదని, కిరోసిననీ తేలిందట. సయ్యిదా చనిపోయి ఉన్నదట. పోస్ట్‌మార్టమ్ రిపోర్టులో ఆమె శరీరంలోపల కిరోసిన్ వాసన ఉన్నట్లు రాశాడట ఆ పని చేసిన డాక్టరు.

బెంగుళూరులో దొంగతనాలు !

బెంగుళూరునగరంలోనే దోపిడీలు ఎక్కువయిపోయాయట. ఫిబ్రవరి 24 అర్ధరాత్రి రెండున్నర గంటలకు కోరమంగల్ లే—అవుట్‌లోని వి. ఎం. జోషి అనే ఆయన ఇంటి మీద వో అర డజను మంది ఆగంతకులు పడి, ఆయన్ను చితుకబాది నగానట్రా, డబ్బూ దస్కం ఎత్తుకుపోయారట. మూడు గంటల ప్రాంతంలో ఆ పక్కింటి లక్ష్మినారాయణన్ ఇంటిమీద పడి దోచుకుపోయారట. ఇందిరానగర్‌లో 25వ తేదీ అర్ధరాత్రి 2—30 లకు ఇంకొకాయన ఇంటి మీద పడి, ఇదే విధంగా దోచుకున్నారట. 26వ తేదీన పోలీసు కమిషనరు ఈ సందర్భంగా అరెస్ట్ చేసిన వో ఇద్దరు వ్యక్తులతో మాట్లాడుతూన్న సమయంలో బ్యాపనహళ్లి అనే చోట యిదే విధంగా ఇంకో దోపిడీ జరిగిందట. ప్రతి అయిదు వందల మందికి ఒక పోలీసు లెక్కన తన వద్ద బలగం ఉందని కమిషనర్ నిజాముద్దీన్ అన్నారట. మార్చి 15వ తేదీన అదే పద్ధతిలో విశ్వనాధరావు అనే ఆయన ఇంట్లో దోపిడీ జరిగినట్లు పోలీసులకు చెప్తే వారాయనకో ఎర్రని ప్లాస్టిక్ విజిలు యిచ్చి, ఈసారి అనుమానింపదగినవారొస్తే మీరీ విజిలు పూదండి. మేం వస్తాం అన్నారట. మూడు కిలో మీటర్ల దూరములో ఉన్న పోలీసుస్టేషనుకి విజిలువినపడుతుందా! ఇదే రకం జోకో నాకర్థం కావడంలేదు'' అని శ్రీ విశ్వనాధరావు వాపోయారట.

నటి శ్రీదేవి తీరని కోరిక !

తనకన్ని కోరికలూ తీరాయిగానీ, నటుడు ఎం. జి. రామచంద్రన్‌తో సినిమాలో హీరోయిన్ వేషం వేయాలన్న కోర్కె మాత్రం తీరలేదని, తాను పెద్దయి, హీరోయినుస్థాయికు ఎదిగేలోగా ఎం.జి. ఆర్. సినిమాలు వదిలి, చీఫ్ మినిష్టరయిపోయారని నటి శ్రీదేవి అన్నారట.

లాడ్జిగా మారిన పశువుల ఆసుపత్రి !


పాట్నాలోని "సబ్జిబాగ్ పశు చికిత్సాలయం" అనే వెటరినరి ఆసుపత్రిలోని కాపలాదారులు, అధికారులూ చేరి ఆ ఆసుపత్రిలోని గదులను అద్దెకిచ్చి ఎంచక్కా లాడ్జి మాదిరి నడుపుతూ ఆదాయం సంపాదిస్తున్నారట. అయ్యో! మీ రెక్కడుంటున్నారంటే కుక్కల వార్డులోనో, ఆవులవార్డులోనో చెప్తున్నారట అక్కడుంటున్న వారు.

పాము చర్మాల దొంగ రవాణా !

ఫిబ్రవరి 11వ తేదీన కలకత్తా డైరెక్టరేట్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజన్స్ విభాగానికి చెందిన డిప్యూటీ డైరెక్టరు మిస్టర్ టి. కె. లహరి అనే ఆయన తన పటాలంతో కలకత్తారేవుకు పరుగెట్టి, జాలా పాయిటియర్స్ అనే ఫ్రెంచి వోడలో ఎక్కించబోతున్న కొన్ని సరుకులను సోదా చేసేసరికి 40 లక్షల విలువ చేసే డెబ్బయి వేల పాము చర్మాలు దొరికాయట. ఇవి జపాను ఇటలీ దేశాలలో చేతి సంచులు, చెప్పులు, బట్టలకు అంచులు వేయ ఉపయోగిస్తున్నారట. ఈశ్వరా


ఎం. జి. ఆర్. కొత్త రికార్డు !

తమిళనాడు ముఖ్యమంత్రిని ఎం. జి. రామచంద్రన్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో వో సందర్భంలో వో ప్రశ్నకు సమాధానం చెబుతూ ఏడు గంటల పది నిముషాలు మాట్లాడి, లోగడ తన రికార్డును తానేబద్దలు కొట్టుకున్నారట. 1979 లో తన మంత్రి సభ మీద అవిశ్వాస తీర్మానానికి సమాధానం చెబుతూ ఫిబ్రవరి (1979) 26వ తేదీ ఆరుగంటల మూడు నిముషాలు మాట్లాడారట. ఇప్పుడు ఏడు గంటల పది నిముషాలు— వల్లాయిరుక్కు.



కుక్కబుద్ధి

నందం రామారావు



జగన్నాథం ప్రొద్దుటనుంచీ చిరాగ్గానే వున్నాడు జగన్నాథం చిరాకుపడుతుంటే ఆయన వెంటవున్న గుమాస్తా శంకరయ్య గడగడలాడి పోతున్నాడు! "శంకరయ్యా! ఒక్కపనీ కాలేదు" అన్నాడు జగన్నాథం స్టేషన్ ముందు జట్కా దిగుతూ

"చిత్తం... చిత్తం..." అన్నాడు శంకరయ్య వినయంగా

"ఏమిటోనోయ్ ఒక్కో రోజింతే ఈ దిక్కుమాలిన పల్లెటూరి ప్రయాణం పెట్టుకున్నప్పుడే అనుకున్నాను— ఏం పనవుతుందో వని! ఆఖరికి అట్లాగే అయింది. పొలాల బేరం కుదరలేదు దానికితోడు కారు చెడిపోయింది. ఛీ! ఛీ! ఈ వెధవ జట్కా, ఈ రైలు ప్రయాణం తప్పలేదు!"

విసుక్కుంటూ స్టేషను అనబడే ఒక రేకుల షెడ్డులోకి నడిచారు జగన్నాథం.

ఆయన కుడి చేతిలో వెండి పిడి వేసిన బెత్తం, ఎడమ చేతిలో కుక్క గొలుసూ వున్నాయి ఆ గొలుసు చివర గోధుమరంగులో తోడేలులా భయంకరంగా వున్న కుక్కవుంది.

శంకరయ్య గబగబా ముందు వెళ్లి ఆ షెడ్డులో వున్న ఒకే ఒక సిమెంటు బెంచిని తుండుతో తుడిచాడు

"అయ్యగారూ! తమరిక్కడ కూర్చోండి బండి ఎన్ని గంటలకో కనుక్కొస్తాను" అని వెళ్లాడు శంకరయ్య

జగన్నాథం ఆ బెంచీమీద ఠీవిగా కూర్చున్నాడు శంకరయ్య ఐదు నిముషాల్లో తిరిగొచ్చి— "అయ్యగారూ! బండి ఇప్పుడప్పుడే రాదుటండీ" అన్నాడు.

"ఎందుకని? లేటా?"

"అక్కడెక్కడో పట్టాలు తొలిగాయటండీ అందుచేత బండి ఎప్పుడొస్తుందో తెలియదన్నాడు"

"ఎవరు చెప్పారు?" జగన్నాథం కనుబొమలు కోపంతో ముడవడ్డాయి.

"స్టేషనుమాస్టరు గది తాళం వేసుందండీ అక్కడున్న పోర్టరు చెప్పాడు"

జగన్నాథానికి కోపం, విసుగూ ఎక్కువయ్యాయి కాని, ఎవరిమీద తన కోపం చూపించాలో తెలియలేదు!

"అయ్యగారూ! పోనీ .. వూళ్ళోకి పోదామంటారా!" శంకరయ్య జగన్నాథం ముఖంలోకి భయం భయంగా చూస్తూ అడిగాడు

ఆ మాటకి జగన్నాథం మండిపడుతూ—

"మళ్ళీ వూళ్ళోకా? రెండు మైళ్ళు వెళ్ళాలి అందులోనూ ఆ వెధవ జట్కా బండిలో. ఎందుగ్గానీ, రైలు వచ్చేవరకూ ఇక్కడే తగలడదాం"

"చిత్తం" అంటూ చేతులు కట్టుకుని ప్రక్కగా నిలబడ్డాడు శంకరయ్య.

టైము ఆరు దాటింది

చలికాలం కావడం వలన తొందరగానే చీకటి పడింది. చుట్టూ అడివిలా వుంది. చెట్లు జుట్లు విరబోసుకున్న దెయ్యాల్లా

వారికి చాలినంత లభిస్తున్నదని మీరు గట్టిగా చెప్పగలరా?





"మా డాక్టరుగారు హార్లిక్స్‌ను సిఫారసు చేసినప్పటినించి మా కుటుంబమంతా రోజూ హార్లిక్స్ తీసుకునేట్టు అలవాటు చేశాను
మీరు కూడా మీ కుటుంబానికి హార్లిక్స్ ఇస్తున్నారా?"


చాలా మంది తల్లులు తమ తమ ఆహార పదార్థాలలో ఆరోగ్యానికి ఏది మంచిదో అది చాలినంత లభిస్తుందో లేదో స్పష్టంగా చెప్పలేరు

అందుచేతనే వారు హార్లిక్స్‌ను నమ్ముకున్నారు

హార్లిక్స్ రోజూ క్రమం తప్పకుండా తీసుకున్నట్టయితే మీ కుటుంబానికి పుష్టికరమైన సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుంది

ఎందుచేతనంటే, చిక్కటి పాలు మాల్టెడ్ బార్లీ గోధుమ పుష్కలంగా హార్లిక్స్‌లో ఉన్నాయి అవే ప్రధాన పోషకాహారానికి మూలం

హార్లిక్స్‌ను నిత్యం తీసుకోవటం ఎంతో మంచిది మీ మనసులోని అన్ని చింతలనూ తొలగిస్తుంది



హార్లిక్స్-మంచి పుష్టికరమైనది

HTD-HMM-7033

వున్నాయి. చెట్ల సందుల్లోంచి గాలివీస్తుంటే విశాదేవి ఈ పాడు లోకంలోకి ఏందుకొచ్చానా అని ఏడుస్తున్నట్లుగా వుంది!

ఈ చీకట్లో ఒంటరిగా ఆ చిన్న స్టేషన్లో కూర్చోవడానికి భయం వేసింది జగన్నాధానికి!

"ఏంచేద్దాం శంకరయ్యా?" అన్నాడు మెల్లగా.

ప్రస్తుతం వున్న ఈ పరిస్థితిలో శంకరయ్య ఒక్కడే తనని ఆదుకునే వ్యక్తిలా కనిపించాడు!

అయ్యగారు అలా మెత్తగా అడిగేసరికి శంకరయ్య పొంగిపోయాడు. మరింత వినయం చూపుతూ– "మీరే చెప్పండయ్యా" అన్నాడు.

జగన్నాధం ఆలోచనలో పడ్డాడు. వ్యాపారానికి సంబంధించిన అనేక సమస్యలను అవలీలగా పరిష్కరించగలిగిన జగన్నాధానికి ఈ సమస్య విప్పలేని చిక్కుముడిలా కన్పించింది!

విడమ చేతితో కండువా సరిచేసుకుంటున్న వాడల్లా వులిక్కిపడి–

"శంకరయ్యా! రాజా ఏడీ?" అన్నాడు కంగారుగా.

శంకరయ్య కూడా గాబరాగా చుట్టూ చూశాడు.

దశమినాటి చంద్రుడు అక్కడేముస్తాబు చేసుకుని తెరమీద కొస్తున్నాడు.

ఆ వెన్నెల్లో శంకరయ్యకి దూరంగా ఏవో రెండు ఆకారాలు కనిపించాయి!

"చూస్తూనుండండి" అని శంకరయ్య అటుగా వెళ్ళాడు.

అక్కడ రాజా మరో కుక్క కెదురుగా నిలబడి వుంది.

శంకరయ్య బలవంతంగా రాజాని లాక్కొస్తున్నాడు వెంట ఆ కుక్క కూడా పరిగెట్టుకు వస్తోంది!

"ఇదిగోనండి" శంకరయ్య ఆయాసపడుతూ జగన్నాధానికి గొలుసు అందించాడు.

రాజా వెనక్కి చూస్తూ గొలుసులాక్కుంటోంది!

అవతలికుక్క సన్నగా, ఒళ్ళంతా పొడలతో అసహ్యంగా వుంది. అది రాజా దగ్గరకొచ్చి ప్రక్కనే నిలబడింది.

జగన్నాధం ఆ దృశ్యం చూసి మండిపడ్డాడు.

"రాజా" అంటూ అరిచాడు.

కుక్క బుద్ధి

ఆ కేకకు రాజా పిల్లిలా అయిపోయింది!

"ఛీ... ఛీ..." అంటూ అవతలికుక్కను కర్రతో విదిలించాడు.

అది దూరంగా వెళ్ళి నుంచుంది!

చలిగాలి రివ్వున కొడ్తోంది.

శంకరయ్య సూట్ కేస్ లోంచి శాలువాతీసి జగన్నాధానికిచ్చాడు. జగన్నాధం శాలువా కప్పుకున్నాడు. అయినా, చలికి ఆగలేకుండా వున్నాడు.

అది గమనించిన శంకరయ్య–

"అయ్యగారూ! తమకి ఇక్కడ చలిగా ఉన్నట్టుంది. ఈ స్టేషన్ కి అవతలి ప్రక్కన టీ కొట్టు వుంది. అక్కడ కూర్చుంటారా?" అన్నాడు.

తారుమారు!

ఒకనాడు ... అవినీతిపరులు
మనుషుల మధ్య
తులసి వనంలో గంజాయి మొక్కలు...
నేడు ... నీతి పరులు
మనలో ...
తులసి వనంలో గంజాయి మొక్కలు!

– వి.ఎస్. వి. ఆర్. సత్యనారాయణమూర్తి

జగన్నాధానికి ఆ మాట నచ్చింది.

"ఈ చలిలో, ఈ చీకటిలో ఇక్కడ కూర్చుని చేసేదేం వుంది?" అనుకొని లేచి నిలబడ్డాడు జగన్నాధం.

* * *

'టీ స్టాలు' అనబడే పాక ఆ స్టేషన్ కి దగ్గరోనే వుంది. పాకలో చిన్న లాంతరు వెలుగుతోంది.

ముందున్న బల్లమీద గాజుసీసాలున్నాయి. ఆ గాజు సీసాల్లో బిస్కెట్లు, బిళ్ళలు, వక్కపొడి పొట్లాలు, సిగరెట్లు, బీడీలూ వున్నాయి ప్రక్కనే వున్న పళ్ళెంలో బన్ను ముక్కలున్నాయి.

వాటి కెదురుగా ఒక స్త్రీ చిన్న బల్లమీద కూర్చుని వుంది. జగన్నాధాన్ని చూడగానే– లేచి "రండయ్యా" అంటూ ఆహ్వానించి బల్లలు సరిచేసింది.

జగన్నాధం లోపలకొచ్చి బల్లమీద కూర్చున్నాడు. కండువా, చొక్కా సరిచేసుకున్నాడు ఆ కదలికలో వేళ్ళకున్న వుంగరాలు తళ తళ లాడాయి.

వాటిని చూడగానే ఆ స్త్రీ ముఖం కళ కళలాడింది.

ప్రొద్దుట మంచి గంజినీళ్ళకైనా డబ్బులు రాలేదు.

'అయ్యగారు బాగా డబ్బున్నోరిలానే వున్నారు. ఒక రూపాయి డబ్బులన్నా రాకపోతాయా' అని అనుకుని–

"అయ్యగారూ! ఏం కావాలండీ?" అనడిగింది.

"రెండు టీ" అన్నాడు జగన్నాధం.

ఆ స్త్రీ లోపలకెళింది. రెండు నిముషాల్లో రెండు గాజుగ్లాసుల్లో 'టీ' తెచ్చియిచ్చింది.

టీ గ్లాసు తీసుకుంటూ జగన్నాధం ఆమె వేపు చూశాడు.

ఆమెకు దాదాపు ముప్పై ఏళ్ళుంటాయి నల్లగా వుంది ముఖమంతా జిడ్డుగా వుంది దానికితోడు మురికిగావున్న చీర.

"నీ పేరేమిటి?" అనడిగాడు జగన్నాధం.

"రత్తమ్మండి" అంది కొదిగా సిగ్గుపడుతూ.

ఒయ్యారంగా నిలబడి, అలా సిగ్గుపడుతూ చెప్తున్న రత్తమ్మని చూస్తుంటే, ఈ చలిలో వెచ్చని కుంపటి ముందు కూర్చున్నట్టుగా అనిపించింది జగన్నాధానికి!

"ఒక్కదానివే వున్నట్టున్నావే!" అన్నాడు జగన్నాధం ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"ఒక్కదాన్నే ఏంటి బాబూ, మా మావ కూడా వున్నాడు" అంది రత్తమ్మ.

"ఏడి?" అంటూ చుట్టూ చూశాడు జగన్నాధం.

రత్తమ్మ నవ్వింది –

"ఇప్పుడు లేడు బాబూ, పట్నం పోయాడు సరుకులు తేవడానికి. రేపొద్దున వత్తాడు" అంది.

"మరి, నీకు భయంగా లేదా?"

"నా కెందుకు భయం?" రత్తమ్మ కిలకిలా నవ్వింది.

రత్తమ్మ నవ్వు జగన్నాధం గుండెల్లో గుచ్చుకుంది!

"ఒక రొట్టెముక్క ఇటివ్వు" అన్నాడు.

రత్తమ్మ రొట్టెముక్క ఇచ్చి, గ్లాసులు తీసుకుని లోపలకెళ్ళింది.

కుక్క బుద్ధి

జగన్నాథం ఆ రొట్టెను రాజా కందించాడు. కానీ, రాజా దాన్ని అందుకోలేదు !

ఇంతలో బయట మంచి కుక్క అరుపు వినిపించింది. రాజా ఆ అరుపు విని అటు తిరిగి తనూ అరవసాగింది !

జగన్నాథం విసుక్కున్నాడు.

'ఛీ ! కనకపు సింహాసనమున... అన్నట్లు దీనికి ఎన్ని రాజభోగాలు అమర్చినా దీనిబుద్ధి పోనిచ్చుకుంది కాదు. ఆ వెధవ కుక్కతో చేరాలని చూస్తోంది !'

"శంకరయ్యా ! దాన్ని అవతలకు తరిమెయ్" అన్నాడు కోపంగా.

శంకరయ్య లేచి ఆ కుక్కని అవతలకి తరిమొచ్చాడు.

ఈ లోపల రత్తమ్మ లోపల్నుంచొచ్చి బల్లమీద కూర్చుని–

"అయ్యగారూ ! ఏ బండికి పోవాలండీ?" అనడిగింది.

"మా బండి ఎప్పుడొస్తుందో మాకే తెలియదు" అన్నాడు జగన్నాథం.

చల్లనిగాలి రివ్వురివ్వున వీస్తోంది.

ఆ చెక్క బల్లమీద కూర్చోడం జగన్నాథానికి అసౌకర్యంగా వుంది !

రత్తమ్మ లేచి సీసాలు సర్దసాగింది.

జగన్నాథం కళ్ళన్నీ రత్తమ్మ మీదనే వున్నాయి.

అందంగా లేకపోయినా, వంటరిగా వుంది !

శంకరయ్య క్రింద కూర్చునే కునికిపాట్లు పడుతున్నాడు.

వున్నట్టుండి రాజా బిగ్గరగా అరిచింది.

రత్తమ్మతో వూహాలోకాల్లో విహరిస్తున్న జగన్నాథం వులిక్కిపడి తలెత్తి చూశాడు.

ఆ కుక్క మళ్ళీ వచ్చింది !

అది పాకలోకి రావాలని ప్రయత్నిస్తోంది.

రాజా దాని దగ్గరకు వెళ్ళాలని ముందుకురుకుతోంది.

జగన్నాథం కోపంగా కర్ర విసిరాడు.

ఆ కర్ర ఆ కుక్క కాలికి తగలడంతో అది 'ఖుయ్యో' మంటూ అరుస్తూ కుంటుకుంటూ వెళ్ళిపోయింది !

రాజా, ఆ కుక్క వేపు చూస్తూ దీనంగా అరుస్తోంది

"శంకరయ్య లేచివెళ్ళి చేతికర్ర తెచ్చి జగన్నాథానికిచ్చాడు.

"శంకరయ్యా! దీని గోల ఎక్కువగా వుంది" అన్నాడు కోపంగా జగన్నాథం.

శంకరయ్య అవునన్నట్టు తలూపాడు.

రత్తమ్మ లోపలకెళ్ళి తన పక్క వేసుకొచ్చింది.

జగన్నాథం, రత్తమ్మను చూస్తూ ఆవలించాడు.

"అయ్యగారికి నిద్రొస్తున్నట్టుందే"

"ఊఁ" అన్నాడు జగన్నాథం రత్తమ్మ వేపు చూస్తూ.

శంకరయ్య అక్కడ వున్న రెండు బల్లల్ని కలిపాడు. కలిపి దానిమీద బెడ్డింగు పరిచాడు. తనేమో పాక బయట చిన్నబల్ల వేసుకుని దాని మీద పడుకుని ముసుగు పెట్టాడు.

జగన్నాథం బెడింగు మీద కూర్చున్నాడు.

"అయ్యగారూ ! నేను లోపల పడుకుంటాను, ఏదన్నా కావలిస్తే పిలవండి" అని ఒక ఓరచూపు జగన్నాథం మీద విసిరి లోపలకెళ్ళింది రత్తమ్మ

రాజా పాకలో మంచుని వుంది.

జగన్నాథం రాజా మెడలో వున్న గొలుసును రెండు బల్లలకు వేసి గట్టిగా కట్టాడు, అది ఎక్కడికీ వెళ్ళకుండా వుండడానికి.

ఆ కుక్క మళ్ళీ కుంటు కుంటూ వచ్చి పాక బయట ముడుచుకుని కూచుంది రాజాని చూస్తూ

రాజా ఏం చెయ్యలేక ఆ కుక్క వేపు జాలిగా చూసింది !

దాదాపు అరగంట గడిచింది.

జగన్నాథం నెమ్మదిగా లేచాడు అటూ ఇటూ చూశాడు. ఎవరూ చూడ్డంలేదని నిర్ధారించుకుని నెమ్మదిగా రత్తమ్మ పడుకున్న చోటుకెళ్ళాడు.

రత్తమ్మ దగ్గరకెళ్ళిన యజమాని కేసి తీక్షణంగా చూసింది రాజా !


మనిషి జంతువులోంచి వచ్చాడు ఈ సత్యం నిజమైనంత మాత్రాన మనిషి జంతువు కాడు ! మనిషికి జంతువుని మించిన తెలివితేటలున్నాయి, విచక్షణాజ్ఞానం వుంది. ఐతే మనిషి తన ప్రత్యేకతల్ని మరచి జంతువుగా మారినప్పుడు ...ఇదిగో ఇలాగే వుంటుంది !

'జగన్నాథం! నేనింకో 'కుక్క'తో తిరుగుతున్నానని నాది కుక్కబుద్ధి అన్నావ్ బాగానే వుంది. నేనెలాగూ కుక్కనే ! నీకింట్లో అందమైన భార్య వుంది అంతందమైన భార్య నుంచుకుని ఇప్పుడు నువ్వు చేస్తున్న పనేమిటి ? సిగ్గు లేకుండా నీ హోదానూ, నీ వయస్సునీ మరచి రత్తమ్మతో ఈ రాత్రికి గడపాలని వుబలాటపడుతున్నావ్. ఇప్పుడు మరి నిన్నేం అనాలి ? నీకే పేరు పెడితే సరిపోతుంది ?'

భగవంతుడు రాజాకి ఆలోచనా శక్తి, మాట్లాడగలగడం గనుక ఇస్తే పై మాటలు తప్పకుండా జగన్నాథాన్ని నిలదీసి మరీ అడిగేది !

అప్పుడీ సృష్టి మరో రకంగా వుండేది !

ఎంతసేపటికీ యజమాని లోపల్నుంచి రాకపోవడంతో రాజా 'భౌ భౌ' మంటూ అరవసాగింది !



వంటలు



బెంగాలి కిచిడి

వస్తువులు కావలసినవి : సన్న బియ్యం— పావు, పెసరపప్పు — అరపావు, తియ్య గుమ్మడి — 250 గ్రాములు, బంగాళా దుంపలు - 2, పెద్ద ఉల్లిపాయ — 1, పచ్చి బఠానీ గింజలు — కాసిని, క్యారెట్లు —రెండు, కాలీఫ్లవర్ — కాసిని గుత్తులు, మసాలా ఆకులు — 4, మిరియాలు-చెంచా, జీలకఱ్ఱ — చెంచా.

చేయు విధము : ముందు పెసరపప్పు దోరగా కమ్మటి వాసన వచ్చేవరకూ వేయించుకోవాలి పప్పు, బియ్యం కడిగి ఏడెనిమిది పావుల నీళ్ళు పోసి అర చెంచా పసుపు వేసి గ్యాస్‌మీద పెట్టాలి. ఉల్లిపాయలు సన్నగా తరిగి కొద్దిగా నేయివేసి పది నిముషాలు వేయించాలి మిగతా కూరలు ఒక మాదిరి సైజులో తరిగి కూరలు, వేయించిన ఉల్లిపాయ, మసాలా ఆకులు, పప్పుబియ్యం, ఉడుకుపడుతున్నదాంటో వేయాలి జీలకఱ్ఱ, మిరియాలు వేయించి పొడికొట్టి అదికూడా బియ్యంలో వేసి బాగా కలియపెట్టి సన్నటి సెగమీద మధ్య మధ్య కలియపెడు, వుడకనివ్వాలి అన్నం ఇగురుతుండగా తగినంత ఉప్పువేసి కలిపి మూత పెట్టాలి. ఇది ముద్దగా వుండాలి. ఇంకాస్త నీరు తక్కువయితే ఇంకాసిని నీరు పోయవచ్చు. ఇది కూరతో నో, లేక టొమేటో సాస్‌తోనో తింటే బాగుంటుంది. దీనికి మిగతా కూరలు దొరక్కపోయినా ముఖ్యంగా తియ్య గుమ్మడి, ఆలు వేసినా చాలు కూరలు అన్నీ వేస్తే ఇంకాస్త రుచిగా వుంటుంది.

— యం. పి. రాణి

మటరీ

కావలసినవి : మైదాపిండి - రెండున్నర గ్లాసులు, బొంబాయిరవ్వ — ఒకటి నుండి ఒకటింపావు గ్లాసు, డాల్డా — రెండున్నర టేబుల్ స్పూనులు, వాము — 1 టేబుల్ స్పూను, ఉప్పు — తగినంత, రిఫండ్ ఆయిల్ లేక డాల్డా —

చేయు విధానము : మైదాపిండిని, రవ్వని శుభ్రంగా జల్లించుకుని అందులో ఉప్పు, వాము వేసుకోవాలి. డాల్డాని కొద్దిగా కరగనిచ్చి పై పిండిలో వేసి కలుపుకోవలెను. తరువాత నీళ్లుపోసి గట్టిగా పూరీల పిండిలాగ కలపాలి.

కలిపిన ముద్దను చిన్న చిన్న వుండలుగా చేసుకోవాలి. ఒక్కొక్క ఉండని తీసుకుని పూరీలాగ చేసి చేతి గోళ్ళతో గాట్లు పడేటట్లు నొక్కాలి. ఇలా నొక్కడంవలన బాగా పొంగుతాయి. వీటినే మటరీలు అంటారు. మటరీలను మరీ పలచగా చేయకూడదు. రిఫండ్ ఆయిల్ లేక డాల్డా బాగా కాగనిచ్చి మటరీలు వేసి గోధుమరంగు వచ్చే వరకూ వేపాలి. మటరీలు నూనెలో వేసేటప్పుడు మంట ఎక్కువగా ఉండాలి. తరువాత తగ్గించి వేపుకోవాలి, మటరీని చేసేటప్పుడు పిండిగానీ, నూనెకానీ, అద్దుకోవలసిన అవసరం లేదు. చల్లారిన తరువాత డబ్బాలో వేసి మూత పెట్టుకుంటే యెనాళ్లయినా నిలవ వుంటాయి.

— పి. శారద


కాబూలీ చెన్నా


ముందు రోజు చెన్నా శనగలు రెండు కప్పులు తీసుకొని నానపెట్టండి. మరునాటి రోజు వీటిని బాగా కడిగి ఒక గిన్నెలో కొంచెం సోడావేసి ఉడికించాలి. ఈ శనగలను ఇరవై లేక ఇరవై అయిదు నిముషాల వరకు ఉడికించాలి. నీరుల్లిపాయలు మూడు లేక నాలుగు తీసుకొని చిన్న చిన్న ముక్కలుగా చేసుకొని ఉంచుకోవాలి. అల్లం, వెల్లుల్లి, దాల్చించెక్క, లవంగ, ఏలక్కాయలు వీటన్నింటిని కొంచెంకొంచెం తీసుకొని బాగా ముద్దగా నూరుకోవాలి. శనగలు బాగా ఉడికగానే క్రిందకి దించేయాలి అందులో సగం శనగలను బండతోగాని, గరిటతోగాని బాగా ముద్దగా చేయాలి.

పొయ్యిమీద మూకుడు పెట్టి ఒక కప్పుడు నూనెపోసి నీరుల్లి ముక్కలను వేయించాలి. అవి బాగా ఎర్రబడ్డాక, నూరి ఉంచుకున్న మసాలా ముద్దని వేయించాలి. కొంచెం కారం పొడి, పసుపు పొడి, తగినంత ఉప్పు. టమెటో స్లయిసులు కోసి వేయాలి. తరువాత శనగల ముద్దను వేసి కొంతసేపు ఉంచేక (అంటే అయిదు నిముషాలు) మిగతా శనగలను వేయాలి. ఇరవై లేక పదిహేను నిముషాలు అయ్యేక దించేయాలి.

ఇది చపాతీలలోకి బాగుంటుంది. అన్నంలోకి కూడా ఈ కూర చాలా బాగుంటుంది.

— ఎ. పద్మావతి





ఉపవాస ప్రయోజనం


మన పూర్వులు ప్రతినెలా కొన్ని పర్వాలలో ఉపవాసం, కొన్ని రోజులలో ఒంటి పూట భోజనం నియమించారు. ఈ పద్ధతులు శరీరారోగ్యానికి ఎంతో అవసరమని మనకు తెలుసును. వీటిని మనం ఇప్పుడు అంత శ్రద్ధగా ఆచరణలో పెట్టకున్నా పూర్వ సంప్రదాయం పాటించేవారు వీటిని అమలులో ఉంచుతునే ఉన్నారు.


ప్రతిమతంలోనూ ఉపవాసానికి ప్రాముఖ్యం ఉన్నది. హిందువులే కాక మహమ్మదీయులు, క్రైస్తవులు కూడా వీటిని పాటిస్తారు.

మానవులకు ఒకప్పుడు కష్టం, మరొకప్పుడు సుఖం కలుగుతూ ఉంటాయి. ఏ ఒక్కటీ స్థిరంగా నిలిచి వుండదు. ఆప్తమిత్రులకు గాని, బంధువులకు గాని అపాయం జరిగినప్పుడు, అట్టివారు మరణించి నప్పుడు మనకు తిండి మీద బుద్ధిపోదు. ఎంతసేపయినా తిండి లేకుండా ఉంటాము. ఉపవాస మనేది దుఃఖసమయాల్లో అప్రయత్నంగానే జరుగుతూ వుంటుంది. ఆ విధం గానే సంతోష సమయంలోను, పండుగుల లోను, వివాహాది శుభకార్యాలలోను, పిండి వంటలతో భోజనం చేస్తాం. బంధువులను, మిత్రులను ఆహ్వానించి, వారికోసం ఎదురు చూచి, వారు వచ్చాక ఆనందంగా వారితో కలిసి భోజనం చేస్తాం. అందువల్ల సమృద్ధిగా ఉండే భోజనం సంతోషానికి గురుతని గ్రహించ వచ్చును.

తానేదయినా తప్పు పని చేస్తే పాపం సంభవించగలదని గ్రహించ గలిగినవారు ఆ పాపాన్ని పరిహరించడం కోసం ఉపవాసం చెయ్యడం కూడా ఉన్నది. దోష నివృత్తికి ఉపవాసం తగిన సాధనం.

మహనీయులు పరమమైన ప్రయోజనాన్ని పురస్కరించుకొని ఉపవాసం చేస్తారు. దేశ క్షేమం కోసం గాంధీ మహాత్ముడు అప్పుడప్పుడు ఉపవాసం చేసేవాడు. దానివల్ల ఆయన సంకల్పం నెరవేరేది కూడా. కాని, ఇప్పుడు ఇది రాజకీయ సాధనంగా మారి పోయింది. ప్రభుత్వాన్ని గాని, కర్మాగారాలు మున్నగువాటి యాజమాన్యాన్ని గాని బెదిరించ డానికి సాధనంగా తయారయ్యింది. దేశ క్షేమానికి కాకుండా స్వప్రయోజనానికి ఉపవాసం సాధనం కాకూడదు సంకుచిత దృష్టితో ప్రారంభమయ్యే ఈ ఉపవాసం తన విలువను కోలుపోవడం తరచుగా జరుగు తున్నదే! ఏమంటే దీనివల్ల కార్యాన్ని సాధించడం చాలా కష్టం!





ఆప్యాయతకు ఆనకట్ట

పాలగిరి వేణు

"ఎప్పుడొచ్చావోయ్ నరహరీ! విక్కణ్ణించి మాట్లాడుతూంట... ఏంటి వచ్చి మూడురోజు లయ్యాయా? పిన్ని... శేఖరం అందరం బావున్నాం... 'సెమినార్' ఎప్పుడు పూర్తవుతుంది? అయితే శనివారం కల్లా వచ్చేయాలి..." అంటూ సుందరంబాబాయి 'ఫోను'లో మాట్లాడుతున్నాడు...

"అలాగేనండి... తప్పకుండా శనివారం వుదయంకల్లా వచ్చేస్తాను..." అంటూ ఫోను పెట్టేశాను...

బాబాయింట్లో ఫోను లేదు... ఇల్లుగల వాళ్ళ ఫోనది...

సుందరం బాబాయి "స్టేట్ సెక్రటరియేట్"లో 'అసిస్టెంట్ సెక్రటరీ'గా పని చేసి మూడు సంవత్సరాల క్రితమే రిటైరయ్యారు... వాళ్ళబ్బాయి శేఖరం ఏదో ప్రైవేటు మందుల కంపెనీలో 'అక్కౌంటెంట్'గా పనిచేస్తున్నాడు... వీరికి బంధుప్రీతి విక్కువ... వింతో ఆప్యాయత, అభిమానం గలవారు... మా వాళ్ళల్లో, వివరు హైదరాబాద్‌కెళ్ళినా బాబాయింట్లో ఓ వారం రోజులు తిష్ఠ వేయకుండా వుండరు.

సుందరం బాబాయి నాళ్ళను చూసి ఆరేళ్లు దాటింది. సుమతక్క పెళ్ళిలో కల్సాం. అప్పటికే నేను 'ఎం. కాం.' పూర్తి చేసి వుద్యోగ ప్రయత్నాల్లో వుండడం జరిగింది. హైదరాబాద్‌కొచ్చి తనదగ్గరుండి ఉద్యోగ విషయాలు చూసుకొమ్మని సలహా యిచ్చారు బాబాయి. అలాగేనని హైదరాబాద్‌కు ప్రయాణమయ్యే లోపుగా, మద్రాసు నుండి ఒక ప్రముఖ కంపెనీ నుండి యింటర్వ్యూ రావడం, అందులో నేను సెలక్టు కావడం, వెంటనే ఉద్యోగంలో చేరిపోవడం జరిగింది. ఈ సంగతి బాబాయికి ఉత్తరం రాశాను. వింతో అభినందిస్తూ బదులు రాశారు ఆయన. నేను మద్రాసుకెళ్ళిన మొదట్లో శేఖరన్నయ్యకు, నాకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగేవి. శేఖరన్నయ్యకు పెళ్ళి జరిగి, సంసార బాధ్యతలు నెత్తిమీద పడేసరికి, రాను రాను అవి తగ్గిపోయాయి. ఇప్పుడా మాటే లేదు. వాడి పెళ్ళికి వెళ్లలేక పోయాను శెలవు దొరక్క.

అప్పుడు శేఖరన్నయ్య తన ప్రతి ఉత్తరంలోను నన్ను హైదరాబాద్ కొచ్చి కొద్దిరోజులైనా సరదాగా గడపమని రాసేవాడు. ఆ అవకాశం వచ్చింది ఇప్పుడు. "సౌత్ఇండియా ఇండస్ట్రియల్ మార్కెటింగ్ మానేజ్‌మెంట్ సెమినార్"కు మా కంపెనీ వాళ్ళు నన్ను 'డెలిగేట్' చేసి హైదరాబాద్‌కు పంపారు. సెమినార్ 'రెసిడెన్షియల్'గా వుంచారు. లేకపోతే బాబాయిగారింట్లో దిగేవాణ్ని. ఉదయం ఎనిమిది నుండి సాయంకాలం ఆరు గంటలవరకు ఏవో 'లెక్చర్స్'తో సరిపోయేది. ఈ సెమినారు మూడు రోజులు ఈరోజుతో అయిపోతుంది. రేపు అంటే శనివారం బాబాయింటికి వెళ్ళడానికి నిశ్చయించుకున్నాను. అందుకనే బాబాయికి ఫోను చేశాను. శనివారం... ఉదయం ఏడు గంటలకే మద్రాసు నుంచి వచ్చిన కొందరు కొలీగ్స్ 'సెండ్ సీయింగ్' అంటూ వెళ్ళిపోయారు. నేను కూడా బాబాయింటికి బయల్దేరాను. బాబాయి యిల్లు 'విజయనగర్ కాలనీ'లో వుంది. ఇల్లు సులభంగానే దొరికింది.

"రావోయ్! నరహరీ!!" అంటూ ఇంటి గేటుముందే నిలబడి పిలుస్తున్నాడు బాబాయి. వింతో ఆప్యాయతగా భుజమ్మీద చేయేసి లోనికి తీసుకెళ్ళాడు. ముందు గదిలో కూచోబెట్టాడు గది శుభ్రంగా వుంది ప్రక్క గదిలోంచి పిల్లలు ఏదో హిందీ పాఠాన్ని గట్టిగా చదివేస్తున్నారు.

'ఒసేవ్! నరహరి వచ్చాడు" అంటూ పెద్ద కేకెట్టి పిన్నిని పిలిచాడు.

సుందరం బాబాయి బాగా తగ్గాడు. 'వార్ధక్యం' బాగా కొట్టొచ్చినట్టు కనపడు

తోంది. మాట మాటకు చిరుదగ్గు దగ్గుతున్నాడు. కాని అప్పటి చలాకీతనం మాత్రం తగ్గలేదు.

"శేఖరన్నయ్య వున్నాడా బాబాయ్?"

"లేదు. ఇప్పుడే మార్కెట్టుకు వెళ్లినట్టుంది, ఉదయం వెళ్తే తాజా కూరలు దొరుకుతాయని..."

నేను మౌనంగా వుండిపోయాను.

"అది సరేగాని నరహరీ! మీ నాన్న,అమ్మ ఎలా వున్నారు! ఒక్కసారి భీమవరం వెళ్లి చూసొద్దామంటే ఒంట్లో ఓపిక లేదురా! సుమతి కెంతమంది పిల్లలు. మీ తమ్ముడు నరసింహ్మం ఎమ్. ఎస్‌సి. పూర్తి చేశాడని విన్నాను. ఎక్కడైనా ఉద్యోగం...?" గుక్క తిప్పకోకుండా అడిగేస్తున్నాడు బాబాయి. దగ్గు కూడా బాగా వస్తోంది.

జవాబులు నెమ్మదిగా చెప్తున్నాను. తలుపుదగ్గర ఏదో శబ్దమయ్యింది. గాజుల చప్పుడు. పిన్ని అనుకొని తలెత్తి చూశాను. పిన్నికాదు. ఆవిడ భుజంమ్మీదుగా పొడువాటి 'హ్యాండ్ బాగ్' వేలాడుతోంది, బైటకెళ్లా లనుకున్నట్టుంది. ఆమె నన్ను అదో రకంగా చూసి లోనికి వెనుదిరిగి పోయింది ... రెండు నిముషాల్లో తిరిగొచ్చి "వెళ్లొస్తా! మామయ్యా!! బస్సు దొరుకుతుందో లేదో" అంటూ అక్కణ్ణించి వేగంగా వెళ్లిపోయింది. వెళ్తూ బాబాయిని అదోలా చూసింది.

"మీ వదినరా! సంజీవరెడ్డి నగర్ కాలనీలో ఓ ప్రవేటు స్కూల్లో టీచరుగా పని చేస్తోంది. ఇంతవరకు నీవు చూళ్లేదు కామోసు ... పరిచయం చేద్దామనుకున్నాను కాని..." అంటూ బాబాయి నాకేదో సంజాయిషీ చెప్తున్నట్టు భావించాను ... ఆమెను చూస్తూనే బాబాయి ముఖంలో ఏదో మార్పు కల్గింది ... ఆ 'మార్పు' ను సరిగా అర్థం చేసుకోలేకపోయాను ... వదిన వెళ్తూ బాబాయి వైపు చూసిన చూపులకు, బాబాయి ముఖంలో కల్గిన కదలికలకు లంకె వుంది ..

పిన్ని లోపలి నుంచి యింకా రాలేదు ... నాకేమో ఆమెను చూడాలని మనసు లాగుతోంది ... చనువుగా యింట్లోకి వెళ్లాలంటే బావుండదు మరి...

"బాబాయి! పిన్ని..."

"వస్తుంది ... నరహరీ! ఏదో పని మీద వున్నట్టుంది...పిలుస్తానుండు" అంటూ లోనికి వినపడేట్టుగా మరింత గట్టిగా "ఓసేవ్" అంటూ పిల్చాడు బాబాయి ...

లో నుంచి జవాబు రాలేదు.. పిన్ని కూడా రాలేదు.

"తాతయ్యగారూ! నాయనమ్మ పూజలో వుంది...ఇప్పుడే వస్తానంటోంది..."అంటూ ఓ ఐదేళ్లమ్మాయి మా ముందు కొచ్చింది.

"శేఖరం పెద్దమ్మాయి కాన్వెంట్ లో ఒకటో క్లాసు...

"నీ పేరేమిటమ్మా!" అంటూ ఆ అమ్మాయిని దగ్గరకు తీసుకొన్నాను...

"అపర్ణ" అంటూ ముద్దుగా చెప్పింది. పిల్లలకోసం తెచ్చిన స్వీటు ప్యాకెట్ను అమ్మాయి చేతిలో వుంచాను ఆ అమ్మాయి వాళ్ల తాతయ్యగారు తీసుకోమన్నాక గాని తీసుకోలేదు.

"ఉండేవి మూడు గదులు, అద్దె రెండు వందల ఏభై, కరెంటు నీళ ఛార్జీలు మనమే కట్టుకోవాలి" అంటూ బాబాయి మొదలెట్టాడు...ఏదో ఒకటి మాట్లాడాలి అనే ధోరణిలో ...

మరో మూడు నిముషాలు గడిచాయి ... బాబాయి కుర్చీలోంచి లేచి వున్నట్టుండి లోనికెళ్లాడు ... వెంటనే తిరిగొచ్చాడు ... "శేఖరం వుంటే బావుండేది ?" అంటూ తనలో తాను బిగ్గరగా గొణుక్కుంటూ కుర్చీలో కూచున్నాడు. ముఖమంతా చెమటతో నిండి వుంది ...

"ఏమయింది బాబాయి ?" అంటూ ఆత్రుతగా అడిగాను.

"ఏంలేదం"టూ బాబాయి మొహమాట పడుతున్నాడు..."చెప్పు బాబాయి" అంటూ మరోసారి అడిగాను ... "ఏం లేదురా ? నీ దగ్గర ఓ ఇరవై వుందా ? శేఖరం వస్తూనే యిస్తాను"అంటూ భుజమ్మీదున్నతువ్వాల్తో చెమట్నుతుడుచుకుంటూ .పర్సులోంచి రెండు పదులు తీసిచ్చాను...లోని గుమ్మం వైపు... గేటువైపు చూసి మెల్లగా జేబులో వుంచుకున్నాడు ఆ యిరవైని బాబాయి ... "ఎందుకని?" నేను అడగలేదు...'అందుకని' బాబాయి చెప్పలేదు ... లోని కెళ్ళిపోయాడు బాబాయి...

లోన ఏదో ఘర్షణ జరుగుతున్నట్టు తెలుస్తోంది ...

బాబాయి వెంట పిన్ని వచ్చింది...

"బావున్నావురా! నరహరీ!" అంది పిన్ని ఎంతో ఆప్యాయతతో ... పిన్ని అప్పుడే జబ్బులోంచి లేచినట్టుంది ... తలంతా ముగ్గుబుట్టలా వుంది. కళ్లల్లో నీళ్లు కదులుతున్నాయి.

"నీ వెలా వున్నావ్ ? పిన్నీ"

"బాగున్నారా! మీ అమ్మ ఎలా వుంది ? ఏరా పప్పు భోజనం ఎప్పుడు పెట్టిస్తావ్ ? ముత్యాలంపాడు సంబంధ మేమైనా కుదిరేట్టుగా వుందా ?" అంటూ నా పెళ్ళి గురించి వాకబు మొదలెట్టింది ...

"ఒట్టి మాటలేనా! కాఫీ ... టిఫిన్ ఏమైనా యిచ్చేది వుందా లేదా ?" అంటూ బాబాయి హుందాగా పిన్ని వైపు చూశాడు. పిన్ని ఆ చూపుల్ని తట్టుకోలేక మరో వైపు ముఖం తిప్పకుంది ...

"పాలబ్బాయి యింకా రాలేదు ... రాత్రి పాలుంటే తోడు పెట్టాను..."

పిన్ని ముఖంలో బాధ ... అణచుకోలేక గట్టిగా ఏడ్చేసింది. పరుగు లాంటి నడకతో లోనికి వెళ్ళిపోయింది. బాబాయి ఏం మాట్లాడలేదు... ఆవేదనతో కిటికీ వూచల్ని పట్టుకొని బైటకు చూస్తున్నాడు...

పరిస్థితి నా కర్థం కాలేదు. ఇంట్లో ఏవో గొడవలు జరిగి వుండాలి ... కాని బైటపడి పోతున్నారు...

ఈ వాతావరణంలోంచి బైట పడాలని పించింది. నా రాక వల్ల ఏవైనా మనస్పర్థలు

"పరిమాణం"

జీవనదిలా
సాగిపోయే
కాలవాహినిలో
జీవితం ...
దోపిడు నీళ్ళే—
నిజమని నువ్వు
భ్రమించే
అనుబంధం
అందులో ఒకే ఒక
నీటి బిందువు —

— వీరపల్లె వీణావాణి

కలిగాయా ? ఎందుకో వుండాలని పించడం లేదు.

"ఇక వెళ్లొస్తా ! బాబాయ్ !! తొమ్మిది కల్లా "గ్రూప్ డిస్కషన్సు" వున్నాయి ... మధ్యాహ్నం గోల్కొండలో గుంటూరు వెళ్లి సుమతక్క దగ్గర రెండురోజులుండి మద్రాసు వెళ్తాను...పిన్నికి చెప్పండి ... శేఖరన్నయ్యకు ...వదినకు కూడాను" అంటూ కుర్చీలోంచి లేచాను.

"అదేంటోయ్ ! భోజనానికైనా వుండకుండా !"

"లేదు బాబాయి నేను వెళ్లాలి ... మళ్లీ రేపు నెలలో వస్తాను... అప్పుడు తప్పకుండా యిక్కడే దిగుతాను..."

ముందుకు నడిచాను...బాబాయి నా వెంట గేటు దాకా నడిచాడు.

"చూడరా నరహరీ ! యీ డబ్బుతో మమతి పిల్లలకేమైనా తీసుకెళ్లు" అంటూ బాబాయి నా చేతిలో నోట్లు వుంచాడు ... వద్దన్నాను, ఎంతో చెప్పిచూశాను...వినలేదు. సరేనంటూ ఆ డబ్బును ప్యాంటు జేబులోకి కుక్కాను..."వస్తా ! బాబాయి..."అంటూ సెలవు తీసుకుని రోడ్మున పడ్డాను ... తిరిగి చూశాను ... బాబాయి పిన్ని గేటు దగ్గర నిలబడి వున్నారు. చెంగుతో కళ్లనీళ్లు తుడుచుకుంటోంది పిన్ని ...

నా మనసంతా అస్తవ్యస్తంగా తయారయింది. బాబాయి, పిన్ని ఎందుకిలా వున్నారు ? వాళ్ల ప్రవర్తనలో ఏదో చెప్పరాని మార్పులు వున్నాయి ... వాళ్లు చూపిస్తున్న ఆప్యాయత, ఆదరణ వెనుక ఏదో అగాధముంది ...

అలా నడుచుకుంటూ వెళ్తున్నాను ... 'ఆటో' దొరికితే బావుండేది ...

"నరహరీ !" అంటూ వెనగ్గా వినిపించినట్లయ్యింది...తిరిగి చూశాను. ఎదురుగ్గా శేఖరన్నయ్య...సైకిల్ని నడిపిస్తూ నా వైపు వస్తున్నాడు... సైకిల్‌కు సంచి వేలాడతీసి వుంది...కూరలు కనపడుతున్నాయి...

"మద్రాసు నుండి ఎప్పుడొచ్చావురా ... వస్తున్నట్లు వుత్తరం కూడ రాయలేదు. ఇల్లు కనుక్కోవడం కష్టం అయిందా ?" అంటూ నా భుజమ్మీద చేయేశాడు.

జవాబు చెప్పాను.

కెఫిన్ లేని కాఫీ!

కాఫీలో కెఫిన్ అనే విష పదార్థ ముంటుంది. ఈ పదార్థము వలన అపకారమే తప్ప ఉపయోగం లేదు. జపానులో యీ కెఫిన్ లేని "ఆరోగ్య కరమైన కాఫీ" ని తయారు చేశారు. జపాను లోని షోకై కాఫీ కంపెనీవారు దీనిని అమ్మకానికి విడుదలచేస్తున్నారు. వీరు పశ్చిమ జర్మనీ సంస్థ అయిన టోటిక్ కేఫ్ జపాన్ లిమిటెడ్ వారితో యీ మేరకు ఒక ఒప్పందాన్ని కుదుర్చు కున్నారు.

"ఇంటికి పద మరి..."

"లేదన్నయ్యా! ఇంటి నుండే వస్తున్నాను ...బాబాయిని, పిన్నిని, పిల్లల్ని చూసి వస్తున్నాను..."

"అదేంట్రా! అంత అర్జంటుగా తిరిగెళ్తున్నావ్? ఓ రెండు రోజులైనా యిక్కడ వుండి..."

"లేదన్నయ్యా! రేపునెల్లో మళ్లీ వస్తాను...అప్పుడు తప్పకుండా?"

శేఖరన్నయ్య నా ముఖంలోకి నిశితంగా చూశాడు...నా భావాల్ని చదివినట్లున్నాడు...

"ఒరేయ్! నరహరీ! ఇంట్లో కాఫీయైనా తాగావా లేదా!"

"తాగానన్నయ్యా!"

"నిజం చెప్పు... పాలబ్బాయి రాలేదు ... రాత్రి పాలు తోడుపెట్టానని అమ్మ అనలేదూ..."

ఏం చెప్పాలో తెలియక సందిగ్ధావస్థలో పడిపోయాను ...

ఎదురుగ్గా వున్న చిన్న కాఫీ హోటలకు తీసుకెళ్లాడు శేఖరన్నయ్య... ఓ మూలనున్న టేబిల్ దగ్గర కూచున్నాం-యిద్దరమూనూ. 'పెసరట్లు' చెప్పాడు ...

"నరహరీ! నీవు చిన్నవాడివైనా నన్ను క్షమిస్తానంటే చెప్తాను ... అమ్మ, నాన్న ప్రవర్తనకు నీ వెంతో బాధపడుతున్నట్లుంది ...అసలు కారణం చెప్తా! వినరా! ప్రస్తుత పరిస్థితుల్లో...అందులో యిలాంటిపట్నాల్లో బ్రతుకులు ఆర్థికంగా ఎంతో కష్టంగా, భారంగా వెళ్లబుచ్చుతున్నామో నీకు తెలుసు కదా! అన్ని తగ్గింపులు పోనూ, నా కొచ్చేది ఐదొందలు, మీ వదినకు మూడొందలు. పై ఆదాయం లేకపోయె. పిల్లల చదువులకు, అమ్మ మందులకు, నాన్నగారి పై ఖర్చులకు ఎక్కణ్ణుంచి తేను? ఇంటి అద్దె ఎలా భరించను? ... నిజం చెప్పమంటావా నరహరీ! ఏదోరకంగా ప్రతి ఒకడూ ఏదో చుట్టరికాన్ని కలుపుకొని, ఏదో పనిమీద వచ్చి మనింట్లో తిష్ఠ వేయడం... అన్నిరకాలా మనల్ని దోచుకోవడం జరుగుతోంది...అమ్మ, నాన్నలకు బంధు ప్రీతి ఎక్కువ. వచ్చినోళ్ల కు వండిపెట్టడంతో అమ్మ జీవిత మంతా గడిచి పోయింది. సరైన విశ్రాంతి లేక, అమ్మ ఆరోగ్యం దెబ్బ తినింది... "ఆస్మా" కాల్చుకు తింటోంది అమ్మను. బంధువులు వచ్చినప్పుడు "అవి వండు... ఇవి వండు..." అంటూ అమ్మను పురమాయించడం నాన్నగారి పని. ప్రతినెలా అప్పు చేయడం నా వంతు ... మానసికంగా మీ వదిన, నేను ఎంతో నలిగి పోయాము. బాగా ఆలోచించి ఒక ప్రణాళికను తయారు చేశాం...బంధువనేవాడు రెండోసారి మనింటి వైపు రాకుండా, వచ్చిన వాడికి కనీసం మంచినీళ్లైనా యివ్వకుండా, ఎలాటి పరామర్శలు కూడా చేయకుండా అమ్మా, నాన్నను కట్టుదిట్టం చేశాము. అమ్మా, నాన్నల నోరు కట్టేశాం. నాన్నగారి పెన్షను కూడ నేనే తీసుకుని వాడుకుంటున్నాం అని అనుకోకు ... సర్వీసులో వుండగా నాన్నగారు చేసిన అప్పులకు జమకట్టున్నాం ... ఇందులో మా తప్పుందంటావా? దీని కంతటికి మా ఆర్థిక పరిస్థితే! నీ వెంత బాధపడ్తున్నావో నాకు తెలుసు. కాని అంతకన్న అమ్మ నాన్నను..."

"చాల మంచి పని చేశావన్నయ్యా! ఆప్యాయతకు, ప్రీతికి కూడ హద్దుంది."

పెసరట్లు తిన్నాం, కాఫీ తాగాం. ఇక వెళ్తానంటూ శేఖరన్నయ్య దగ్గర సెలవు తీసుకున్నాను.

"ఈ సారైనా తప్పకుండా వస్తావు కదూ!"


"తప్పక..."

నా మనస్సెందుకో తేలిగ్గా వుంది. బాబాయి, పిన్ని మీద ఎందుకో జాలి వేసింది. 'ఆటో' దొరికింది వెళ్లాల్సిన చోటు చెప్పి అందులో కూలబడ్డాను.

మద్రాసు కెళ్లాకే నాన్నగారికి వుత్తరం రాయాలి. ఎమ్.ఎస్సి పాసయి ఖాళీగా వున్న తమ్ముడు నరసింహాన్ని ఉద్యోగ ప్రయత్నం మీద హైదరాబాదుకు సుందరం బాబాయి దగ్గరకు పంపుతానని ఆ మధ్య నాన్నగారు నాకు వుత్తరం రాశారు. హైదరాబాద్‌కు వద్దని, నా దగ్గరకు పంపమని రాయాలి. సుందరం బాబాయి యింట్లో పరిస్థితు లేమిటో నేను చూశాక ...

నా రాక గురించి బాబాయి శేఖరన్నయ్యతో ముందుగా చెప్పలేదన్నమాట? మొదటిసారిగా వదిన నన్ను చూసి లోపలికెళ్లి పిన్నితో ఏమని చెప్పి వుండవచ్చు? బాబాయి నా దగ్గర ఓ ఇరవై పుచ్చుకున్నాడు ఈ సంగతి శేఖరన్నయ్యకి, పిన్నికి గాని చెప్తాడా? ఈ ప్రశ్నలకు జవాబులన్ని నాకు తెలుసు.

ఆటో ఆగింది. ప్యాంటు జేబులోంచి పర్సు తీయబోయాను, పర్సుతోబాటు కొన్ని నోట్లు కిందపడ్డాయి. రెండు పదులతో బాటు, ఇంకో పది నోటు కూడ వుంది .. అదెక్కడిది?... ఎర్రసిరా మార్కులున్నాయి దాని మీద ... అంటే అది బాబాయి యిచ్చాడన్న మాట. ఎంతో ప్రేమగా యిచ్చినది నా రెండు పదులతో బాటు... అవును...ఆప్యాయతకు ఆనకట్ట కట్టితే...



హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

జంటనగరాలలో ఎన్నికల జ్వరం :

మన పురాణ సాహిత్యంలో శివజ్వర విష్ణు జ్వరాలు ఉన్నాయి. ఈ కాలంలో ఎన్నికల జ్వరం ఆ రెండు జ్వరాలనూ మించింది. ఈ జ్వరానికి చరకుడు తన సంహితలో చెప్పిన సన్నిపాత లక్షణాలన్ని వుంటాయి. తాపం, కోపం, ప్రలాపం వగైరా. కాని ఒక్క విశేషం. ఆయుర్వేత్తలు చెప్పిన జ్వరాలన్నిటికీ చికిత్సలున్నాయి. చికిత్స వల్ల అవి ఉపశాంతిస్తాయి.కాని ఈ ఎన్నికల జ్వరం ముఖ్యంగా మన దేశంలో రావణకాష్ఠంలా నిరంతరం మండవలసిందే. ఎక్కడో సమ్మె జరిగింది. ఎన్నికలు పెట్టు. ముఠాలు ఏర్పడి వాయి. ఎన్నికలు పెట్టు. కొత్త పార్టీపుట్టింది. ఎన్నికలు పెట్టు. ఒక ఉప ఎన్నికలో వోటమి కలిగింది. ఎన్నికలుపెట్టు. పాముచిన్నదైనా పెద్ద కర్రతో కొట్టమన్నారుగా మరి! పూర్వం దేశ మంతా సాధారణ ఎన్నికలు ఒకేమారు జరిగేవి. ఏదో పార్టీ గెలిచేది. ఐదేళ్లూ నిశ్చింతగా రాజ్యం సాగేదనే హామీ ఉండేది. ఇప్పుడదేమీ లేదు. చీమ చిటుక్కుమన్నా పాలక పక్షానికి భయం. పైకి మేకపోతు గాంభీర్యం! ఎన్నికలకు సన్నాహం. అంటే అహిమహి రావణి ఎత్తులు. ఢిల్లీనుంచి పూటకొకవార్త. గంటకొకవార్త పశ్చిమ బెంగాల్, హర్యానా త్రిపురా, హిమాచల్ ప్రదేశ్‌లతో పాటు మన రాష్ట్రంలో ఎన్నికలు జరుగడం ఖాయమనే తోస్తున్నది. శ్రీ అంజయ్య గద్దె ఎక్కినప్పటి నుంచి ఎన్నికల జోస్యం చెబుతూనే వున్నాయి. ప్రతిపక్షాలు శ్రీ ఎన్. టి. ఆర్. కొత్త పార్టీ పెట్టడం వల్ల, పాలక పక్షంలో అధికారంకోసం భస్మాసుర ప్రయోగాలు జరుగుతుండడం వల్ల ఈ సారి ప్రతిపక్షాలు బాగా పుంజుకోగలవనే పరిశీలకులు అంటున్నారు. దీనికి తార్కాణం ఇటీవల జరిగిన పంచాయితీ,పురపాలక సంఘాల ఎన్నికలు, రాజ్యసభ ఎన్నికలు అని ప్రతిపక్షాలవాదం. పాపం శ్రీ భవనం వెంకటరావ్ పదవికి వచ్చి పట్టుమని పదివారాలు కాకుండానే ఎన్నికలు ముంచుకు రావడం సబబుగా లేదని, ఆయనకు కొంత వ్యవధి ఇస్తే, పాలక పక్షం బలపడడానికి మంచి అవకాశం వుంటుందని, ప్రతిపక్షాలలో లుకలుకలు పాలక పక్షంలోకన్నా తీవ్రంగా వున్నవని ముఖ్యమంత్రి అభిమానులు అంటున్నారు. కాని, ముఖ్యమంత్రి పదవిని ఆశించి విఫలురైన వారి అనుయాయులు మాత్రం మధ్యంతర ఎన్నికలు కావాలంటున్నారు. ఎన్. టి. ఆర్. పార్టీకి ఎక్కువ అవకాశమిస్తే అది బలపడుతుందని, దానినిమొగ్గలోనే తుంచాలంటే మధ్యంతర ఎన్నికలు తప్పవని వీరి వాదం. ఏదీ ఏమైనా తెలుగుదేశం పార్టీ పుట్టిన వేళా విశేషం ఏమిటో గాని, అటు పాలక పక్షమూ, ఇటు పదవీ కాంక్షులు కునుకు తీయడం లేదు. ప్రతిపక్షాల వారు మాత్రం బహుముఖమైన పోటీ నివారించి ముఖాముఖి పోటీ జరుగడానికి సీట్ల సర్దుబాటు విషయంలో ఒక అవగాహనకు రావడానికి ప్రయత్నించడం విశేషం. గట్టి ప్రతిపక్షం లేకపోతే ప్రజాస్వామ్యం మనజాలదు. కనుక ఇప్పుడు అనామకంగా, నామమాత్రంగావున్న ప్రతిపక్షాలు ఒక అవగాహనకు వచ్చి ఒక్కతాటిపై నిలబడి గట్టి పోటీచేస్తే పాలక పక్షానికి బెదురుగా వుంటుందని ఒక ప్రతిపక్ష నాయకుడన్నాడు. భారతీయ జనతా పార్టీ నాయకుడు శ్రీ వెంకయ్య నాయుడు ఇటీవల చేసిన సూచనను ఆయన ఉదాహరించారు. తెలుగుదేశం పార్టీచిత్తశుద్ధి గలవారిని చేర్చుకుని, ప్రజలలో చొచ్చుకుపోవాలని అలా కాక పాలక పక్షంలో పదవులురాక, దానినుండి విడిపోయి పదవీ మాత్ర లక్ష్యంతో చేరే వారి వల్ల పార్టీలక్ష్యాలు దెబ్బతింటాయని శ్రీ నాయుడు సలహా యిచ్చారు. ఈ సలహాలను కొత్త పార్టీ నాయకులు పాటించడం అవసరమని ప్రతిపక్ష నాయకుడన్నారు.

తారకరాముని హామీ :

తెలుగుదేశం పార్టీ స్థాపధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు ఏప్రిల్ 4 వ తేదీన పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, తెలుగు ప్రజలు నిరంతరం అవమానాలకు గురి కావడం భరించలేక తాను రాజకీయాలలో ప్రవేశించానని, ఢిల్లీలో వున్న నాయకులు తెలుగు వారిని గొర్రెలుగా భావిస్తున్నారని, ముఖ్యమంత్రులను ఢిల్లీలో పేరు పెట్టి రాష్ట్రానికి పంపుతున్నారని, ఈలాటి పరిస్థితిని తొలగించి నిజమైన ప్రజాస్వామ్యం నెలకొల్పడం తమ పార్టీ లక్ష్యమని అన్నారు. తెలుగుదేశం పతాక క్రింద ఆరు కోట్ల తెలుగువారిని సమీకరించడం తమపార్టీ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. శ్రీ రామారావు పార్టీ మహిళా విభాగం కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ తమ పార్టీ అధికారంలోకి వస్తే, విద్యాలయాలన్నిటినీ ప్రభుత్వపరం చేసి, మహిళల కోసం ప్రత్యేక విశ్వ విద్యాలయం నెలకొల్పుతానని హామీ ఇచ్చారు. ఈ మహిళా విశ్వ విద్యాలయంలో స్త్రీల సర్వతోముఖాభివృద్ధికి, ఆర్థిక స్వాతంత్ర్యానికి తగిన శిక్షణ వుండగలదని ఆయన అన్నారు. "అభాగినుల కోసం రక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తాము. రవుడీలు ఎక్కడబడితే అక్కడ మహిళలను అవమాన పరుస్తున్నారు. మెడలోని బంగారు గొలుసులు తెంపుకొని పోతున్నారు. అలాటి దుర్వ్యవస్థను అంతం చేస్తాము'' అని ఆయన అన్నారు. నిత్యావసర వస్తువులు సరిగా అందేటట్లు చేస్తామని ఆయన అన్నారు. తెలుగువారు, తెలుగు మహిళలు తల యెత్తుకొని తిరిగే ఉత్తమ పరిస్థితులు నెలకొల్పుతామని ఆయన అన్నారు.

సిమెంటు కుంభకోణంపై దర్యాప్తు :

రాష్ట్ర భారీపరిశ్రమల మంత్రి శ్రీ ఎం.బాగారెడ్డి పై సిమెంటు అక్రమ కేటాయింపు రవాణాలపై జరిగిన ఆరోపణల విషయం పాఠకులకందరికీ ఇదివరకే తెలుసు. ఆ విషయం దర్యాప్తు చేయాలని ప్రతిపక్షాలు, ఇతరులు పదేపదే కోరడం కూడ పాఠకులకు తెలుసు. ఆ మేరకు ముఖ్యమంత్రి శ్రీ వెంకటరావ్ కమిషన్ ఆఫ్ ఎన్‌క్వయిరీస్ చట్టం క్రింద రాష్ట్ర ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీ శ్రవణకుమార్‌ను దర్యాప్తు అధికారిగా ఏప్రిల్ ఒకటవ తేదీన నియమించారు. శ్రీ శ్రవణకుమార్ విచారణ జరిపి, నెల రోజులలో ప్రభుత్వానికి అందజేయాలి. శ్రీ శ్రవణకుమార్ రాష్ట్ర ప్రభుత్వోద్యోగి అని, ఆయనకు ఒక మంత్రి పై ఆరోపణలను విచారించే అధికారం లేదని భారతీయ జనతాపార్టీ నాయకుడు శ్రీ ఎం వెంకయ్యనాయుడు విమర్శించారు. ముఖ్యమంత్రి సిమెంటు కుంభకోణం ఫైలు చూచిన పిదప నేరం వున్నట్టు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని విధాన సభలో ప్రకటించగా, సిమెంట్ కేటాయింపు నిబంధనల ప్రకారం జరిగిందని మంత్రి శ్రీ బాగారెడ్డి విధానపరిషత్తులో ప్రకటించడం విడ్డూరంగా వుందని. ముఖ్యమంత్రితో తమకు అభిప్రాయ భేదం వున్నప్పుడు శ్రీ బాగారెడ్డి తమ మంత్రి పదవిని త్యజించాలని, తనకు విరుద్ధమైన ప్రకటన చేసినందుకు శ్రీ బాగారెడ్డిని ముఖ్యమంత్రి బర్తరఫ్ చేయాలని శ్రీ వెంకయ్యనాయుడు సూచించారు. శ్రీ బాగారెడ్డిపై ఆరోపణ విషయంలో న్యాయవిచారణకు మారు ఒక అధికారిని నియమించడం వల్ల విచారణ ఉద్దేశ్యం నెరవేరదని శ్రీ వెంకయ్యనాయుడు అన్నారు.

ఉపశ్రుతి :

ఈ సారి కూడ మా వాడు ప్యాస్ కాలేదా? అని ప్రశ్నించాడు నాయకుడు ప్రధానోపాధ్యాయుణ్ణి. లేదండీ!— అన్నాడు ప్రధానోపాధ్యాయుడు. మరొక పరీక్ష పెట్టి ప్యాస్ చేయించండి— అన్నాడు నాయకుడు.

అదెలాగ? ఏడాదికొకమాటే కదా సంవత్సర పరీక్షలు—అని విన్నవించాడు ప్రధానోపాధ్యాయుడు.

సడేలెండి. మా పార్టీకి పూర్తి మెజారిటీవచ్చే వరకు మధ్యంతర ఎన్నికలు ఎన్నిసార్లైనా పెడతాముగా! అలాగే మీరూ మా వాడు ప్యాస్ అయ్యే దాకా పరీక్షలు జరపండి— అని ఫర్మాయించాడు నాయకుడు.

—తిరుమల రామచంద్ర

అవీ... ఇవీ... అన్నీ...

విజయవాడలో మూడు దేశాల చిత్రోత్సవాలు

విజయవాడ ఫిలిం సొసైటీ, ఏప్రిల్ మే నెలలలో పశ్చిమ జర్మనీ, హంగేరీ, జెకొస్లవేకియా దేశాల చిత్రోత్సవాలను నిర్వహిస్తున్నది.

ఏప్రిల్ 22నుంచి 25వరకూ నాలుగు రోజుల పాటు నిర్వహించే జర్మన్ చలన చిత్రోత్సవంలో ది లాస్ట్ ఇయర్స్ ఆఫ్ చైల్డ్‌హుడ్, సిస్టర్స్, బ్లాక్ అండ్ వైట్ డేస్ అండ్ నైట్స్, లెనార్డైన్, ది మూన్ ఈజు ఎ నెకెడ్‌బాల్, స్లో ఎటాక్, అనే చిత్రాలు ప్రదర్శిస్తారు. ఈ చిత్రోత్సవాన్ని ఏప్రిల్ 22 సాయంత్రం స్థానిక వెలిదండ్ల హనుమంత రాయ గ్రంథాలయంలో కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ ఎస్. బెనర్జీ ప్రారంభిస్తారు. ఈ చిత్రోత్సవంలో ప్రదర్శించేచిత్రాల్లోనాలుగు 'ఫిల్మోత్సవ్—82'లో ప్రదర్శించబడ్డాయి.

హంగేరియన్ చలన చిత్రోత్సవం, ఏప్రిల్ 30 సాయంత్రం ప్రారంభమవుతుంది. ఏంగివెరా, హైనెస్‌లెస్ డే, డ్రీమింగ్ యూత్, అన్ ఫినిష్డ్ సెంటెన్స్ మరియు ఐడెంటిఫికేషన్ అనే అయిదు చిత్రాలు ప్రదర్శిస్తారు.

జెకొస్లవేకియా చలనచిత్రోత్సవం మే 21, 22, 23 తేదీలలో జరుగుతుంది. ఈ చిత్రోత్సవంలో ది గాంగ్, ఐ విల్ నెవర్ గివ్ అప్ తెరెజా ఫర్ ఎనదర్‌గర్ల్, మర్డర్ ఇన్ హోటల్ ఎక్సెల్సియర్ మరియు ది గ్రేట్ అనే చిత్రాలు ప్రదర్శిస్తారు. (ఒ.వి.)

దుందుభి 'కళాసాగర్ తరంగావళి'

మద్రాసులోని ప్రముఖ సాంస్కృతిక సంస్థలలో ఒకటైన 'కళాసాగర్' వారు 'దుందుభి కళాసాగర తరంగిణి' పేర సాంస్కృతిక కార్యక్రమాలని నిర్వహించారు. సినీ నిర్మాతలు శ్రీ కె. రాఘవ, శ్రీ ఎన్. కృష్ణంరాజుగార్లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మార్చి 24న శ్రీ ఎస్. ఎస్. మణి మృదంగ 'దుందుభి తరంగిణి'తో కార్యక్రమం ప్రారంభం అయింది. శ్రీ ఎం. దివాకరబాబు రచన 'ఎవ్వనిచే జనించు' నాటికని విజేత ఆర్ట్స్ కర్నూలు వారు ప్రదర్శించారు.

అనంతరం 'లేడి పంజా' అభినయ ఒంగోలువారు ప్రదర్శించారు. ఈ నాటిక లో ఇద్దరే కళాకారులు. రచయితగా, నటునిగా శ్రీ ఎం.వి. ఎస్. హరనాథ రావు రాణించారు. బేగంపేట యువజన సంఘం 'కోలాటం' ప్రదర్శించారు. కుమారి ఎస్. పి. శైలజ, శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం కుమార్తె చి. ఎస్.పి. పల్లవి మొదటి భరతనాట్యప్రదర్శన ప్రేక్షకులని ఆకట్టుకున్నది.

ప్రముఖ తారలు రమాప్రభ, మురళీమోహన్, రాళ్ళపల్లి, మాడా, కె.కె. శర్మ, ప్రసాద్‌బాబు నటించిన 'ప్రేమ పురాణం', విజయలక్ష్మి, విజయగౌరి, కె. కె. శర్మ, చిట్టిబాబు నటించిన 'సినిమా సెలక్షన్', విజయవాడ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వారి 'పెళ్ళి సందడి' హాస్య నాటికలు ప్రేక్షకులని అలరించాయి. (ఒ.వి.)

'రచన' సాహిత్య వేదిక అవార్డు

నిర్మాణాత్మక సాహిత్య కృషికి అంకితమైన "రచన" సాహిత్య వేదిక తరపున మహాకవి, స్వర్గీయ గడియారం వేంకటశేషశాస్త్రి అవార్డు ఏర్పాటు చేయబడింది. 1982వ సంవత్సరపు అవార్డుకు ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు కార్యవర్గం వారు రాస్తున్నారు.

నిబంధనలు: 1. అవార్డువిలువ ఐదు వందల రూపాయలు.

2. 1.1.1977—31.12.1981 మధ్య కాలంలో ప్రచురింపబడిన పద్యకావ్యాలూ, పద్య కవితా సంపుటాలూ మాత్రమే పోటీకి ప్రవేశార్హత కలిగి వుంటాయి.

3. కావ్యంగాసీ, కవితా సంపుటిగాసీ ఒకే కవి రచించినదిగా వుండాలి. వివిధ కవుల సంకలనాలు పరిశీలింప బడవు.

4. అనువాదాలు, పునర్ముద్రణలు పరిశీలింప బడవు.


5. ప్రచురణ కర్తలు, ఇతర సాహితీ మిత్రులు ఎవరైనా పుస్తకాలు పంపవచ్చు. కానీ అవార్డు మాత్రం గ్రంథ కర్తకే యివ్వబడుతుంది.

6. పుస్తకాలు నాలుగు ప్రతులు రచన సాహిత్య వేదిక, 2—194, నాగరాజుపేట, కడప, 516001 అన్నచిరునామాకు 30.4.1982వ తేదీలోగా పంపాలి.

కడప జిల్లా రచయిత(త్రు)ల మహా సభలు

కడపజిల్లా ముద్దనూరు వివేకవర్ధని జూనియర్ కళాశాల ప్రాంగణంలో మార్చి14 న సాంస్కృతి సమాఖ్య (యువసాహితీ వికాస వేదిక) ఆధ్వర్యాన జిల్లా రచయిత, రచయిత్రుల మహా సభలు 'చైతన్య వాదానికి—ప్రయోగ వాదానికి' వేదికగా నిర్వహించ బడినాయి. 180 మంది వర్ధమాన రచయితలతో పాటు, స్థానిక సాహితీ పరులెందరో విచ్చేసారు.

తొలుత ప్రారంభ సభకు శ్రీ అద్దేపల్లి అధ్యక్షత వహించారు. శ్రీ పెద్దిరెడ్డి, శ్రీ భూత పురి సుబ్రహ్మణ్యశర్మ, శ్రీ ఆర్. రంగస్వామిగౌడ్, శ్రీ వి. శిరీష్‌కుమార్, శ్రీ తేజస్విత, శ్రీ రాథేయ పాల్గొన్నారు. సమాఖ్య గమనాన్ని, కార్యకలాపాన్ని వక్తలు ప్రస్తావించారు. మినీ కవితా చిత్ర ప్రదర్శనను శ్రీ బి. సి. భట్ ప్రారంభించారు. మొదటి సాహిత్య సమావేశం "వచన, మినీ కవితల" పై జరిగింది. శ్రీయుతులు అద్దేపల్లి, అదిశేషయ్య, ఉదయభాస్కర్, గంగిరెడ్డి, నారాయణరెడ్డి మొదలగు వారు ఉపన్యసించారు. రెండవ సాహిత్య



పోతన పంచ శత జయంతి సందర్భంగా ఇటీవల విజయవాడలో పైడిపాటి సాహిత్య పీఠం తరపున సభ జరిపి పోతన పై పరిశోధన చేసి డాక్టరేట్ పొందిన శ్రీ ధూళిపాళ శ్రీరామ మూర్తి గారిని పీఠాధ్యక్షులు శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి సత్కరించి పారితోషికాన్ని అందజేస్తున్న దృశ్యం.

అ వీ-ఇ వీ-అ స్సీ

సమావేశం "నేటి పత్రికలు సాహిత్య స్థాయిని పెంపొందిస్తున్నాయా", అన్నవిషయంపై శ్రీ జానమద్ది హనుమచ్ఛాస్త్రి అధ్యక్షతన శ్రీ ఎస్వీ, పుల్లారెడ్డి, శశిశ్రీ, సుబ్బారావు, అంజనీదేవి మొదలగువారు ఉపన్యసించారు.

తదుపరి ఎం.సి. నాగన్న "బొమ్మలకొలువు" బాలల గేయ సంపుటిని శ్రీ అద్దేపల్లి ఆవిష్కరించగా, శ్రీ ఎం. నరశింహులు సమీక్షించారు. సమాఖ్య కవుల కవితల సంకలనం 'యువస్వరాలు'ను డా. అనంత పద్మనాభరావు ఆవిష్కరించగా, టి.పి. ఈశ్వరరెడ్డి సమీక్షించారు. ద్వితీయ ప్రపంచ తెలుగు మహాసభల్లో సమాఖ్య ప్రతినిధిగా వెళ్ళొచ్చిన సభ్యులు శ్రీ ఆర్.రంగస్వామిగౌడ్ గార్ని ఈ మహాసభల్లో సత్కరించారు. తదనంతరం దాదాపు 80 మందితో" "కవితా గోష్ఠి" శ్రీ ఆశావాది ప్రకాశరావు నిర్వహించారు. (ఒ.వి)

శ్రీ శ్రీ కి 'కళాభారతి' సన్మానం

మదరాసులోని ప్రముఖ తెలుగు సాంస్కృతిక సంస్థలలో ఒకటైన "కళాభారతి" వారు దుందుభి ఉగాది సందర్భంగా మహాకవి శ్రీశ్రీకి సన్మానం చేశారు. ప్రముఖ రచయిత్రి ఈ సంస్థ ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె. రామలక్ష్మి తమకు శ్రీశ్రీ తో గల పరిచయాన్ని గురించి చెప్పారు. సంస్థ అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. రామమోహనరావు శ్రీశ్రీ దంపతులని పూలమాలలతో, నూతన వస్త్రాలతో, దుశ్శాలువ, సువర్ణమయ రజిత పతకంతో, సన్మానపత్రంతో సత్కరించారు. సంస్థ కార్యదర్శి శ్రీ నరసింహారావు వందన సమర్పణ చేశారు. అనంతరం శ్రీ జి. ఆనంద్ బృందం వారి లలిత సంగీత కచేరి జరిగింది. (ఒ.వి.)

బరంపురంలో
పోతన పంచ శతజయంతి

బరంపురం ఆంధ్ర మహిళా సమాజం వా[illegible] మార్చి 27న పోతన పంచ శతజయంతి ఉత్సవా[illegible] ఏర్పాటు చేశారు. కార్యదర్శి శ్రీమతి వర[illegible] ఆషాలత స్వాగతం, శ్రీమతి ప్రభామీనన్ ప్రార్థనాగీతంతో సభ ప్రారంభం అయింది. అధ్యక్షు[illegible] శ్రీమతి యిమ్మిడిసెట్టి పద్మావతి ఉత్సవ ప్రాముఖ్యతని వివరించారు. సభ్యురాలు శ్రీ[illegible] బి. సుశీల స్వయంగా తాము చిత్రించిన పోతన చిత్రాన్ని సంస్థకి బహూకరించారు. ఈ సమావేశానికి శ్రీ విశ్వనాథ వరాహ నృసింహ శాస్త్రి అధ్యక్షత వహించారు. పోతన కవితా రీతులగురించి శ్రీమతి జి. తాయారమ్మ, డా. పి. వీరేశలింగం, శ్రీ ఎస్. రంగారావు, శ్రీమతి గాదెలక్ష్మీనరసమ్మ, శ్రీ వేదుల కృష్ణమూర్తి గార్లు ప్రసంగించారు. శ్రీమతి యు. అనూరాధ వందన సమర్పణ చేశారు. (ఒ.వి.)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.